ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-11-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 277, పేజీలు : 10+6 వెల : 6.50




భారత్ ఘనవిజయం

243 పరుగుల తేడాతో సఫారీలను మట్టి కరిపించిన టీమిండియా ఆటలో

## సస్య రక్షణకు ప్లాంట్ డాక్టర్లు

### ● ప్రతి రైతుభరోసా కేంద్రానికి ప్లాంట్ డాక్టర్ల సేవలు ● ఆర్గానిక్ మిల్క్ మార్కెటింగ్‌పై దృష్టి ● రబీ పంటకు అన్నిరకాల సాయం: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు5 ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగంలో ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తామన్నారు. ప్లాంటు డాక్టర్(వ్యవసాయాధికారి) నిర్దేశిత టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్‌చేస్తే ప్రత్యేక వాహనంలో క్షేత్రస్థాయికి వచ్చి రైతుకు పంట సస్యరక్షణకు అండగా నిలుస్తారన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రానికి వ్యవసాయాధికారి (ప్లాంట్ డాక్టర్) తరచు వెళ్లాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు.వ్యవసాయాధికారులు మన రాష్ట్రానికి కీలక ఆదాయ వనరుగా ఉన్న వ్యవసాయరంగానికి పూర్తి సహకారం అందించాలన్నారు. ఉద్యాన పంటల విషయంలోను ఇదే రీతిలో శ్రద్ధ ఉండాలన్నారు..భూసార పరీక్షలు చేసే పరికరాలను ప్రతి రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు.

ఈ పరికరాలను అన్ని ఆర్బీకెల్లో అందుబాటులో ఉంటుంది లేని కచ్చితంగా వ్యవసాయాధికారులు గమనించి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం ధరల విషయంలో రైతుకు తక్కువ ధరకు అమ్ముకునే అవకాశం వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదన్నారు. దీనిపై అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు. రబీ తరుణం వసున్నందున రైతులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు వ్యవసాయాధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ఎరువులు విత్తనాలు అన్ని రకాలుగా రైతులకు కావాల్సి వన్ని సిద్ధం చేసుకోవాలన్నారు.ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక డ్రోన్ ఉంచేలా కార్యచరణ సిద్ధం చేయాలన్నారు.ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులున్నా, వ్యవసాయ ఉత్పత్తులు లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. భూసార పరీక్షలు కారణంగా ఏ ఎరువులువాడాలి?, ఎంతమేర వాడాలన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు.దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు. దిగుబడులు కుడా పెరుగుతాయన్నారు.భూసారాన్ని పరిరక్షించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్‌కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సిఎం జగన్ అన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. రెండేళ్ల జైలు శిక్ష విధించేలా చర్యలు



తీసుకుంటామన్నారు. దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్‌తెస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశమన్నారు. అ విధంగా చేసిన ఆలోచనలుక్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి. వీటిని ≫2

## దొంగ ఓట్లపై హైకోర్టుకు వెళ్తాం

### మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం, నవంబరు 5 ప్రభాతవార్త బ్యూరో:** రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో అనర్హుల ఓట్లు లేవంటూ అనంతపురం, శ్రీ సత్యసాయి వైఎస్సార్ జిల్లాల అధ్యక్షులిద్దరు ఎలక్షన్ కమిషన్ తెలియజేయడంపై మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. రాప్తాడు నియోజకవర్గంలో సుమారుగా 19వేలఓట్లపై చిలుకు వరకు అనర్హుల ఓట్లుఉన్నాయని ఆధారాలతో సహా కలెక్టర్‌తోపాటు అందరి అధికారులకు ఫిర్యాదు చేశామని, కానీ వాటిపై ఎలాంటి స్పందన లేదని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంలో అడ్డదారిలో గెలవాలని ప్రకాష్‌రెడ్డి ముందు నుంచి ప్రయత్నం చేస్తున్నారని, గత ఎన్నికల్లో కూడా ఇదే పని చేశారని ఆమె ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లు డబుల్ ఓట్లు, చనిపోయిన వారిని, అలాగే స్థానికంగా లేనివారిని నియోజకవర్గంలో చేర్చారని అన్నారు. వాటన్నింటినీ బూత్ లెవెల్ అధికారులు, ఏజెంట్లు గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేశామని చెప్పారు. కానీ ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక లైసెన్స్ ఇచ్చి రీ వెరిఫికేషన్ చేసి వాటన్నింటినీ ≫2



ఆదివారం విజయవాడ పాత శివాలయం వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

## పురందేశ్వరి వైఖరి ఆశ్చర్యకరం!

### చంద్రబాబును అధికారంలోకి తేవడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారో మరి!: మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** పురందేశ్వరి ఎందుకు చంద్రబాబును అధికారంలోకి తీసుకుని రావాలని ప్రయత్నిస్తున్నారో తెలియని స్థితిలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీవర్గాలు లేవని ఎపిలో సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు ఏనాడో పేద ప్రజలు ఆమె అంతరంగాన్ని గ్రహించాయన్నారు.బడుగు వర్గాల వారిని చిన్న చూపు చూస్తే గత ఎన్నికల్లో ఏమీ జరిగిందో పురందేశ్వరి తెలుసుకునే స్థితిలో ప్రస్తుతం లేరన్నారు. పురందేశ్వరి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్నా, టిడిపి గౌరవాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేసారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని పలు ≫2

## 'ప్రజా రాజధానిలో ప్రభుత్వ దొంగలు'

**అమరావతి, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజారాజధానిలో ప్రభుత్వ దొంగలు పడ్డారని, గత ప్రభుత్వం రాజధానిలో నిర్మించిన నిర్మాణాలను విధ్వంసం చేసి,మొత్తంగా అమరావతిని వైఎస్సార్సీ ప్రభుత్వం నాశనం చేస్తే, అధికార పార్టీ అండతో కొందరు దొంగలు అక్కడి ఇసుక, కంకర, ఇతర వస్తుసామగ్రి, యంత్రసామగ్రి, వస్తువులును దోచేస్తున్నారని తెలుగు మహిళ నేత పాలడుగు వినీల విమర్శించారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో పలు విషయాలను ప్రస్తావించారు. రాజధానిలో జరిగే దొంగతనాలు, వాటికి పాల్పడుతున్న దొంగలను యథేచ్ఛగా వదిలేసిన పోలీసు శాఖ, రాజధాని మహిళలు రైతులపై మాత్రం పనిక్టుకుని మరీ తప్పుడు కేసులు పెడుతోందని విమర్శించారు.. రాజధానిలో ఉంటునన సిఎంకి, డిజిపికి అక్కడ జరుగుతున్న దొంగతనాల గురించి తెలియదా?అని ప్రశ్నించారు.. మాయమవు తున్న నిర్మాణ సామగ్రి, ఇతర పరికరాల యంత్రాలు కన్పించటం లేదా?అంటూ నిలదీశారు. అధికారంలోకి రాక ముందు, అమరావతిపై ఎక్కడలేని ప్రేమ ఒలకబోసిన జగన్ .. పదవిరాగానే రాజధాని రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. అమరావతిని నిర్మించలేకే,, జగన్ అండ్ కో పూటలో రకంగా, రాజధానిపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల నివాసానికి నివాసయోగ్యం కాని సెంటు స్థలమిస్తున్న జగన్‌రెడ్డి.. తాను మాత్రం రుషికొండపై భారీ భవంతి నిర్మించుకుంటున్నారని అన్నారు.



ఆదివారం పలాసలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగసభలో మాట్లాడుతున్న మంత్రులు ధర్మాన, అప్పలరాజు. హాజరైన జనసందోహం

## అన్ని వర్గాలకు సమన్యాయం

### అదే సిఎం జగన్ విధానం

### సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రి అప్పలరాజు

### పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు సిఎం జగన్ నిరంతర కృషి: మంత్రి ధర్మాన

**శ్రీకాకుళం, నవంబరు 5, ప్రభాతవార్త:** పలాసలో ఆదివారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా వేలాది మంది వైఎస్సార్సీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు హాజరై సభ ప్రాంగణం ఇసుక వేసే రాలనంతగా నిండిపోయింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డా.సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఈ సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా ప్రజలకు ఒక సందేశాన్ని ఇవ్వాలనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు హాజరైన అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములకు, చిన్నా పెద్ద అందరికీ నమస్కారాలు తెలుపుతూ, ఏకులానికి గానీ, ఏ మతంవారి కైనా, ఏవర్గం వారికైనా న్యాయం చేయాలని మాత్రమే జగన్ కోరుకుంటూ ఉన్నారు. అంతే కానీ చంద్రబాబులా తోక కత్తిరిస్తా అని అంతు చూస్తాం అని గానీ, ఎవరినీ కించపరచకుండా పథకాల అమలుతో అన్ని వర్గాల వారి ఆదరాభిమానాలను చూరగొన్న సిఎం జగన్ మాత్రమే అని హర్ష ధ్వానాలు మధ్య అన్నారు. ఈ సందర్భంగా పలు ఉదాహరణలను చూపుతూ పేదలు అణగారిన వర్గాల పిల్లలు ఎక్కువగా చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయాలని ఆలోచనే చంద్రబాబుకు రాలేదని అంటూ పేదలంటే చంద్రబాబుకు ≫2

## కారు-లారీ ఢీ ఒకరు మృతి

**కర్నూలు అర్బన్, నవంబరు 5,.ప్రభాతవార్త:** కర్నూలు టౌన్ నుండి సుంకేసుల వైపు వెళ్తున్న కారు దగ్గర ఎదురుగా వస్తున్న లారీ-కారు ఢీకొనడంతో ఒకరు మృతిచెందారు. కారులో ఉన్న 7 మంది కర్నూలు టౌన్ ధర్మపేట కాలనీకి చెందిన వారు. వీరందరు సుంకేసుల డ్యాం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో హర్షకుమార్ (17) అక్కడికక్కడే మృతి చెందారు.ఇజ్రాయేల్, వివేక్, జీవన్ కుమార్ ఈ ముగ్గురి పరిస్థితి ఒకరికి కాళ్లు విరిగి ఇద్దరికి తలకు దెబ్బలు తగలడంతో హుటాహుటిన కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించడంజరిగింది. ఇందులో ప్రధానంగా ఎక్కువ మంది మైనర్ బాలురు ఉండడం అందులో ఒకే ప్రాంతానికి చెందినవారు కావడంతో పిల్లల తల్లి దండ్రులతో బంధువులతో ఆసుపత్రి ప్రాంగణం కన్నీటి పర్యంతమైయింది. తాలూక పోలీస్‌స్టేషన్ పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

## నేటి నుంచి రత్నాచల్ సహా మరికొన్ని రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలోని విజయవాడ డివిజన్‌లో జరుగుతున్న రైల్వే భద్రత పనులకారణంగా విజయవాడ-విశాఖపట్నం- విజయవాడల మధ్యతిరిగే నెంబర్ 12718/17 రత్నాచల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఈ నెల 12 ఆదివారం వరకు వారం రోజులపాటు రద్దు చేసినట్టు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే గుంటూరు నుంచి రాయగడ వెళ్లే నెంబర్ 17243 ఎక్స్‌ప్రెస్‌ను 06 నుంచి 12 వరకు, రాయగడ నుంచి గుంటూరు నుంచి వెళ్లే నెంబర్ 17244 ఎక్స్‌ప్రెస్‌ను 07నుంచి 13 వరకు రద్దు చేశారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలకు రూల్స్ వర్తించవా?

### అధికారపార్టీ సభలకు పోలీసులే కాపలా!

### సిఎంతోపాటు పోలీసు వ్యవస్థ ప్రజాగ్రహాన్ని చవిచూడడం ఖాయం: మీడియాతో మాజీ మంత్రి ఆనంద్‌బాబు

**అమరావతి, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** దళితులు, ఇతర వర్గాలపై దారుణాలకు పాల్పడుతున్న వారిని శిక్షించకుండా, ప్రజలు, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెడుతున్న జగన్‌రెడ్డి, పోలీసు వ్యవస్థ ప్రజాగ్రహాన్ని చవిచూడటం ఖాయమని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు అన్నారు. సామాజిక సాధికారత బస్సుయాత్రను రెడ్డివర్గం నేతలు జోన్ల వారీగా పర్యవేక్షిస్తుంటే, దళిత మంత్రులు, దళిత వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు గంగిరెద్దుల్లా బస్సులెక్కి ఊరేగుతున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆనంద్‌బాబు మీడియాతో మాట్లాడారు. పోలీసులు చెప్పే నిబంధనలు, శాంతిభద్రత సమస్యలు, సెక్షన్ 30, 144 అన్నీ టిడిపి కార్యక్రమాలకేనా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీ నేతలు, మంత్రులు నడిరోడ్డుపై మీటింగ్‌లు పెట్టినా, ప్రజల్ని ఇబ్బంది పెట్టి బస్సుయాత్రలు నిర్వహించినా పోలీసులు ఎందుకు పట్టించుకోవటం లేదని ఆనంద్‌బాబు నిలదీశారు.

అధికార పార్టీ చేపట్టే సభలు, సమావేశాలు, రోడ్‌షోలు దగ్గరుండి పోలీసులే కాపలాకాయటం, ప్రజలు పారిపోకుండా అడ్డుకోవటం ఎలాంటి చట్టమో ఖాకీలు సమాధానం చెప్పాలన్నారు. అధికార పక్షానికి ఒకచట్టం, ప్రతిపక్షాలకు మరో చట్టమన్ననట్టు సిఎం నియంతృత్వంగా వ్యవహరిస్తుండటం పోలీసులు నిస్సిగ్గుగా ఆయనకు వత్తాసు పలుకుతున్నారని ధ్వజమెత్తారు. టిడిపి నేతల్ని అడుగడుగునా అడ్డుకుంటున్న పోలీసులు.. వైఎస్సార్సీ నేతలు, మంత్రుల సామాజిక సాధికార బస్సుయాత్రను మాత్రం దగ్గరుండి నడపిస్తున్నారని విమర్శించారు. గుంటూరులో తాజాగా జరిగిన సామా ≫2



కర్ణాటకలో ప్రభుత్వ అధికారి దారుణ హత్య 5లో



ఆదివారం శ్రీకాళహస్తిలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గఫూర్

## మూడు పార్టీలు బిజెపి తొత్తులే

### ప్రజాసమస్యలు గాలికి వదిలి కొట్టుకుంటున్నారు

### సిఎం జగన్‌కు బటన్ నొక్కడం, భజనకొట్టడం అవసరమా? - సిపిఎం నేత గఫూర్

**తొట్టంబేడు, నవంబరు 5 ప్రభాతవార్త:** మోడీ పాలనకు సాగిలబడితే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడదనీ, తిరగబడి ఉద్యమిస్తేనే రాష్ట్ర హక్కులను కాపాడుకోగలమంటూ వైఎస్సార్సీ, టిడిపి జనసేనలకు మాజీ ఎంఎల్‌ఏ సిపిఎం కేంద్ర కమటీ సభ్యుడు ఎంఎ గఫూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి మోకాలడ్డుతున్న బిజెపికి ఈమూడుపార్టీలు తొత్తులేనని ప్రజా సమస్యలను గాలికొదిలేసి కుర్చీలకోసం కొట్లాడుకుంటున్నాయని ధ్వజమెత్తారు.

సిపిఎం ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజారక్షణ బేరి బస్సుయాత్ర శ్రీకాళహస్తిలో ఆదివారం నిర్వహించారు. పిఆర్ అతిథిగృహంనుంచి ప్రారంభమైన ఈ యాత్ర పట్టణ వీధుల్లో సాగింది. ఈసందర్భంగా డప్పు కళాకారులు, భజన కళాకారులు తమ ప్రదర్శనలతో యాత్రకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగ సభలో గఫూర్ మాట్లాడుతూ చిలక జోశ్యాన్ని ఉదహరిస్తూ'బటన్ నొక్కుడు..భజన కొట్టుడు' సిఎం మనకు అవసరం లేదని సిఎం జగన్‌ను ఉద్దేశించిదుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని రాష్ట్రమంతా కరువురక్కసి కాటేసిం ≫2

06-11Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:13 AM Page 1





ఆదివారం ఛత్తీస్‌గఢ్‌లోని డోంగ్రాఘర్‌లో ఆచార్య విద్యాసాగర్‌జీ మహారాజ్ ఆశీర్వాదం అందుకుంటున్న ప్రధాని మోదీ

# ఎమ్మెల్యేలకు రూల్స్ వర్తించవా?

≫ జిక సాధికార బస్సుయాత్రతో జనంలేని దృశ్యాలు, ఖాళీ కుర్చీలను మీడియా ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీస్తుంటే.. వారిని పోలీసులు అడ్డుకోవటం ఎంత దుర్మార్గం అన్నారు.. గుంటూరులో రోడ్డు మొత్తం బ్లాక్ చేసి ప్రజల్ని ఇబ్బందులకు గురిచేసే బస్సుయాత్రకు పోలీసులు అనుమతి ఇవ్వటం, దగ్గరుండి కాపలా కాయటం ఎలాంటి చట్టమో వారే చెప్పాలన్నారు. దళిత మంత్రులు, దళిత ఎమ్మెల్యేలు జగన్ కాళ్లదగ్గర దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి పదవుల కోసం సొంతజాతిని బలిపెడుతున్నారని ఆనంద్‌బాబు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సామాజిక సాధికార బస్సుయాత్ర ప్రారంభానికి ముందు వైఎస్సార్సీపీ నేతలు రేపల్లెలో నిర్లక్ష్యంగా అత్యంత అమానుషంగా బీసీ వర్గానికి చెందిన బాలుడు అమర్నాథ్‌గౌడ్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టారని, నిన్నటికి నిన్న కంచికచర్లలో శ్యామ్ కుమార్ అనే దళిత యువకుడిని హరీశ్‌రెడ్డి దారుణంగా కొట్టి, హింసించి జాతీయ రహదారిపై గంటలపాటు తిప్పి, చివరకు దాహం వేస్తుందని బాధితుడు అంటే అతని ముఖాన మూత్రం పోసి, అతన్ని కులంపేరుతో దూషించారని, తాజాగా మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గం పుంగనూరులో దళితతేజను చిత్రహింసలకు గురిచేశారన్నారు. టిడిపి ఎస్సీ సెల్ నేత ముల్లంగి వెంకటరమణను కల్లూరు సిఐ కత్తి శ్రీనివాసులు అక్రమంగా నిర్బంధించి చేతులు వెనక్కికట్టి నోట్లో గుడ్డలు కుక్కి చిత్ర హింసలు పెట్టటం జరిగిందని అన్నారు. కంచికచర్లలో దళిత యువకుడిపై దాడిచేసి, మూత్రం పోసిన వారిపై పోలీసులు బెయిలబుల్ సెక్షన్లు పెట్టి తూతూమంత్రంగా అరెస్టు చూపించారని అన్నారు. రేపో, ఎల్లుండో నిందితుల్ని పోలీసులే వదిలేస్తారన్నారు. దళితులు, ఇతర వర్గాలు ఎవరికీ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా నియమించిన విక్టర్ ప్రసాద్ ఈ ప్రభుత్వంలో తనకు రక్షణ లేదని వాపోయారన్నారు. దళిత మంత్రులు, అధికార పార్టీ దళిత ఎమ్మెల్యేలు జగన్ కాళ్ళ దగ్గర దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి పదవుల కోసం సొంత జాతిని బలిపెడుతున్నారని ధ్వజమెత్తారు. రెడ్ల మధ్యలో నేలపై కూర్చోటానికి నారాయణస్వామికి సిగ్గులేకపోయినా, దళితజాతి సిగ్గుపడదా? అని నిలదీశారు. మంత్రి విశ్వరూప్ సిఎం ఎదుటే మోకాళ్లపై కూర్చొని దళితుల్ని అవమానించారని ఆనంద్‌బాబు ఆరోపించారు.

# ప్లాంట్ డాక్టర్లు

≫ నీరు గార్చేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయి.ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే.వారిని తొలగించేందుకు కూడా.. చట్టంముందు నిలబెడతాం. అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయి.రైతులు ఎక్కడా విత్తనాలు అందలేదనే మాట రాకూడదు. డిమాండ్ మేరకు రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉండాల్సిన పరికరాలపై హేతుబద్ధత ఉండాలి. రైతులకు అందించాల్సిన పరికరాలు కూడా రైతుల సంఖ్య, సాగుచేస్తున్న భూమి, వేస్తున్న పంటల ఆధారంగా హేతుబద్ధతతో వాటిని అందుబాటులోకి తీసుకురావాలి దీనిపై మ్యాపింగ్ చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.పశువులకు ఆర్గానిక్ ఫీడ్ కూడా అందుబాటులో ఉండాలి. ఆర్గానిక్ మిల్క్ మార్కెటింగ్‌పైన దృష్టిపెట్టండి. దీనివల్ల రైతులకు మంచి ఆదాయాలు లభిస్తాయి. అలాగే ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రాసెసింగ్ పైన కూడా దృష్టిపెట్టండి. జిల్లాకు ఒక ప్రాసెసింగ్ యూనిట్ కూడా పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.విత్తనం నుంచి పంట అమ్ముకునే వారికే కాకుండా విత్తనం వేసినా పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు, వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయినా రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్సు పెడుతుందన్నారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని నిస్సందేహంగా చెబుతున్నామన్నారు. అందుకే రైతులకు తమ ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజ వేయకుండా అండగా నిలబడుతుందన్నారు. ఏమాత్రం పంట నష్టం జరిగినప్పటికీ ప్రభుత్వమే ఆ నష్టాన్ని భరిస్తోందన్నారు.పంటల బీమా చెల్లించడమనేది రైతులకు గుదిబండ మారకూడదనే ఉద్దేశంతో రైతుల బీమా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.ప్రభుత్వం రైతులకు అన్ని సమయాల్లోను అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని కోటి ఎకరాలను పంటల బీమా పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు,రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాన్ని కల్పిస్తున్నామన్నారు, రైతులకు పంట సాగు ప్రణాళిక,పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పింపు,మార్కెటింగ్ వ్యవస్ద విషయంలో పూర్తి సేవలను ఇస్తున్నామన్నారు. రైతులు తాము పండించిన పంటకు స్థానికంగా మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు,ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన, సాగు చేసేవారికి తగిన తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బోర్ల కింద వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు అయ్యేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి. వరి పండిస్తే.. వచ్చే ఆదాయం మిల్లెట్స్ పండిస్తే కూడా వచ్చేలా చూడాలి. దీనికోసం రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ అంశంపై సరైన అధ్యయనం చేసి రైతులకు అండగా నిలవాలి. మిల్లెట్స్ పండించినా రైతులకు మంచి ఆదాయంవచ్చే విధానాలు ఉండాలి. మిల్లెట్స్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి. మిల్లెట్స్‌ను అధికంగా సాగుచేస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు సహజ పద్ధతుల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని" సిఎం వైఎస్ జగన్ అన్నారు. "సేంద్రియ, ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహనపెంచాలి. రసాయన ఎరువులు, పురుగు మందులుస్థానే ప్రత్యామ్నాయంగా సేంద్రియ పద్ధతుల ద్వారా పంటసాగును ప్రోత్సహించాలి. రసాయనాలు లేని సాగుమీద మంచి విధానాలను తీసుకురావాలి. ఆర్బీకే యూనిట్‌గా ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఆర్బీకే పరిధిలో ఏర్పాటు చేస్తున్న సిహెచ్‌సీలలో కూడా ఆర్గానిక్ వ్యవసాయానికి అవసరమైన పరికరాలు ఉండాలి. సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన పరికరాలు, మందులు, సేంద్రియ ఎరువుల తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు.ధాన్యం కొనుగోలులో మిల్లర్ల పాత్ర పూర్తిగా తీసివేశామన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా జరగాల్సివుందన్నారు.రైతులకు గరిష్ట ప్రయోజనం జరిగే విధంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.ఇందుకు ఇ-క్రాపింగ్‌ను డేటాను వాడుకోవాల్సివుందన్నారు.



ఇంద్రసేనారెడ్డి దంపతులకు ప్రసాదం అందజేస్తున్న టిటిడి అధికారులు

# చిత్తశుద్ధితో బాధ్యతల నిర్వహణకు శక్తినివ్వమని వేడుకున్నా

## - త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

**తిరుమల, నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా చిత్తశుద్ధితో తన బాధ్యతలు నిర్వర్తించే శక్తిని ప్రసాదించమని స్వామి వారిని వేడుకున్నట్లు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. స్వామివారి దయతోనే తనకు అరుదైన అవకాశం లభించిందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, వారికి మెరుగైన పాలన అందించే భాగ్యం కలిగించేలా చూడాలని ప్రార్థించినట్లు చెప్పారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి త్రిపుర రాష్ట్ర ప్రజల మనోభావాలను తెలుసుకుని వారికి కూడా శ్రీవేంకటేశ్వరస్వామి సేవలు మరింత చేరువచేసే అవకాశం ఇవ్వాలని కోరారన్నారు.ఆ దిశగా తాను ప్రయత్నం చేస్తానని ఇంద్రసేనారెడ్డి తెలిపారు. త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాతతొలిసారిగా కుటుంబ సమేతంగా ఆదివారం ఉదయం తిరుమలేశుని ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న గవర్నర్ దంపతులు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు, 2024 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఆయనతో బాటు టిటిడి బోర్డు మాజీ సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

# దొంగ ఓట్లపై హైకోర్టుకు వెళ్తాం

≫సరిచేయాలని ఆదేశించిందన్నారు. అయితే రీ వెరిఫికేషన్ తర్వాత కూడా రాప్తాడు నియోజకవర్గంలో అనర్హుల ఓట్లు అలాగే ఉన్నాయని పరిటాల సునీత అన్నారు. జిల్లా అధికారుల దగ్గర నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్ వరకు గ్రామాల్లో తిరిగి మీరు ఏం సాధించారని ఆమె ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కుటుంబ సభ్యులకు తోపుదుర్తితోపాటు అనంతపురంలోకూడా ఎలా ఓటు హక్కు ఉంటుందని అన్నారు. అలాగే పామిడి వీరాంజినేయులుకు, పొద్దుటూరు వాసులకు తోపుదుర్తి గ్రామంలో ఎలా ఓటు హక్కు కల్పిస్తారని అధికారులను నిలదీశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని జిల్లా అంతటా కరవు అలుముకుందని పరిటాల సునీత అన్నారు. అయితే జిల్లాని మొత్తం కరువుజిల్లాగా ప్రకటించకుండా 14 మండలాలను ఎందుకు మినహాయించారని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యంగా రాప్తాడు నియోజక వర్గంలోని రామగిరి, చెన్నేకొత్తపల్లిమండలాలు ఏంపాపం చేశాయని ప్రశ్నించారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:05/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 356279
2nd Prize Rs.7000/- 92372
3rd Prize Rs.3500/-
08994 50865 63499 64575 65023
71927 83093 86367 88134 93551
4th Prize Rs.200/-
0392 2053 2404 4166 4938 5416 6631
6668 7675 8036
5th Prize Rs.100/-
0664 1746 1968 2296 4201 5128 5472
7091 8499 8859
6th Prize Rs.50/-
0134 1365 3134 4004 5531 7479 8923
0140 1450 3168 4124 5724 7512 9272
0148 1516 3210 4529 6317 7623 9306
0334 1639 3229 4587 6586 7653 9468
0372 1781 3245 4780 6809 7780 9776
0403 1865 3298 4820 6879 7831 9780
0404 1887 3344 4894 6941 8376 9835
0530 2130 3511 4900 6963 8387 9933
0643 2252 3598 4957 7012 8418 9941
0690 2545 3629 5008 7113 8487 9943
0795 2631 3801 5109 7142 8578
0855 2635 3850 5312 7253 8688
0909 2897 3854 5358 7303 8752
1052 2934 3939 5363 7450 8769
1078 3049 3987 5389 7460 8921

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 429781
2nd Prize Rs.7000/- 01289
3rd Prize Rs.3500/-
02088 04604 19410 40284 44518
46470 52386 61263 63598 80065
4th Prize Rs.200/-
3137 3374 3968 4126 4139 4502 4741
5711 6436 8863
5th Prize Rs.100/-
0071 1351 1598 1714 4570 6162 6511
8250 8933 9453
6th Prize Rs.50/-
0004 1506 3358 4621 5734 6797 9169
0048 1570 3392 4678 5912 7029 9314
0131 1595 3486 4695 5936 7211 9400
0164 1729 3652 4708 5988 7348 9435
0192 1904 3767 4759 6005 7442 9576
0207 1915 3813 4763 6040 7641 9577
0258 2341 3872 4773 6051 7693 9609
0287 2392 3876 4816 6084 7904 9664
0628 2654 4006 4918 6133 8047 9854
0641 2817 4061 4993 6273 8145 9908
0779 2819 4084 5156 6632 8396
0929 2844 4228 5164 6650 8397
0931 3029 4385 5262 6656 8578
1148 3163 4418 5294 6721 8740
1267 3270 4469 5620 6754 8741

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:05/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 721490
2nd Prize Rs.7000/- 79063
3rd Prize Rs.3500/-
04027 13396 22596 37663 73697
76108 76277 81454 92291 98223
4th Prize Rs.200/-
0554 1920 3968 4200 4721 5850 7044
7665 9280 9904
5th Prize Rs.100/-
2840 2916 3095 3892 4077 7217 7620
7834 7897 8935
6th Prize Rs.50/-
0059 0902 2958 4291 5791 7399 9075
0142 1002 3018 4435 5885 7416 9093
0207 1504 3042 4530 5944 7707 9298
0240 1552 3143 4810 6113 7946 9427
0284 1555 3286 4862 6159 8063 9488
0307 1572 3324 4882 6180 8135 9565
0422 1733 3459 4917 6424 8144 9759
0634 2351 3498 5166 6859 8509 9882
0637 2391 3657 5178 6931 8759 9928
0695 2511 3728 5189 6961 8814 9947
0708 2556 3974 5317 6979 8885
0788 2624 4110 5399 7026 8920
0866 2709 4179 5521 7076 8939
0868 2850 4232 5577 7221 9011
0871 2906 4275 5642 7243 9069

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 522365
2nd Prize Rs.7000/- 70051
3rd Prize Rs.3500/-
02057 06468 24955 36053 45800
49786 64494 70582 71643 78804
4th Prize Rs.200/-
0538 0553 0746 1698 2113 2707 5493
5783 8405 8889
5th Prize Rs.100/-
1082 1419 1731 2435 2910 4597 4713
6465 8326 8443
6th Prize Rs.50/-
0044 1266 2837 4596 6050 7311 8807
0109 1604 2897 4618 6107 7400 8885
0210 1617 3442 4733 6136 7546 8976
0221 2034 3485 4905 6174 7561 9003
0266 2065 3486 4968 6184 7662 9035
0267 2183 3650 4997 6391 7670 9041
0294 2228 3677 5025 6539 7771 9075
0314 2535 3685 5111 6794 8003 9169
0507 2556 3777 5240 6821 8021 9594
0804 2559 3951 5297 6830 8103 9649
0950 2666 4076 5430 6885 8207
0953 2724 4098 5448 6948 8264
1075 2731 4329 5632 6998 8387
1098 2732 4377 5672 7183 8507
1142 2777 4378 5709 7209 8690

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:05/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 153124
2nd Prize Rs.7000/- 71931
3rd Prize Rs.3500/-
06316 06970 21434 30485 42715
61642 76096 81339 96420 99120
4th Prize Rs.200/-
0585 0894 2352 2871 2885 3241 3684
5121 6673 8547
5th Prize Rs.100/-
2813 3782 3845 5462 5758 7064 7969
8170 8818 9809
6th Prize Rs.50/-
0161 1308 2737 4021 5569 7112 8894
0176 1445 2741 4028 5653 7177 9012
0185 1551 2940 4032 5696 7199 9047
0228 1559 3048 4141 5785 7339 9152
0232 1897 3376 4143 5795 7401 9294
0373 2086 3380 4291 5871 7488 9564
0590 2190 3546 4560 6118 7598 9704
0654 2271 3631 4608 6306 7607 9710
0792 2469 3633 4657 6475 7768 9790
0808 2474 3682 4833 6644 7819 9831
1063 2494 3706 4858 6691 7941
1170 2503 3737 4859 6760 8057
1236 2517 3846 4975 6871 8377
1267 2540 3947 5234 6915 8419
1288 2645 3992 5306 6918 8526

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 697676
2nd Prize Rs.7000/- 60482
3rd Prize Rs.3500/-
00126 01929 09349 21930 61164
67505 74069 83814 89178 94205
4th Prize Rs.200/-
0544 0852 2441 3674 4177 4870 6263
6776 8155 8585
5th Prize Rs.100/-
3255 3859 4361 4607 4832 5257 7962
8518 8791 8907
6th Prize Rs.50/-
0196 1919 3577 5239 6576 7706 9125
0254 1996 3748 5251 6585 7735 9194
0269 2301 3882 5320 6609 7782 9478
0284 2383 3899 5338 6677 7792 9515
0327 2470 3902 5429 6802 7935 9619
0435 2627 3936 5499 6918 8056 9643
0511 2772 4043 5544 7019 8280 9665
0572 2900 4078 5578 7077 8404 9866
0645 3009 4121 5732 7105 8453 9964
0720 3018 4197 6025 7148 8592 9992
0771 3033 4446 6072 7156 8765
1022 3170 4504 6105 7170 8846
1151 3193 4566 6202 7227 8998
1288 3429 4687 6226 7261 9007
1782 3462 4695 6414 7692 9076

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:05/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 232437
2nd Prize Rs.7000/- 28734
3rd Prize Rs.3500/-
05772 08728 27780 41316 48902
52506 52714 57587 62619 92215
4th Prize Rs.200/-
1035 1780 2147 3806 4712 5857 6028
8006 8826 9665
5th Prize Rs.100/-
2040 2450 3294 3759 4345 5044 5828
6982 8335 8529
6th Prize Rs.50/-
0023 1346 2909 4045 5257 6716 8561
0128 1360 2953 4074 5331 6995 8827
0382 1537 3045 4226 5434 7064 8840
0406 1541 3074 4318 5525 7074 8852
0474 1562 3099 4443 5528 7240 8948
0514 1651 3110 4519 5735 7337 9007
0552 1788 3123 4534 5741 7484 9160
0758 1854 3422 4659 5864 7703 9447
0820 1908 3486 4687 5950 7774 9544
0843 1959 3517 4786 5998 7881 9572
0915 1963 3630 4789 6159 8001
0978 2095 3748 4901 6236 8066
1051 2123 3921 4954 6535 8287
1210 2588 3940 4972 6539 8428
1323 2649 4021 5025 6566 8478

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 386556
2nd Prize Rs.7000/- 14956
3rd Prize Rs.3500/-
17597 23136 49893 51458 59628
69319 75682 84039 93235 98439
4th Prize Rs.200/-
0016 0114 0535 0789 1189 2127 4116
4501 5836 7415
5th Prize Rs.100/-
0799 2011 2946 3900 5434 6447 6826
6899 9308 9403
6th Prize Rs.50/-
0128 1596 3389 5435 6639 8171 9247
0412 1683 3472 5499 6667 8176 9260
0500 1866 3742 5527 6891 8190 9289
0543 1944 3901 5570 6896 8216 9318
0573 2020 4045 5599 6926 8231 9486
0672 2101 4337 5624 6967 8324 9511
0743 2412 4588 5656 6995 8629 9588
0825 2517 4592 5708 7158 8663 9606
0917 2577 4603 5781 7299 8783 9692
0972 2853 4830 6060 7456 8859 9925
1291 2996 4844 6113 7570 8924
1329 3144 5377 6259 7715 8942
1342 3199 5396 6344 7735 8958
1506 3328 5402 6509 8100 9131
1587 3344 5406 6524 8106 9181

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:05/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 128209
2nd Prize Rs.7000/- 56963
3rd Prize Rs.3500/-
05271 17988 20344 23099 46081
69855 70608 77551 77905 99591
4th Prize Rs.200/-
2876 3763 4327 5629 5915 7368 7512
7892 8150 9618
5th Prize Rs.100/-
0765 0975 1720 2342 4474 6624 7064
7682 8461 9508
6th Prize Rs.50/-
0059 1897 3358 4510 6030 7465 8767
0334 1952 3426 4808 6038 7647 8902
0361 2018 3429 4872 6044 7720 8913
0510 2034 3442 4964 6074 7806 9139
0549 2052 3450 5059 6340 7819 9299
0582 2095 3456 5130 6508 8031 9303
0591 2273 3760 5408 6614 8129 9432
0901 2300 3917 5421 6751 8142 9475
1188 2338 4057 5562 6797 8148 9875
1305 2547 4111 5602 6819 8253 9888
1319 2813 4154 5699 6892 8505
1321 2854 4382 5852 6962 8516
1397 2887 4460 5896 7000 8563
1715 2943 4466 5910 7086 8659
1793 3022 4509 5936 7156 8662

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 837245
2nd Prize Rs.7000/- 62407
3rd Prize Rs.3500/-
13552 22558 22858 34398 37344
45735 57981 61553 65840 75825
4th Prize Rs.200/-
2672 4937 5027 5440 5564 6263 7350
8065 8706 9510
5th Prize Rs.100/-
1634 1911 3448 4307 5753 6074 6207
6864 7771 9069
6th Prize Rs.50/-
0147 1436 2702 4088 5323 7234 8793
0151 1566 2817 4093 5348 7444 9028
0262 1815 3013 4179 5378 7590 9187
0278 1824 3052 4209 5588 7650 9324
0279 1867 3054 4277 5614 7673 9433
0386 1950 3142 4772 5938 7828 9566
0492 1996 3173 4820 6192 7913 9574
0578 2021 3406 4843 6453 8068 9616
0586 2309 3409 5076 6473 8185 9838
0625 2326 3464 5108 6495 8268 9953
0881 2345 3549 5129 6585 8363
1020 2346 3585 5130 6608 8465
1161 2458 3785 5183 6697 8506
1375 2506 3843 5264 6874 8664
1391 2663 3855 5268 7043 8769

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:05/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 276138
2nd Prize Rs.7000/- 98865
3rd Prize Rs.3500/-
19509 21252 21597 32391 32771
54496 65341 76631 87373 87746
4th Prize Rs.200/-
0364 0524 1346 1512 2134 3028 4438
8038 9518 9856
5th Prize Rs.100/-
4257 4850 4962 5351 6135 6746 7741
8468 8580 8631
6th Prize Rs.50/-
0160 2989 3998 4975 5844 7207 8589
0370 3063 4138 4981 6012 7422 8811
0377 3075 4201 4992 6032 7430 8909
0916 3183 4274 5029 6046 7566 8966
0918 3275 4342 5034 6048 7617 9114
1087 3356 4384 5060 6145 7722 9207
1430 3361 4394 5150 6248 7756 9231
1590 3516 4494 5181 6346 7775 9357
1798 3534 4497 5294 6384 7896 9364
2216 3558 4538 5505 6422 7918 9715
2248 3601 4616 5512 6477 7922
2348 3652 4662 5586 6513 8101
2526 3807 4705 5604 6737 8294
2883 3853 4717 5759 7064 8386
2924 3897 4753 5813 7187 8512

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 831304
2nd Prize Rs.7000/- 75745
3rd Prize Rs.3500/-
18417 29385 31675 42781 53524
64140 64716 75498 86525 97659
4th Prize Rs.200/-
0642 2308 2652 4130 4862 5590 6127
7056 7539 9105
5th Prize Rs.100/-
1254 1458 3755 3909 5490 5758 6443
6500 6947 7561
6th Prize Rs.50/-
0145 1191 2422 3723 4978 6951 8856
0154 1335 2490 3775 5155 7003 9031
0189 1418 2604 3783 5424 7103 9072
0191 1585 2610 3898 5425 7581 9074
0218 1598 2616 3906 5593 7585 9090
0405 1664 2820 3925 5759 7652 9383
0431 1667 2994 3952 5768 7674 9697
0530 1700 3043 3963 5845 7705 9759
0569 1822 3171 4100 5847 7727 9797
0599 1867 3184 4235 5872 8002 9888
0653 2050 3407 4623 5981 8243
0816 2057 3411 4646 6079 8285
0892 2312 3456 4778 6286 8480
0953 2318 3495 4886 6420 8528
1061 2341 3661 4928 6485 8725

# మూడు పార్టీలు బిజెపి తొత్తులే

≫ దంటే జగన్ సర్కార్ మాత్రం చంద్రబాబు జైలు, కేసులను పట్టుకుని కూర్చుందని ఎద్దేవా చేశారు. సిపిఎం బస్సుయాత్ర గత వారం రోజులుగా రాయలసీమ జిల్లాల్లో సాగుతోందని ఏజిల్లాలో చూసినా పంటల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల్లేక వ్యవసాయ కూలీలు పొరుగు రాష్ట్రాలుకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుపై కేసులు గురించి తాము పట్టించుకోమని, ప్రజా సమస్యలను గాలికొదిలేస్తే మాత్రం ఊరుకోమని స్పష్టం చేశారు. చంద్రబాబు అధికారంలో ఉండగా బాహుబలి రాజధాని అక్కర్లేదని సిపిఎంగా సూచించామని తెలిపారు. ప్రాంతాల వారీగా అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని సూచిస్తే చంద్రబాబు పెడచెవిన పట్టాడన్నారు. అందుకే ప్రజలు బాబును ఇంటికి పంపారంటూ గుర్తుచేశారు. అయితే ఒక్కఛాన్స్ పేరుతో తండ్రి పాల నంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. 25ఎంపిలను ఇస్తే మోడీ గల్లా పట్టుకుని ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ చివరికి మోదీ కాళ్లముందు మోకారిల్లారని ఎద్దేవాచేశారు. కేసుల మాఫీ కోసమే జగన్ రాష్ట్ర భవిష్యత్తును కేంద్రం ముందు తాకట్టుపెట్టాడంటూ ఆరోపించారు. ప్రత్యేకహోదా వస్తే రాష్ట్రానికి పన్ను రాయితీ వెసులుబాటు కలిగి కొత్తగా పరిశ్రమలు, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ వచ్చేవని అయితే జగన్ పాలనలో చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఎక్కడైనా కొత్తపరిశ్రమలు వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. పరిశ్రమలు రాక, ఉపాధి, ఉద్యోగాకాశాలు లేకపోవడంతో ఎంఎ, బిఈడీలు చేసిన యువత చివరకు ఆటోలు నడుపుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రశ్నించే స్థితిలో వైఎస్సార్సీ, టిడిపి జనసేనలు ఉంటే రాష్ట్రానికి తలమానికమై పోలవరం, కడప ఉక్కు, రైల్వేజోన్, రాయలసీ మకు ప్రత్యేక ప్యాకేజీ సాధించుకునే వాళ్లమన్నారు. కేంద్రానికి భజన చేసే ప్రభుత్వాలున్నంత వరకు రాష్ట్రం అధోగతి పాలవుతోందని విమర్శించారు.
ఈనెల 15న విజయవాడలో తలపెట్టనున్న ప్రజా రక్షణ భేరి బహిరంగసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# అన్ని వర్గాలకు సమన్యాయం

≫ అంతకోపం, చిరాకు, అని ఎద్దేవా చేస్తూ మత్స్యకారులకు తొక్కతీస్తాం, తోలుతీస్తామని అన్నారన్నారు. నాయి బ్రాహ్మణులకు తోకలు కట్ చేస్తామన్నారు. బిసిలు జడ్జీలుగా పనికిరారని లెటర్ రాశారన్నారు. జడ్జిలవ్వాలంటే చంద్రబాబు కులంలో మాత్రమే పుట్టాలంట అన్నారు. దళితులుగా ఎవరైనా పుట్టాలనుకుంటారా అని అపహ్యాంచుకోవడం అందరికీ తెలిసిందే అని అన్నారు. రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ సిఎం జగన్ ఆలోచనల దగ్గరకు 14 ఏళ్ల సిఎంగా పనిచేసిన చంద్రబాబు సరిపోలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడి జీవన ప్రమాణాలు పెంపొందించడంలో సఫలమైన వ్యక్తి సిఎం జగన్ అన్నారు. ఎక్కడ ఎటువంటి అవినీతికి తావు లేకుండా పార్టీలకు అతీతంగా నేరుగా అర్హులైన లబ్ధిదారుని బ్యాంక్ ఖాతాలోకే సొమ్మును జమ చేసి ప్రతిపక్ష నాయకుల నోళ్లు మూయించిన ఘనత సిఎం జగన్‌దే అన్నారు. చదువుతోనే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని నమ్మిన వ్యక్తి సిఎం జగన్ అని అందుకే రాష్ట్రంలోని ప్రతి పేదవిద్యార్థికి ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.ఉద్దాన ప్రాంత ప్రజలకు రూ.700 కోట్లతో ఇంటింటికి మంచినీటి పథకం ప్రారంభించి పూర్తి చేసిన ప్రభుత్వం వైఎస్సార్సీ అన్నారు. కిడ్నీ రోగులకు పలాసలో 200 పడకల కిడ్నీ రిసెర్చ్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా ఈ నెల చివరి వారంలో సిఎం జగన్ ప్రారంభోత్సవానికి వస్తారన్నారు. సిఎం జగన్ పాలన మెచ్చిన చంద్రబాబు, రాజమండ్రిలో మాట్లాడుతూ టిడిపి అధికారంలో కొస్తే వైఎస్సార్సీ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలకు అదనంగా మరిన్ని పథకాలు ఇస్తానని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ప్రపంచంలో ఇద్దరే మామలని ఒకరు చందమామ అయితే ఇంకొకరు జగన్ మామ అని ప్రతి పేదవిద్యార్థి నేడు ఇంగ్లీషులో మాట్లాడుతూ చెబుతున్న విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు మన మాతృ భాష అయితే ఇంగ్లీషు ప్రపంచంతో సంబంధం కలుపుకునేందుకు లింక్ భాష అని గుర్తు చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో మీ కుటుంబానికి ఏ ఒక్క మంచి జరిగి ఉంటే రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీకి ఓటు వేయండి అని సిఎం జగన్ మాటలు గుర్తు చేశారు.

# పురందేశ్వరి వైఖరి ఆశ్చర్యకరం!

≫విద్యుత్తు సబ్‌స్టేషన్లను ప్రారంభించారు.మొత్తం నియోజకవర్గంలో రూ.40కోట్లుతో అభివృద్ధి పనులను ఆయన ఆరంభించారు.పశ్చిమ నియోజకవర్గంలో కాళేశ్వరరావు మార్కెట్ పాత శివాలయం వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లను మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిడిసిఎల్ ప్రయోగాత్మకంగా ఎంసిబి బాక్సులు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.దేశంలోనే తొలిసారి ఈ తరహాలో ఎంసిబిలు ఇక్కడ ఏర్పాటు చేసామన్నారు.. ఇలాంటివి మరిన్ని చోట్ల ఏర్పాటు చేస్తామన్నారు. చంద్రబాబు ఏదో చేస్తాడని విజయవాడ ప్రజలు ఆశపడ్డారు.విజయవాడలో గుళ్ళు కూల్చేసాడన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి వచ్చిన తరువాత ఈ గుళ్ళు కట్టిస్తున్నారన్నారు. కృష్ణానదిలో రిటైనింగ్ వాల్ నిర్మించి ఇక్కడి ప్రజల కష్టాలను తీర్చారన్నారు. ఆరోగ్య కారణాలతో బెయిల్‌పై వచ్చి చంద్రబాబు నిబంధనలను ఉల్లంఘించారన్నారు.జైలు నుంచి వచ్చిన మరుక్షణమే సంబరాలు,ర్యాలీలు చేసారు. పరామర్శల పేరుతో రాజకీయ సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇవన్నీ బెయిల్ షరత్తుల ఉల్లంఘనలే అన్నారు.వచ్చే ఎన్నికల తరువాత చంద్రబాబు ఎపి రాజకీయాల్లో కన్పించరన్నారు.పురందేశ్వరి చంద్రబాబు కలిసి ఒకప్పుడు ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచారన్నారు.తరువాత దగ్గుపాటి పురందేశ్వరిని ఆమె భర్తతో సహా ఆ కుటుంబాన్ని టిడిపి నుంచి చంద్రబాబు బయటకు పంపించాడన్నారు.దాంతో కాంగ్రెస్‌లో చేరి కేంద్రమంత్రి పదవిని స్వీకరించిందన్నారు.ఆ పార్టీని మోసం చేసి బిజెపిలో చేరిందన్నారు. మోసగాళ్లు, మోసగాళ్లు ఒక్కటన్న చందంగా చంద్రబాబు గతంలో తమ కుటుంబానికి చేసిన అన్యాయం మరిచి,కేవలం అణగారిన వర్గాల సంక్షేమ ప్రభుత్వాన్ని కులద్రోయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. సిఎం జగన్ పేద ప్రజల కోసం శ్రమిస్తున్నారు. ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి చూపిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వాన్ని ఎన్ని కూటములు కలిసినా ఏమీ చేయలేవన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో వెల్లంపల్లిని,తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్‌ను వచ్చే ఎన్నికల్లో మంచి మేజార్టీతో గెలిపించాలన్నారు.మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జీ దేవినేని అవినాష్, సీఎం జగన్ కార్యాక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్,విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,నగర కార్పోరేటర్లు మండేపూడి చటర్జీ, కొనకళ్ళ విద్యాధరరావు, కొండపల్లి బుజ్జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 06-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
నవమి తె.5.51, ఆశ్లేష మ.1.22,
వ.రా.2.53-4.41
దు.మ.12.13-12.59
2) మ.2.31-3.16
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** సంగీత, సాహిత్యాలు మీ మనసును ఆకర్షిస్తాయి. నూతన వస్తువులు, ఆభరణాల కొనుగోలు.

**వృషభం:** సమాజంలోని ఉపయుక్తమైన వారితో మిత్రత్వాన్ని ఏర్పరచుకుంటారు.

**మిథునం:** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉన్నాయి. స్త్రీల సహాయసహకారాలు అందుకుంటారు.

**కర్కాటకం:** వ్యాపారాలలో ప్రచార మాధ్యమాలకు అధిక ప్రాముఖ్యతను ఇస్తారు.

**సింహం:** మొండిధైర్యంతో మీ పనిని మీరు చేసుకుపోతారు. ఆత్మాభిమానానికే ప్రాముఖ్యతనిస్తారు.

**కన్య:** శుభ కార్యాల విషయంలో మీ మాటనే అందరూ గౌరవిస్తారు. అనుకోని అతిథులను కలుస్తారు.

**తుల:** భాగస్వామ్య వ్యాపారాలలో తొందరపాటు నిర్ణయాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించండి.

**వృశ్చికం:** లేట్ నైట్ పార్టీలలో అపశృతులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించండి.

**ధనుస్సు:** గడిచిపోయిన కాలాన్ని పట్టించు కోకుండా భవిష్యత్తుకు అధిక ప్రాముఖ్యతనిస్తారు.

**మకరం:** ఈ రోజు ఉదయం కన్నా సాయంత్రం అనుకూలంగా ఉంది. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** ఈ రోజు ఎంతటి వారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకొని పనులు పూర్తి చేయగలుగుతారు.

**మీనం:** క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన నేడు లాభపడతారు. సభలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రధాని,ముఖ్యమంత్రి పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలి

## ఎమ్మెల్యేలు అమ్ముడుపోతే ఓటర్లూ అంతే: ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి సంచలన వ్యాఖ్యలు

**తిరుమల, నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలని, అప్పుడే ప్రజలకు మరింత పారదర్శకంగా పాలన అందించే అవకాశం కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ తరహాలో ఎన్నికలు నిర్వహిస్తే ఎమ్మెల్యేలు మరో పార్టీకి అమ్ముడుపోరని, ఓటర్లూ కూడా అమ్ముడుపోయినట్లేనని ఆయన ఘాటుగా వ్యాఖ్యలు చేయడం హాట్‌టాపిక్‌గా మారింది. 1982లో అప్పట్లో ఎన్టీరామారావు తెలుగుదేశంపార్టీని స్థాపించి అనతికాలంలోనే ఎన్నికల్లో విజయం అందుకుని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని, అయితే అప్పట్లో కొందరు టిడిపి ఎమ్మెల్యేలు అమ్ముడుపోయి చంద్రబాబుకు మద్దతు తెలియజేశారన్నారు. దీనివల్ల సుపరిపాలన అందించిన ఎన్టీరామారావు పదవిని కోల్పోయారన్నారు. ఇప్పుడు పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రంలో వైసిపిని స్థాపించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొంతకాలం తరువాత ముఖ్యమంత్రి అయ్యాడని, ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు ఓట్లేసి సిఎం చేశారన్నారు. అయితే గత ఎన్నికల్లో 23మంది ఎమ్మెల్యేలను చంద్ర బాబు కొనుగోలుచేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యేలు కొందరు పార్టీ మారారని, అమ్ముడు పోతే ఓటర్లు కూడా అమ్ముడుపోయినట్లే అవుతుందన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ప్రధాని, ముఖ్యమంత్రి పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగితే మంచిదని సూచన చేశారు. టిడిపి అధినేత చంద్రబాబుపై ఘాటైన విమర్శలు చేశారు. ఆదివారం ఉదయం తన అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన నారాయణస్వామి ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# తిరుమల సమాచారం

## పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు
## రేపు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### 9న అంకురార్పణ

**తిరుపతి,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈనెల 10వతేదీ నుండి మొదలయ్యే కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం(రేపు)ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. 7వతేదీ మంగళవారం ఉదయం ఆలయంలో శాస్త్రోక్తంగా ఈ శుద్ధి కార్యక్రమం ఆలయ అధికారులు, అర్చకులు చేపడతారు. ఈ సందర్భంగా కుంకుమార్చనసేవ, విఐపి బ్రేక్ రద్దయ్యాయి. 10వతేదీ నుండి 18వరకు జరగనున్న అమ్మవారి బ్రహ్మోత్సవాలకు 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం, 14న మంగళవారం గజవాహనం, 15న బుధవారం ఉదయం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా



18వతేదీ శనివారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు ఉంటాయి.

### 12న దీపావళి ఆస్థానం, ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,నవంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 12వతేదీ ఆదివారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయం లోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. ఆరోజు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఆలయంలోపల ఘంటా మండపంలో ఈ దీపావళి ఆస్థానం చేపడతారు. వేంకటేశ్వర స్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఈ సందర్భంగా 12వతేదీ ఆదివారం ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన ఏకాంతంగా జరిపిస్తారు.

### వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా

#### బ్యాడ్మింటన్ క్రీడాకారుడు శ్రీకాంత్

**తిరుమల, నవంబర్ 5ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అం దరికీ మంచి జరగాలని, స్వామి వారి దీవెనలు అందరిపై ఉండాలని కోరినట్లు భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన సాంప్రదాయ దుస్తుల్లో శ్రీవారిని దర్శించుకు న్నారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.





## నేటి నుంచి ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి ప్రత్యేక కౌన్సెలింగ్

### కన్వీనర్ చదలవాడ నాగరాణి

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఈ నెల ఆరు నుంచి నిర్వహించనున్నారు. ఈఏపీసెట్ కన్వీనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ నెల 6,7 తేదీల్లో కౌన్సెలింగ్ ఆప్షన్స్ నమోదుకు అవకాశం కల్పించినట్లు నాగరాణి మీడియాకు తెలిపారు. 8న ఆప్షన్ మార్పుకు అవకాశం కల్పిస్తారు. 10న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందిన అభ్యర్థులు 11 నుంచి 13లోపు కాలేజీల్లో చేరాల్సి వుంటుంది. ఈ ఒక్క ఏడాదే ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల నిర్వహించిన రెండు విడతల కన్వీనర్ కోటా, స్పాట్ కేటగిరి కౌన్సెలింగ్‌లో ప్రవేశం పొందలేకపోయిన విద్యార్థులు మాత్రమే దీనికి అర్హులని నాగరాణి వివరించారు. ప్రవేశాల కోసం ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఐచ్ఛికాలు నమోదు చేసుకోవాలన్నారు. కొత్త రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇంజినీరింగ్‌కు సంబంధించి ఇక కౌన్సెలింగ్ ఉండదనే సమాచారం ప్రచారంలో ఉన్న సమయంలో సాంకేతిక విద్యాశాఖ ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు సాంకేతిక విద్యాశాఖ ద్వారా వెబ్‌సైట్ ద్వారాను తెలుసుకోవచ్చునన్నారు.

## ఏడుగంగమ్మల జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి!

### కమిటి సమావేశంలో తీర్మానం, డిసెంబర్ 3న చాటింపు, 6న జాతర సంబరాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి ఏడుగంగమ్మల జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించి నిర్వహించాలని ఆదివారం ఏడుగంగమ్మల కమిటీ సమావేశంలో తీర్మానించారు. సమావేశం దేవస్థానంకు అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మగుడి కళ్యాణమండపంలో గ్రామ పెద్ద బాలసుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. డిసెంబర్ 3న చాటింపు, 6న జాతర నిర్వహణకు దేవస్థానం తీర్మానించిందని శ్రీనివాసులు వివరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పలు సూచనలు చైర్మెన్ దృష్టికి తెచ్చారు. తిరుపతి,వెంకటగిరి జాతరలను ఘనంగా నిర్వహిస్తారని అయితే అక్కడ ఒకే ఒక గంగమ్మను ప్రతిష్టించి జాతరను నిర్వహిస్తారని కానీ శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మలను ప్రతిష్టించి రెండు రోజుల పాటు జాతర నిర్వహిస్తారని వివరించారు. ఏడుగంగమ్మల ఆలయ పునర్నిర్మాణానికి నిర్ణయించామని అయితే టెండర్ల ప్రక్రియలో జాప్యంతో ఆలస్యం అయ్యిందని జాతర సందర్భంగానే కొత్త ఆలయ



ఏడుగంగమ్మల కమిటీ సమావేశం తరువాత విలేకరులతో మాట్లాడుతున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహణకు కమిటి ఏర్పాట్లు చేయాలని చైర్మెన్ శ్రీనివాసులు సూచించారు. ఈ నిర్మాణానికి సంబంధించి దేవాదాయశాఖ నుంచి టెక్నికల్ మంజూరు టెండర్ల ప్రక్రియ అమలులో ఉందన్నారు. ప్రభుత్వం తిరుపతిలోని తాతయ్య గుంట వెంకటగిరి పోలేరమ్మల జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించారని అలాగే శ్రీకాళహస్తి జాతరను కూడా ప్రకటించే విధంగా ముఖ్యమంత్రిని ఒప్పిస్తామని శ్రీనివాసులు వివరించారు. ఈ మేరకు త్వరలో జరగబోయే ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం చేస్తామన్నారు. ఈ సమావేశంలో అంజూరు బాల సుబ్రమణ్యం, స్వర్ణమూర్తి, ఏడుగంగమ్మల కమిటి అధ్యక్షులు కరుణాకర్ గురుకుల్, పాలమంగళం రవి, నాదముని, సెన్నిరు కుప్పం శేఖర్, షణ్ముగం, మొగరాల గణేష్, కొళ్ళూరు హరినాథ్‌నాయుడు, కార్తేకేయ,జలకంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా నేవీ మారథాన్: పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలు, యువత



**విశాఖపట్నం, నవంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ నగరంలో ఆదివారం ఎనిమిదివ ఎడిషన్ నేవి మారథాన్ ఉత్సాహంగా జరిగింది. ఆర్కే బీచ్‌లో ఫుల్ మారథాన్, హాఫ్ మారథాన్ , 10కే, కేటగిరీల్లో నిర్వహించారు. ఫుల్ మారథాన్‌ను చీఫ్ వైస్ ఆడ్మిరల్ రాజేష్ పెండర్కార్ జెండా ఊపి ప్రారంభించారు. హాఫ్ మారథాన్‌ను వైస్ ఆడ్మిరల్ శ్రీనివాసన్ జెండా ఊపి ప్రారంభించారు. 10కే రన్నును నగర సీపీ రవిశంకర్ ప్రారంభించారు. ఈ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. వైజాగ్ మారథాన్ 2023 పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో నగర వాసులే కాకుండా చుట్టూ పక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. దీంతో రామకృష్ణ బీచ్ సందడిగా మారింది. నగర ప్రాముఖ్యతను తెలపడానికి ఈ మారథాన్ ఎంతగానో ఉపయోగపడుతుందని నేవీ అధికార్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత,అథ్లెట్స్, నేవీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి యేడాది నేవీ డే ఉత్సవాలకు ముందు నేవీ మారథాన్ నిర్వహిస్తారు.



## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు 5,ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆదివారం ఏపి హైకోర్టు న్యాయమూర్తి వెంకటజ్యోతిర్మయి కుటుంబ సమేతంగా శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయ బద్ధంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి.మొహన్,హరిదాసులు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదాశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందించారు. తదుపరి ఆలయ అధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అదించిన శ్రీస్వామి అమ్మవార్ల చిత్ర పటమును బహూకరించారు.

## జగన్ పాలనలో దళితులపై ఆరువేల దాడులు

### ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్




**జగ్గయ్యపేట, నవంబరు 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో నియంత జగన్మోహనరెడ్డి పాలనలో దళితులు,బలహీనవర్గాలు, మైనార్టీలపై దాడులు నిత్యకృత్యమైపోయాయని, ఈ నికృష్టపరిపాలనకు అంత్య ఘడియలు సమీపిస్తున్నాయని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ మండిపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసం వద్ద ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రఘురామ్ మాట్లాడుతూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాలుగున్నరేండ్ల పాలనలో సమాజంలోవున్న అన్ని వర్గాలను మోసంచేశారని, రాష్ట్రంలోని ప్రతి కులం, ప్రతి వర్గం కూడా ఎంతో నష్టపోయిందన్నారు. జగన్ సిఎం అయినప్పటి నుండి గమనిస్తే నిరంతరం అధికార మదంతో దాడులు జరుగుతూనే ఉన్నాయని, నాలుగున్నరేండ్ల పరిపాలనలో దళితులపై ఆరు వేల దాడులు జరిగాయని విచారం వ్యక్తంచేశారు. ప్రతి సభలోనూ నా ఎస్‌సిలు, నా ఎస్‌టిలు, నా మైనార్టీలు అంటూ ఎలుగెత్తి మాట్లాడే జగన్మోహనరెడ్డి వారిపై దాడులు జరుగుతుంటే ఇంత వరకు ఒక్కసారి కూడా ప్రతిస్పందించలేదని విమర్శించారు. మొన్న కంచికచర్లలో దళిత యువకుడు కాంద్రు శ్యాంకుమార్‌పై జరిగిన అమానుష దాడికి నిజంగా ఏ1 ముద్దాయి జగన్మోహనరెడ్డి అయితే ఏ2 ముద్దాయి హర్షవర్ధన్‌రెడ్డిగా మనం పేర్కొనాలని, దళిత యువకునిపై దాడిచేసి నోట్లో మూత్రం పోసి తాగమనటం ఎంతటి దుర్మార్గమో, నీచమో అందరూ ఆలోచించాలన్నారు. ఇటీవల ఒంగోలులో కూడా నవీన్ అనే గిరిజన యువకుడి నోట్లో మూత్రం పోసి అవమానించిన సంఘటన జరిగిందన్నారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులన్నింటి వెనుక ఒకే ఒక సామాజికవర్గం ఉందని కనబడుతోందన్నారు. ఎందుకు ఈ సామాజికవర్గానికి అంతటి అహంకారం, మదం వచ్చిందని నిందించారు. పాలకుడి వ్యవహార తీరును బట్టి కిందిస్థాయిలోని వారి ప్రవర్తన ఆధారపడి ఉంటుందని, ఇప్పటి వరకు జరిగిన దాడులను గమనిస్తే ఇది సుస్పష్టంగా తేటతెల్లం అవుతుందన్నారు.

దళితులపై నిరంతరం జరుగు తున్న దాడులను చూస్తే ఏరకంగానూ జగన్మోహ నరెడ్డికి సామాజిక సాధికారిక బస్సు యాత్ర జరిపే అర్హతలేదన్నారు. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమస్థానంలో ఉందన్నారు. నాలుగు జిల్లాల మధ్యలో 15 దళిత నియోజక వర్గాల మధ్యలోవున్న ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని నీరుగార్చి రాక్షసానందం పొందు తున్న జగన్మోహనరెడ్డి దుర్మార్గాని నిరసిస్తూ ప్రభుత్వానికి బుద్ధివచ్చే వరకు దళితుల పక్షాన ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ నిలబడి పోరాడుతుందన్నారు.

## దుర్గమ్మ సేవలో సైనా సెహ్వాల్



సైనా సెహ్వాల్ మరియు ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్‌ట్యాక్స్ మిదాలి మధుస్మితలకు వేదాశీర్వచనములు అందజేస్తున్న పండితులు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 5, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మను ప్రముఖ టెన్నిస్ క్రీడా కారిణి సైనా సెహ్వాల్ దర్శించుకున్నారు. అలాగే ఏపి, తెలంగాణ ఇన్‌కంటాక్స్ కమిషనర్ మిథాలి మధుస్మిత ఆదివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ ఆధికారులు శ్రీ దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, తదుపరి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన తమ్మన వెంక కిరణ్‌కుమార్ ఆయన కుటుంబ సభ్యులతో కలిసి రు.1లక్ష విరాళాన్ని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వారికి ఆలయ ఆధికారులు శ్రీ దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, తదుపరి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



చైర్మన్‌కు అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఆదివారం సూర్యోపాసనను అర్చకస్వాములు ఆదివారం నిర్వహించారు. సూర్యనమస్కారములు,ఆదిత్య హృదయం, అరుణ పారాయణ నిర్వహించిన తదుపరి నివేదనలు సమర్పించారు. ధూప,దీపనైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.



## శివయ్యను దర్శించుకున్న 30వేల మంది భక్తులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఆదివారం ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరిం చుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 25వేల మంది దర్శనం చేసు కున్నట్లు వెల్లడించారు. గత రెండు రోజులుగా రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వికెసాగర్‌బాబులు వివరించారు.ఆదివారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ఆదివారం ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 3001 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. 94 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 22జరిగాయి.అర్చనలు 131, గోపూజలకు 84మంది దీపారాధన 36 హోమాలు 17 జరిగినట్లు అధికారులు వివరించారు.

## విఆర్వోస్ సంఘాన్ని ప్రభుత్వం గుర్తించాలి: ఎపి అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు




సమావేశంలో మాట్లాడుతున్న భూపతిరాజు రవీంద్రరాజు

**గుంటూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** సీనియర్ అసిస్టెంట్ పదోన్నతుల్లో విఆర్వోలకు ప్రస్తుతం ఉన్న 40శాతాన్ని 70శాతానికి పెంచాలని, ఖాళీగా ఉన్న సీనియర్ సహాయకుల పోస్టుల్లో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ క్రింద 70శాతం పదోన్నతులు విఆర్వోలకు కేటాయించాలని, ఆసక్తిగల విఆర్వోలు జూనియర్ సహాయకులుగా వెళ్లడానికి అవకాశం కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు కోరారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో విజయవాడలో విజయోత్సవ సభను నిర్వహిస్తామని తెలిపారు. విఆర్‌వో'లు అధిక పనిభారం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులు నిర్ణయించేలా చర్యలు తీసుకొని, విఆర్వో'ల ఖాతాల్లో రీసర్వే బిల్లులు వెంటనే జమచేయాలని కోరారు. సెలవు రోజుల్లో కాకుండా బిఎల్‌వో'ల డ్యూటీలు పనిదినాల్లోనే స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని బిఎల్‌వో'ల గౌరవ వేతనం వెంటనే మంజూరు చేయాలని, విఆర్వోల సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాలపై జాప్యం లేకుండా ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేసే వారిపై నాన్ బయిలబుల్ కేసులుపెట్టి తక్షణ చర్యలు తీసుకొనవలసినదిగా కోరారు. అంతేగాక రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పేరు మార్చాలని ఎపి ఆర్ ఎస్ఎ నిర్ణయాన్ని రాష్ట్ర విఆర్వోల సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. ప్రభుత్వం పేరుమార్పుపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని తెలిపారు. 3వ శుక్రవారం ఉద్యోగుల ఫిర్యాదుల దినంగా ప్రకటించినప్పటికి ఒక్కసమస్య కూడా పరిష్కరించలేదు.

ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎం.అప్పలనాయుడు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాలాజీ రెడ్డి, రాష్ట్ర కోశాదికారి ఎ.మౌళిభాష, ఉపాధ్యక్షులు ఎంలక్ష్మీ నారాయణ, ప్రచార కార్యదర్శి ఎం.బాపూజీ రాష్ట్ర నాయకులు మరియు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

6-11Pg4 :Layout 1 1/1/02 5:52 AM Page 1



వార్త


గొప్పవారిలోని లోపాలు
మూర్ఖులకు ఓదార్పు.

-ఐజాక్ డిజ్రాయలి

# ప్రజాస్వామ్యమా! పైసల స్వామ్యమా?

ఎన్నికల్లో నిబంధనల పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టరాదని స్పష్టంగా రాజకీయ నేతలతోపాటు ప్రజలకు కూడా తెలుసు. కానీ అవిలేకుండా ఎన్నికల్లో విజయం సాధించ లేమనే వాస్తవం కూడా నేతలకు తెలియంది కాదు. అందుకే ఎన్ని అక్రమాలకు పాల్పడి అయినా మరెన్ని అడ్డదారులు తొక్కి అయినా విజయాన్ని సాధించాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో ఈ పార్టీ,ఆపార్టీ అనికాదు. ఎవరి శక్తిమేరకు ఎక్కడ అవకాశాలుంటే అక్కడ నిబంధనలను తుంగలోతొక్కి డబ్బును మంచినీరులా ఖర్చుపెడుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరం శాసనసభలకు జరుగుతున్న ఎన్నికల్లో ఇప్పటికే పెడుతున్న ఖర్చు ఊహలకు అందడంలేదు. ఇప్పటివరకు తెలంగాణలో దాదాపు రూ.350కోట్లకుపైగా విలువకలిగిన మద్యం,చీరలు, బంగారం, డబ్బు పట్టుబడింది. కేవలం పోలీసుల తనిఖీల్లో ఇవి పట్టుబడ్డాయి. పట్టుబడింది సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అంటున్నారు. వాస్తవంగా శాసనసభ నియోజకవర్గంలో ఒక్కొక్క అభ్యర్థి నలభైలక్షల రూపాయలకుమించి వెచ్చించడానికి చట్టం అంగీకరించదు.కానీ కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదుల్లో విస్మయం కలిగిస్తున్నది. తెలంగాణలోనే కాదు అటు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోనూ విచ్చలవిడిగా వెచ్చిస్తున్నారనే వార్తలు అందుతున్నాయి.దాదాపు ప్రతి నియోజక వర్గంలో కనిష్టంగా పదికోట్ల రూపాయలకు తక్కువ కాకుండా మొదలై వంద, రెండువందలకోట్లకు చేరుకునే అవకాశాలున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.అసలు ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నా మరొకపక్క జంకుబొంకు లేకుండా నిరాటంకంగా పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. బుజ్జగింపుల పర్వంలో కూడా కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నట్లు చెబుతున్నారు.ఈ పర్వంలోనే ఐదారు కోట్లు ఖర్చుపెట్టిన అభ్యర్థులు ఇప్పటికే ఉన్నారని వార్తలు వెలువడుతున్నాయి.ఎన్నికల సంఘం ఎన్నిహెచ్చరికలుచేసినా, మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి అరెస్టుచేస్తున్నా ఇవేమీ ఆగడంలేదు.అసలు పోలీసులన్నా, ఈ చట్టాలన్నా ఏ మాత్రం భయభక్తులు లేకుండా పోతున్నాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటమే కారణం కావచ్చు.ఇప్పుడే కాదు ఏఎన్నికలు వచ్చినా కోట్లాది రూపాయలు పట్టు బడుతూనే ఉన్నాయి. కేసులు నమోదవుతూనే ఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫల మవుతున్నారని చెప్పొచ్చు. కేసులు ఏళ్లకొద్దీ పెండింగులో ఉంటున్నాయి. 2014సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 1649కేసులు నమోదుకాగా అందులో శిక్షపడింది ఐదువందలలోపు కేసులకు మాత్రమే. వీటిలో కూడాకొన్ని హైకోర్టుకు అప్పీలు చేయడంతో పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయవిచారణలో ఎన్నోవందలాది కేసులు నేటికీ పెండింగ్‌లో ఉండగా,మరికొన్ని దర్యాప్తు దశలోనే కొనసాగుతున్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు ఇచ్చి ఆశ చూపడం భారతీయ శిక్షాస్మృతి ఐపిసిసెక్షన్ 171/బి,171ఇ ప్రకారం ఒకసంవత్సరం జైలుశిక్ష వేయాలి.ఇకవివిధమతాలు,ప్రాంతాలు,కులాలు జాతుల మధ్య వైష్యమాలు రెచ్చగొట్టేలా ప్రచారంచేసినా కరపత్రాలు పంపిణీ చేసినాఐపిసి సెక్షన్ 505ప్రకారం ఐదేళ్ల జైలుశిక్ష,ఎన్నికల్లో విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడికి పాల్పడితే ఐపిసి సెక్షన్ 332, 333,353 ప్రకారంపదేళ్ల జైలుశిక్ష.ఇలా చట్టంలో ఎన్నో నిబంధనలు స్పష్టంగాఉన్నాయి.వాటిని ఏమాత్రంపాటిస్తున్నారు?సభలు నిర్వహించాలంటే ఇప్పుడు కోట్లల్లో ఖర్చుపెట్టాల్సిందే. రోజువారీ కూలి చెల్లించి బీరు,బిర్యానీ ఇస్తే తప్ప కదలిరావడం లేదు.ఇది అందరికి తెలిసిన రహస్యమే.ఇలా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై ఏమేరకుచర్యలు తీసుకుంటున్నారో పరిశీలిస్తే ఎలక్షన్ కమిషన్‌సామర్థ్యం చెప్పకనే చెబుతున్నది.అందుకే ఈ డబ్బు,మద్యం పంపిణీ యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. ఏదోఒక్క తెలంగాణలోనే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల్లో ఇదేపరిస్థితి.2014లోకసభ ఎన్నికల్లో అన్నిపార్టీలు కలిసిదాదాపు రూ.35వేలకోట్లకు పైగా ఖర్చుచేసినట్లు అధికారఅంచనాలే చెబుతున్నాయి. 2019ఎన్నికలు వచ్చేసరికి అదిరూ.50 వేల కోట్లకుపైగా చేరుకున్నదని అంచనా.2024లోజరగబోనున్న ఎన్నికల్లో అదిలక్షకోట్లకుచేరినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఎన్నికల్లో ఇలా ఖర్చుపెట్టడం,తిరిగి సంపాదించుకోవడంలో కూడా నేతలు పోటీపడుతున్నారు.అందుకే కొందరు రాజకీయ నాయకుల ఆస్తులు అంచనాలకుమించి ఊహాకందకుండా వందలాది రెట్లుపెరుగుతున్నాయి.ఫలితంగా ఎన్నికల ప్రక్రియ ఒకమిథ్యగా మారిపోతున్నదని ప్రజాస్వామ్య వాదుల ఆందోళన. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణంవంటివి.ఆ ఎన్నికలే రాను రాను ఖరీదైన వ్యాపారంగా మారిపోయాయి.ఓట్లకు వెల కట్టి ఇచ్చే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి.అందుకే భవిష్యత్‌ను దృష్టిలోఉంచుకొని రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకుఎన్నికలు నిర్వహించేందుకురాజ్యాంగ నిర్మాతలు కేంద్రఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేయగలిగితే కొంతవరకైనా ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుంది. ఇలాగే కొనసాగితే పైసల స్వామ్యంగా మారిపోకతప్పదు.

ఈ లోకానికి కొత్తవాళ్లంగా వస్తాం, అతిథుల్లా ఉంటాం, స్నేహితుల్లా వెళ్లిపోతాం.



రవీంద్రనాథ్ ఠాగూర్

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

# ధాన్యం కొనుగోలు సమస్యలు తీరేదెప్పుడు?

**కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతుకు ఏమాత్రం సరిపోవు. వాస్తవ ఖర్చులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ధాన్యం క్వింటాల్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిం ది. మద్దతు ధరసాధారణ రకానికి రూ. 2,183 ఎగ్రేడ్‌కు రూ. 2,203గా ఉంది.సిపిఎం నాయకత్వంలోని కేరళ వామపక్ష ప్రభు త్వం క్వింటాల్ ధాన్యానికి రూ.900వరకు బోనస్ ఇస్తోంది. మన రాష్ట్రప్రభుత్వం ఒకపైసా కూడా ఇవ్వడంలేదు. రాష్ట్రబడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధిపథకం పేరుతో రూ. 3వేలకోట్లు కేటాయి స్తోంది. ఈ పథకం ద్వారా ధాన్యానికి ఎంతో కొంత బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తేనే రైతు గట్టెక్కే పరిస్థితి ఉంటుంది.**

కె.శ్రీనివాస్

రాష్ట్రంలో ఈ ఖరీఫ్‌లో సుమారుగా 15 లక్షల ఎకరాలలో రైతులు వరిపంట సాగు చేశారు. రాష్ట్రంలో ప్రధానంగా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, అమలాపురం, ఏలూరు, శ్రీకాకుళం, విజయనగరం, కృష్ణా,గుంటూరు తదితర జిల్లాల్లో అత్యధికంగా వరిసాగు అయింది. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు మరోవైపు విద్యుత్ కోతలు ఫలితంగా సాగునీరు అందక పొట్టఈనిక దశలో ఉన్న వరిపంట దెబ్బతిని రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. సాగునీటి కోసం రాత్రనకా, పగలనకా పంట పొలాల గట్లపై కాపలా ఉండి ఎంతో కష్టపడి రైతులుపంట పండిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి. 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి నుండి కిందిస్థాయి అధికారుల వరకు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులకు జిఎల్టి(గన్నీ బ్యాగులు, లోడింగ్, ట్రాన్స్ పోర్ట్) రూపంలో రూ.250 లబ్ధి చేకూరుస్తున్నామని ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా స్థాయిలో అధికారులు ప్రకటిస్తున్నారు. అయితే గత అనుభవాల రీత్యాచూసినా ప్రభుత్వం చెప్పేదానికి ఆచరణకు పొంతన ఉండడం లేదు. అనివార్యంగా రైతు రోడ్డెక్కితే కానీ ధాన్యంకొనుగోలు సమస్యలు తీరడం లేదు. ఆరుగాలం కష్టపడి పంట పండించడం కంటే ఆ పంటను అమ్ముకోవడానికి రైతు ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది.పంట పండించడానికే కాదు అమ్ముకోవడానికి కూడా రైతు పెట్టుబడి పెట్టవలసి వస్తోంది. ధాన్యం కొనుగోలు నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయి. దళారీ వ్యవస్థ పూర్తిగా రద్దు చేశామని ప్రభుత్వం చెబుతోంది. కల్లాల నుండే ధాన్యాన్ని సేకరిస్తున్నామని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు.మరి కల్లాల వద్ద రైతులు కన్నీళ్లు ఎందుకు పెట్టుకుంటున్నారు.దీనికి ప్రభుత్వంవైపు నుండి సమాధానంలేదు. కల్లాల నుండి ధాన్యం కొనుగోలు జరగడం లేదు. ఆ విధంగా జరిగితే నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతుల నుండి మిల్లర్లు డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారు. రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లనవసరం లేదని ముఖ్యమంత్రి, పౌర సరఫరాల మంత్రి చెబుతున్నారు. ధాన్యం రైస్ మిల్లుకు చేరిన తర్వాత రైతు భరోసా కేంద్రం అధికారి రైతుకు ఫోన్ చేసి మీ ధాన్యం ఫలానా మిల్లు దగ్గర ఉంది. ఆ మిల్లు యజమానితో మాట్లాడుకోమని చెబుతారు. తేమ శాతం, నూక శాతం ఎక్కువ ఉందని, బరువు తక్కువ ఉందని డబ్బులు చెల్లిస్తే కానీ ధాన్యాన్ని అన్లోడ్ చేయమని మిల్లర్లుచెప్పడంతో అనివార్యంగా రైతులు డబ్బులు కట్టాల్సివస్తోంది. లారీ మిల్లుకు చేరే నాటికి కొంత డీజిల్ ఖర్చు అవుతుంది.ఈ తగ్గిన డీజిల్ మేరకు మిల్లు వద్ద తూకంలో కొంత బరువు తగ్గుతుంది.ఆ పేరుతో కూడా రైతులను మోసగిస్తున్నారు. ఏ రైతైనా ప్రశ్నిస్తే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్ల చెప్పులు అరిగేలా తరగాల్సిందే. ఒకసారి మిల్లుకు చేరిన ధాన్యం మరలా ఆన్‌లైన్ కావడానికి వారం, పదిరోజులు పడుతుంది.

చేసేదిలేక గొడవ పడలేక మిల్లర్లకు రైతులు డబ్బులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం రైతుకు మద్దతు ధర చెల్లించామని గొప్పగా చెబుతోంది. రైతు భరోసా కేంద్రం వద్ద తేమశాతం,నూకశాతం నిర్ణయిస్తున్నారు. ఆర్‌బికేలకు కేటాయించిన వేబ్రిడ్జి కాటాల వద్ద తూకం వేసి రైతులకు ట్రక్‌షీట్లు ఇస్తున్నారు. ట్రక్‌షీట్ ఇచ్చిన తర్వాత రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి అప్పగించినట్లే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైస్‌మిల్లు వద్దకు ధాన్యం చేరిన తర్వాత రైతుకు ఎటువంటి సంబంధంలేదు.మరి ఆచరణలో ప్రభుత్వ అధికారులు ఈ నిబంధన ఎందుకు అమలు చేయడం లేదు. ధాన్యం కల్లాల వద్దే నాణ్యతా ప్రమాణాలు చూసుకోవాలి తప్ప మిల్లుకు చేరిన తర్వాత ఇబ్బందులకు గురిచేయడం తగదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం



లేదు. ఆర్‌బికెల వద్ద ఉన్న తేమశాతం లెక్కింపు మిషన్లు రైస్ మిల్లుల వద్ద ఉన్నమిషన్లు ఒకేరకమైనవికావు.ఈ తేడాలు రాకుండా ఆర్‌బికే నిర్ణయించిన తేమశాతం, నూకశాతం,వేబ్రిడ్జి తూకం ఆధారంగానే మిల్లుల వద్ద ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలి. గన్నీ బ్యాగులు, లోడింగ్, రవాణా పేరుతో రూ.250లు రైతుకు లబ్ధి చేకూరుస్తున్నట్టు ప్రభుత్వం చెబుతున్న దాంట్లో పూర్తి వాస్తవం లేదు. గోనెసంచులు రైస్ మిల్లర్లు రైతు భరోసా కేంద్రాలకు అందిస్తున్నారు. ప్రభుత్వం మాకు ఎటువంటి అద్దె చెల్లించడం లేదని మిల్లర్లు చెబుతున్నారు. రైతులకు ఇస్తున్న గోనె సంచులలో దాదాపు 30 శాతం చినిగిన సంచులు ఇస్తున్నారు. వాటిని మరమ్మతులు కూడా చేయడం లేదు.చినిగిన గోనె సంచులలో పట్టిన ధాన్యం నేలపాలై రైతులు నష్టపోతున్నారు. క్వింటాకు హమాలీ ఛార్జీలు రూ.25 ఇస్తున్నారు. ధాన్యం సొమ్ములతోరైతుల ఖాతాలకు జమ చేస్తామని చెబుతున్నా ఆచరణలో పూర్తిగా రైతులకు చేరడంలేదు. రవాణాకు సంబంధించి క్వింటాకు రూ.50 లోపే ఖర్చవుతుంది. ఏ విధంగా చూసినా క్వింటాకు రూ.100 లోపే జిఎల్టి రూపంలో రైతుకు అందుతోంది.జిఎల్‌టి పేరుతో రూ.150లు ఎవరికి చేరుతున్నాయో ప్రభుత్వమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ధాన్యంకల్లాల వద్దకు చేరిన తర్వాత కొనుగోలు కేంద్రాల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేయాల్సివస్తోంది. గోనెసంచులు అందుబాటులో ఉండవు. సంచులు ఇచ్చినా రవాణాకు లారీలు ఏర్పాటు చేయరు. వర్షాలు పడి ధాన్యం తడిచిపోతే నానా ఇబ్బందులు పడాల్సివస్తోంది. సామూహిక కల్లాలు లేక రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. సకాలంలో ధాన్యంకొనుగోలు చేయకపోవడంతో ఆ ధాన్యాన్నికాపాడుకోవడానికి రాత్రింబవళ్లు కాపలా కాయాల్సివస్తోంది.సరైనటార్పాలిన్లు రైతుకు అందుబాటులో లేవు. ఎరువుల సంచులతో కుట్టిన బరకాలనే వాడుతున్నారు. రైతు ధాన్యం అమ్మిన 21 రోజులలో నగదు బ్యాంకులలో జమచేస్తామని చెప్తున్నా ఆచరణలో నెల దాటిపోతుంది. ధాన్యం మిల్లుకు చేరి అన్లోడ్ అయిన తర్వాత వెంటనే ఆన్‌లైన్ కావడం లేదు. ఫలితంగా నగదు చెల్లించడం ఆలస్యం అవుతోంది.నవంబర్, డిసెంబర్ నెలలు తుఫాన్ల కాలం కావడంతో కొనుగోలు నిబంధన ప్రకారం ధాన్యం 17శాతం తేమ వచ్చే వరకు ఆరబెట్టడానికి రైతు చాలా ఇబ్బంది పడాల్సివస్తోంది. తేమ శాతం నిబంధనలు సడలించాలి. ధాన్యం అమ్మకాలు సందర్భంగా కౌలు రైతులు మరింతగా నలిగిపోతున్నారు. 80 శాతం ధాన్యం ఉత్పత్తి కౌలు రైతుల కష్టమే.పంట సాగుదారు హక్కుపత్రాలు ఇవ్వకపోవడంలో ఈ-క్రాప్‌లో భూ యజమానుల పేర్లనే నమోదు చేస్తున్నారు. యజమానుల పేరుతో ధాన్యం కొనుగోలు చేసి వారి బ్యాంకు అకౌంట్‌లకే నగదు జమ చేస్తున్నారు. కష్టపడి పంట పండించిన కౌలు రైతు పేరుతోధాన్యం కొనుగోలు చేయకపోవడం అన్యాయం. గతంలో వలె గ్రామ రెవెన్యూ అధికారి ధ్రువపత్రం ఆధారంగా కౌలు రైతులనుండి ధాన్యం కొనుగోలుచేయాలి. ధాన్యం కొనుగోలు సమస్యలపై రైతులు, రైతు సంఘాలతో ప్రభుత్వం చర్చించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీ నాయకులతో నియమించిన వ్యవసాయ సలహామండలి సభ్యులతో మాత్రమే మాట్లాడుతున్నారు. ఫలితంగా వాస్తవ సమస్యలు ప్రభుత్వం, అధికారుల దృష్టికి వెళ్లడం లేదు.ఖరీఫ్‌సాగుకు ఒకఎకరాకు సుమారుగారూ.38,700 వరకు ఖర్చుఅవుతుంది. కౌలు 13నుండి 16బస్తాల వరకు చెల్లిస్తున్నారు. ఖరీఫ్‌లో సరాసరి దిగుబడి 26 నుండి 28 క్వింటాళ్లకు వస్తోంది. కౌలు రైతుకు గడ్డి కూడా మిగలడం లేదు. కౌలుతో కలుపుకుని సరాసరి పెట్టుబడి రూ.63,255లు అవుతోంది. 28 క్వింటాళ్ల దిగుబడి వస్తే రూ.61,124లు ఆదాయం వస్తుంది. ఖరీఫ్‌లో నష్టాలు వచ్చినా రబీలో కాస్త మిగులుతుందని, అప్పులు పుడతాయని, పాడి పశువులకు కాస్త గడ్డి దొరుకుతుందని ఆశతో ప్రత్యామ్నాయ ఉపాధి లేక కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారు.నష్టాలపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతుకు ఏమాత్రం సరిపోవు. వాస్తవ ఖర్చులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ధాన్యం క్వింటాల్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మద్దతు ధరసాధారణ రకానికి రూ. 2,183 ఎగ్రేడ్‌కు రూ. 2,203గా ఉంది.సిపిఎం నాయకత్వంలోని కేరళ వామపక్ష ప్రభుత్వం క్వింటాల్ ధాన్యానికి రూ.900వరకు బోనస్ ఇస్తోంది. మన రాష్ట్రప్రభుత్వం ఒకపైసా కూడా ఇవ్వడంలేదు. రాష్ట్రబడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధిపథకం పేరుతో రూ. 3వేలకోట్లు కేటాయిస్తోంది. ఈ పథకం ద్వారా ధాన్యానికి ఎంతో కొంత బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తేనే రైతు గట్టెక్కే పరిస్థితి ఉంటుంది. ●

# మన విదేశాంగ విధాన పయనం ఎటువైపు?

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణ దాడులను వెంటనే నిలుపుదల చేసి సైన్యాలను యథాస్థానానికి మళ్లించాలని ప్రపంచ దేశాల పౌరులందరూ ముందుకు వచ్చి ప్రపంచ శాంతికై ప్లకార్డులతో, బ్యానర్లతో,నినాదాలతో ర్యాలీలు చేస్తున్నారు. గాజాలో పౌరుల హత్యలు దమనకాండకు తక్షణం ముగింపు పలకాలని అంతర్జాతీయ సమాజం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తుంది. ఇప్పటికే పాలస్తీనాలో మృతుల సంఖ్య 8000పై చిలుకు చేరింది.లక్షలాదిమంది క్షతగాత్రులయ్యారు. స్త్రీలు, వృద్ధులు, పసిబిడ్డలు సహాయం కోసం ఆర్తనాధాలు చేస్తున్నారు. నిరాయుధులైన అమాయక ప్రజలపై, ప్రజలనివాస గృహాలపై, ఆస్పత్రులపై, స్కూళ్లపై బాంబుదాడులు, మిసైళ్లను రాత్రింబవళ్లు ఎడతెరపి లేకుండా ప్రయోగిస్తున్నారు.మానవత్వం, కనికరంలేకుండా ముక్కుపచ్చలారని పసిపిల్లలపై ఈ అమానుష ప్రతీకారదాడులు చేయడం ఏమిటి?యుద్ధానికి కూడా ఒక నీతి,కట్టుబాటు, నియంత్రణలు లేవా? అంతర్జాతీయ యుద్ధ నియమాలు లేవా? యుద్ధ బాధితుల పునరావాసానికి అవకాశం లేదా? రెడ్‌క్రాస్ సహాయం, యూ.యన్.ఓ వైద్యసహకారం ఏమాత్రం చాలడంలేదు. ప్రజలకు తాగడానికి నీరు,దుస్తులు,ఆహారం పిల్లలకు పాలు, మందులు, కరెంట్, ఇంటర్‌నెట్ మొదలైనవి లభ్యంకావడంలేదు. సాధారణ పౌరులకు దాడుల నుండి రక్షణ లభించడం లేదు. కనీస కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగు ప్రదేశంలేదు. సుమారు 23 లక్షల మంది సాధారణ పౌరులు గాజా ఓపెన్ జైలులో నిర్బంధించబడి ఉన్నారు. అసహనంతో యువత 'హమాస్' రూపంలో తలెత్తింది.ఇదివరలో చేసిన అనేక ద్వైపాక్షిక, అంతర్జాతీయ ఒప్పందాలను ఇజ్రాయిల్ ఏకపక్షంగా ఉల్లంఘించింది. తన సైనిక మదంతో రోజురోజుకు ఇజ్రాయిల్ సరిహద్దులు దాటి పాలస్తీనా భూభాగాలను ఆక్రమించుకుంటూ పాలస్తీనాప్రజలను రెండు వైపులా ఒకమూలకు నెట్టివేసింది.హమాస్ యువకులు ఉగ్రవాదులు అని ముద్ర వేసింది. హమాస్ ప్రజలు నిజానికి ఉగ్రవాదులు కారు. వారు పాలస్తీనా దేశభక్తులు. పాలస్తీనా భూభాగ హక్కులు, మానవ హక్కులు పరిరక్షణకు ప్రదర్శనకారులు పెద్దఎత్తున పిలుపునిచ్చారు. పాలస్తీనా ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడా నికి తొలిప్రాధాన్యత ఇవ్వాలని నినాదాలు మారుమ్రోగాయి. టర్కీరాజధాని ఇస్తాంబుల్‌లో జరిగినర్యాలీలో వేలాది మంది స్త్రీ, పురుషులు, వృద్ధులు సైతం పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి అధ్యక్షుడు 'రిసెప్ తయ్యప్ ఎర్డోగన్' ప్రసంగిస్తూ ఇజ్రాయిల్‌ను దురాక్రమణదారు దేశంగా అభివర్ణించారు. హమాస్ ఇజ్రాయెల్ ప్రజలపై ఆకస్మిక దాడులను ఖండించారు. దానిని ప్రపంచంలో ఏదేశంలో కూడా, ఎవరు కూడా సమర్థించడంలేదు. అయితే తమదేశ విముక్తి కోసం తమ దేశ భూభాగాల విముక్తి స్వాతంత్ర్యంకోసం, పోరాటంచేసే హమాస్ యువకులను స్వాతంత్ర్య పోరాట యోధులుగా గుర్తించాలనీ, వారి చారిత్రక పోరాట చర్యలను ఉగ్రవాదంతో ముడిపెట్టరాదనీ, ఆయన విజ్ఞప్తి చేశారు. హమాస్ ఉగ్రవాద సంస్థగా ప్రకటించడం సరికాదన్నారు. వెస్ట్ బ్యాంక్‌లో హెబ్రోన్‌తోపాటు యూరోప్‌లోని కోపెన్‌హాగన్, రోమ్ స్టాక్ హోమ్,ఫ్రాన్స్‌లోని ప్రధాన నగరాల్లో పెద్దఎత్తున ర్యాలీలు జరిగాయి. ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. పారిస్‌లో అక్కడి ప్రభుత్వం ప్రదర్శనలపై నిషేధం విధించినప్పటికీ వేలాది మంది ప్రజలు క్యాండిల్ ర్యాలీలతో రోడ్డుపై కొచ్చి గాజాలో యుద్ధ విరమణపై మొత్తంగా పాలస్తీన విమోచనకు తమ మద్దతును తెలుపుతూ, నిరసన ప్రదర్శనలుచేశారు.అయితే మనదేశంలో పెద్దగా స్పందన లేదు ప్రధాని మోడీ హమాస్ దాడిని ఖండించి ఇజ్రాయిల్‌కు తన పూర్తిమద్దతు ప్రకటించారు. మనదేశం ప్రజాస్వామిక దేశంగా చెప్పుకుంటున్నా అలీనదేశాలకు లీడర్‌షిప్ వహించిన దేశంగా పేరుపొందినా,శాంతికాముక దేశంగా ప్రసిద్ధిగాంచినా, నెహ్రూకాలం నుండి వాజ్‌పాయ్ వరకు పాలస్తీనా విమోచనకు,వారి స్వాతంత్ర్య పోరాటానికి మనదేశం మద్దతు పలికింది. ఇజ్రాయెల్ సైనిక దురాక్రమణ చర్యలను మొదటి నుండి మన దేశం ఖండించింది. ఇప్పుడు మనదేశం ఇజ్రాయెల్, అమెరికా, యూరప్ దేశాలతో మనదేశం వర్తక వ్యాపార ప్రయోజనాల దృష్ట్యా తన విదేశాంగ విధానాన్ని సంపూర్ణంగా మార్చివేసిందా? మనదేశ పూర్వ ఆశయాలకు,లక్ష్యాలకు, ఆదర్శాలకు తిలోదకాలు ఇచ్చిందా? అమెరికా, యూరప్ దేశాల నాటోకూటమి పంచన చేరిందా? మనదేశ పౌరులకు ప్రపంచ దేశాలకు ఇంకా స్పష్టత రాలేదు. ఇజ్రాయిల్, హమాస్ యుద్ధాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని పిలుపునిస్తూ ఐక్యరాజ్యసమితి సాధారణసభ ఓ తీర్మానాన్ని ఆమోదించింది.ఈ తీర్మానానికి అనుకూలంగా 120దేశాలు ఓటువేశాయి. కేవలం వ్యతిరేకంగా 14 దేశాలు మాత్రమే ఓటు వేశాయి.మన భారతదేశంతో సహా 45 దేశాలు మాత్రంఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. ఐక్యరాజ్యసమితిలో భారత వైఖరిని ప్రతిపక్ష పార్టీలు మానవతావాదులందరూ ముక్తకంఠంతో ఖండించారు.●

# రాజకీయ అవినీతిని అరికట్టలేమా?

కోట దామోదర్

తరాలు మారినా పేదోడి తలరాత మారడం లేదన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. ప్రభుత్వ వైఫల్యమా లేదా ప్రజల వైఫల్యమా అనేది అతికొద్ది మందికి తెలిసిన విషయం.నీతి,నిజాయితీ, న్యాయం పట్ల నిబద్ధత ఉన్న వారిని ఎన్నుకోకుండా, డబ్బులు ఇచ్చిన వారినే ఎన్నుకోవడమే దీనంతటికి కారణం. దీన్ని బట్టి మనం గమనించవలసిన విషయమేమిటంటే ప్రజలు అభివృద్ధి కోరుతున్నారా! అవినీతి కోరుతున్నారనేది అర్థం కానీ ప్రశ్నగా మారింది. ప్రజలు అభివృద్ధి కోరుకున్నట్లయితే అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలి. అవినీతి కోరుకున్నట్లయితే అవినీతిపరుడైన నాయకున్ని ఎన్నుకోవాలి. ఈ రోజుల్లో అన్ని పార్టీలు డబ్బులు పంచడం మామూలే. అయితే ప్రజలు ఎవరికి ఓటు వేయాలి అనేది ఆలోచించవలసిన ప్రశ్న. డబ్బులు ఎక్కువ ఇచ్చే వాడికా లేదా డబ్బులు తక్కువ ఇచ్చేవాడికా లేదా అభివృద్ధి చేయగలిగే సత్తా ఉన్న నాయకుడికి వేయాలనేది ప్రజల నిర్ణయం. చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లుగా ఓటు వేసే సమయంలోనే సరైన నిర్ణయంతీసుకోవాలి. సరైన నాయకున్ని ఎన్నుకోవాలంటే ప్రజల్లో ఓటుహక్కు ప్రాధాన్యత అవగాహన తప్పనిసరి. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకప్పుడు ఎన్నికలు వస్తున్నాయంటే ప్రజలు సంతోషంగా ఓటు వినియోగించడానికి ముందడుగు వేసేవారు. ఇచ్చిన హామీలు నెరవేరుతాయని నిరుపేదలకు చేయూత అందుతుందని, ఎన్నికల సమయంలోనే పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయనే కలలు కంటారు. అప్పట్లో నాయకులు ఇచ్చే హామీలు నమ్మదగినవిగా ఉండేవి. అందులో కొంతైనా హామీలు నెరవేరేవి. కానీ నేడు రాజకీయ నాయకులిచ్చే హామీలు అమలు అవుతాయనేది పై నున్న దేవుడికే తెలియాలి. హామీలిచ్చిన నాయకుడికి తెలియాలి. అంత నమ్మశక్యంగా ఉంటాయనేది ప్రతి ఓటరుకు తెలిసిందే. ఒక పార్టీ తాము గెలిస్తే నిత్యావసర వస్తువుల ధరలు తక్కువ చేస్తామని, ఇంకో పార్టీ మేలు అధికారంలోకి వస్తే అంతకంటే తక్కువకు ఇస్తామని హామీలిస్తున్నారు. అది సాధ్యమయ్యే పనేనా అనేది ఓటరు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో జనాలు అయోమయం అవడమేతప్ప అవసరానికి ఒక పథకం కూడా పేదోడికి అందదు. నిత్యావసర వస్తువుల ధరలు మండుతూనే ఉంటాయి. ధరలు పెరగడానికి కారణాలు వెతుకుతూ ప్రజలను మభ్యపెట్టడం తప్ప ప్రయోజనం ఉండదు. అది నాయకుల కనికట్టు మంత్రం. ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఉపయోగపడే ఉపన్యాసం ఒకటి ఉండదు. ఇది జగమెరిగిన సత్యం. ఓట్లు దగ్గర పడ్డాక జనాలలోవ్యతిరేకత రాకుండా ఉండడం కోసం నిత్య అవసర వస్తువుల ధరలు తగ్గించి ఎన్నికలు అయినాక అంతకంత పెంచడం నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. అంతేకాకుండా ఓట్లకు ప్రతిగ్రామంలో మద్యం ఏరులైపారుతుంది. తాగనివాడికి కూడా తాగడం నేర్పుతారు. ఫ్రీగానే వస్తుంది కదా అలా మద్యానికి అలవాటు చేసి ఓట్లయినాక మద్యం రేట్లు పెంచుతారు. తాగుడుకు బానిసైన వారు అప్పుచేసి అయినా తాగుతారు. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూరుస్తారు. ఇది నాయకులకు తెలుసు. మందు ఫ్రీగా పోస్తే మళ్లీ ప్రభుత్వానికి తిరిగి డబ్బులు వస్తాయని, ఓట్లేసే జనాలు ఎర్రిపప్పలు అనుకుంటారేమోగాని జనాలు తిరగబడితే అదేలా ఉంటుందో సంగతి నాయకులు ఎరుగరు. ఉచిత విద్య, ఉచిత ఆరోగ్యం, ఉచిత రేషన్ లాంటి పథకాలు ప్రజలకు అవసరం.అంతేగాని పెన్షన్ పథకాలు పెట్టి సోమరిపోతులను చేస్తున్నారు.ఏ పని చేయక అనారోగ్యానికి గురువుతున్నారు. ఎన్నికలు సమీపిస్తుండగా నాయకులు నటన అత్యంత అద్భుతంగా ఉంటాయి. నిజ జీవితంలో సినిమా నటుడు కూడా నటించనిది నాయకులు నటించి నటనలో జీవిస్తారు.ప్రజలు అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకుంటే నిరుపేదలకు న్యాయం జరుగుతుందనేది ముమ్మాటికీ నిజం.నిజాయతీ గల నాయకుడిని ఎన్నుకోవడం ఎలా అనేది ప్రజలకు పెద్దసవాలే. నిజాయితీ నాయకుడిని గుర్తించడం ఎలా? ఇలాఎన్నో ప్రశ్నలు ఓటరు మదిలో ఉన్నాయి. ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రచారం కోసం వందల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ప్రజాధనం వృధా చేయడం వల్ల రానున్న రోజుల్లో పేదలు తినడానికి తిండి లేని పరిస్థితి చూడాల్సివస్తోంది. ఎన్నికల్లో డబ్బు ప్రభావం పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉండాలి. సోషల్‌మీడియా ప్రచారాలు కూడా చాలా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ఓటర్లు తమ ఓటును సక్రమంగా వినియోగించుకునేలా ఎన్నికల సమయానికి ఒక నెల ముందే మద్యాన్ని నిషేధించాలి. మనీలాండరింగ్‌ను అరికట్టేందుకు ఎన్నికల సంఘం వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించాలి. ప్రజాప్రతినిధుల నేరచరిత్ర ఎన్నికల సంఘం పరిధిలోకి చేర్చడమే కాకుండా ఓటర్లు సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉండేలా ఎన్నికల సంఘం వెబ్‌సైట్లలో అన్ని అంశాలను పొందుపరచాలి. అప్పుడే ఓటరుసరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశముంది.అంతేకాకుండా అభ్యర్థి గెలిచిన తర్వాత అవినీతికి పాల్పడినట్లయితే ఆ సమయంలో ఓటరు రీకాల్ చేసుకొని మరొకరిని ఎన్నుకునే వెసులు బాటు కల్పించాలి.ప్రస్తుతం కొన్నిదేశాల్లో రీకాల్ సిస్టమ్ అమలులో ఉంది.ఇలాంటి దేశాలలో మాత్రమే సుపరిపాలన పరుగులు పెడుతుంది. ఇలాంటి చట్టాల కోసం యువత కృషి చేయాలి. 90 శాతం నాయకులు అవినీతిపరులు అయితే 10శాతం మంది నిజాయితీగల నాయకులు అనిచెప్పవచ్చు. ఈరోజుల్లో ఒకసారిఎమ్మెల్యే అయితేనే తరాలకు సరిపడా సంపాదన వెనకేసుకుంటున్నారు. సమాజంలో మార్పు రావాలంటే సమస్యపై పోరాడే నాయకులు రావాలి. అప్పుడే పేదలకు సరైన సంక్షేమ పథకాలు అందుతాయి. ప్రతిఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలి. ●

# ప్రజావాక్కు



## ఉద్యోగుల బకాయిలను చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ,ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావాల్సిన ఆర్జిత సెలవులను నగదు, జిపిఎఫ్, ప్రయాణ భత్యాలు, వైద్యఖర్చుల బిల్లులు, గ్రాట్యుటీ, 11వ పీఆర్సీ, డిఏ తదితర బకాయిలను విడుదల చేయాలి. బిల్లులన్నీ పెండింగ్లో ఉండడంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఉద్యోగులు తమ పిల్లల చదువు కోసం, పిల్లల పెళ్లిళ్ల కోసం, గృహ నిర్మాణం కోసం,ఆస్పత్రుల ఖర్చుల కోసం తాము దాచుకున్న భవిష్య నిధిలోన్లు సకాలంలో రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అవసరాల కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. జిపిఎఫ్, పిఎఫ్ బిల్లులు రాకపోవడంతో పిల్లల పెళ్లిళ్ల వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగుల బకాయిలన్నీ సెప్టెంబరులో చెల్లిస్తామని చెప్పినా అమలుకాలేదు. తక్షణమే ప్రభుత్వం ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## ఎన్నిల బాండ్లు

ఎన్నికల బాండ్ల విధానంలో తప్పొప్పులపై ఐదుగురు సుప్రీం న్యాయమూర్తుల బెంచ్ వాదనలు వింటోంది. ఐదేళ్ల క్రితం మొదలైన ఈ విధానం అనతికాలంలోనే ఎన్నికల ఫండింగ్‌లో కీలకంగా మారింది. పార్టీలకు వచ్చే నిధుల్లో అరవై శాతం ఇదే మార్గాన వస్తుండడం విశేషం. అనుకున్నట్టుగానే వచ్చే నిధుల్లో 56 శాతం అంటే మిగతా పార్టీకు వచ్చే నిధులకన్నా ఎక్కువ శాతంఅధికార పార్టీకే దక్కుతున్నాయి.ఈ విధానంలో ఎవరైనా సంస్థలు,వ్యక్తులు తమపేర్లు వెల్లడించకుండా స్టేట్ బ్యాంకులో డబ్బు చెల్లించి బాండ్లు కొని వాటిని తమకు నచ్చిన పార్టీకి డొనేట్ చేయవచ్చు. ఆపార్టీ వాటిని డబ్బుగా మార్చి ఎన్నికలైనా, ఇతర సంబంధిత అవసరాలకైనా వాడుకోవచ్చు. ఇంతకు ముందు అలా డబ్బు రూపంలో అయితే డొనేట్ చేయడానికి ఆ సంస్థ లాభాల్లో 7.5 శాతం మించకుండా ఉండాలన్న నియమం ఉండేది. ఈ విధానంలో అలాంటిదేమీ లేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## కూలీల కొరత

ఎన్నికల ప్రచార ప్రభావం వ్యవసాయ పనులపై పడింది. రాజకీయ పార్టీలు గ్రామాలలో ప్రచారం ఉదయం, సాయంత్రం నిర్వహించితే వ్యవసాయ కూలీల సమయం వృధా కాదు. వ్యవసాయపనులకు కూడా ఎలాంటి ఇబ్బందిఉండదు. మధ్యాహ్నం ఎన్నికల ప్రచారాలు నిర్వహించడం వలన వ్యవసాయ పనులకు కొరత ఏర్పడుతుంది. కూలీలు దొరకడం లేదు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## భగ్గుమంటున్న ఉల్లిధరలు

ఉల్లి కన్నీళ్లు పెట్టిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉల్లి ధర అమాంతం పెరుగుతూ ఉంది. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పెరిగిన ఉల్లి ధరలకు జనం గగ్గోలు పెడుతున్నారు. ఉల్లిపంట దిగుబడి లేకపోవడంపక్కరాష్ట్రాల నుండి రాకపోవడంవల్ల ఇక్కడ వ్యాపారస్తులు అమాంతం ధరలు పెంచేశారు. మొన్నటి దాకా కిలోకి 40 రూపాయల ధర ఉన్న ఉల్లి నేడు అమాంతం 80 రూపాయలవరకు పెరిగింది. రాబోయే రోజుల్లో 150రూపాయల వరకుకూడాపెరుగుతుందనిఅంటున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన ఉల్లిధరలు తగ్గించే విధంగా ప్రయత్నాలు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## మార్గదర్శకాలు అమలు చేయాలి

నేరాలు చేసి కారాగారాల్లో కొన్ని సంవత్సరాల తరబడి శిక్షను అనుభవిస్తూ ఆర్థిక ఇబ్బందులతో జరిమానా చెల్లించలేక, బెయిల్‌కు పూచీకత్తు సమర్పించుకోలేక జైళ్లలో మగ్గిపోతున్నవారు కొన్ని వేలమంది ఉన్నారు.ఇలాంటి వారికి ఆర్థికంగా చేయూతనిచ్చి నిధులను కూడా సిద్ధం చేసి విడుదల చేయడానికి కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాల్లోని జైళ్లలో ఉంటున్న ఖైదీల వివరాలు తెలియచేయాలనీ అధికారులకు ఆదేశాలను జారీ చేసింది. దీని కోసంఅన్ని జిల్లాస్థాయిల్లో సాధికార కమిటీలను త్వరగా ఏర్పాటుచేసి అర్హులైన ఖైదీలను గుర్తించి వారి వివరాలను సిద్ధం చేసి పంపించమని కోరింది. కావునా కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఆదేశాలను దేశంలోని అన్నిరాష్ట్రాల్లోని జైళ్లశాఖ అధికారుల వీలైనంత తొందరగా జాబితాను రూపొందించి ఇందుకు సంబంధించినమార్గదర్శకాలను పాటించి ఖైదీలవిడుదలకు సహకరించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## క్రీడా మైదానాల ఏర్పాటు

విద్యార్థుల్లో మానసికఒత్తిడిని తగ్గించివారిలో ఏకాగ్రత, చొరవ, ఆత్మవిశ్వాసం,పోటీతత్వం పెంపొందించడానికిపాఠశాలల్లో ఆటవిడుపు దోహదపడాలి. కానీదేశంలో ప్రస్తుతమున్న విద్యావ్యవస్థల్లోఇటువంటి సదుపాయాలు క్రమంగా కనుమరగవుతూ వస్తున్నాయి.మనదేశంలో 62శాతం ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలులేవు. అలాగే 52 శాతానికి పైగా ప్రైవేట్ స్కూళ్లలోను ఇదే దుస్థితి నెలకొంది. ఆటపాటలతో కూడిన చదువులు ప్రగతికి మెట్లుగా బాసిస్తాయి. కావునా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలాలను ఏర్పాటు చేసి అవసరమైన క్రీడా పరికరాలను అందచేయాలి. అప్పుడు విద్యార్థులందరూ చదువుతో పాటుగా క్రీడల్లో రాణిస్తారు.

-చింతల ప్రశాంత్, జనగామ జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

06-11Pg5exHMNWJQE:Layout 1 1/1/02 5:54 AM Page 1



# దాడులు ఆపితే హమాస్ రెచ్చిపోవచ్చు!

## అమెరికా విదేశాంగమంత్రి బ్లింకెన్ వ్యాఖ్య



**అమ్మాన్, నవంబరు 5:** గాజాలో ఇజ్రాయెల్ దాడులపై అరబ్ దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తే హమాస్ మరింత శక్తిని కూడగట్టుకుని దాడులకు పాల్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న వైమానిక దాడుల్లో సామాన్య పౌరుల మరణాలు పెరిగిపోతున్నాయని అరబ్ దేశాలు తెలిపాయి. వెంటనే ఇరువైపులా దాడులను విరమించుకోవాలని పిలుపునిచ్చాయి. అమెరికా విదేశాంగ మంత్రి అంటోని బ్లింకెన్‌తో భేటీ సందర్భంగా శనివారం వారు తమ ఆందోళనలను ఆయన ముందుంచారు. అయితే, కాల్పుల విరమణ వల్ల హమాస్‌కు పైచేయి లభిస్తుందని బ్లింకెన్ వివరించారు. వారు తిరిగి శక్తిని కూడగట్టుకుని మరింత తీవ్రమైన దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో ఈజిప్టు, జోర్డాన్, సౌదీ అరేబియా, ఖతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దౌత్యవేత్తలతో పాటు పాలస్తీనా అథారిటీ అధికారితో బ్లింకెన్ చర్చలు జరిపారు.

ఆత్మరక్షణ కోసమే గాజాలో దాడులు చేస్తున్నట్లుగా చెబుతున్న ఇజ్రాయెల్ వాదనను అంగీకరించలేమని ఈజిప్టు ప్రతినిధి అన్నారు. గాజాలోని పాలస్తీనా వాసులకు సామూహిక శిక్ష విధిస్తున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. దీన్ని చట్టబద్ధ ఆత్మరక్షణగా పేర్కొనలేమని తెలిపారు. అయితే, బ్లింకెన్ మాత్రం తన వాదనను బలంగా వినిపించారు. గత నెల 7న హమాస్ జరిపిన హేయమైన దాడికి ఆత్మరక్షణగా ఇజ్రాయెల్ చేపడుతున్న చర్యలు వారి హక్కు అని పునరుద్ఘాటించారు. కాల్పుల విరమణ వల్ల వారి హక్కుకు భంగం కలిగించడమే అవుతుందని అరబ్ దేశాల దౌత్యవేత్తల సమక్షంలో బ్లింకెన్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ఆత్మరక్షణ హక్కుపై తమ మద్దతులో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. అయితే, మానవతా సాయం దృష్ట్యా ఇజ్రాయెల్ సైనిక చర్యలను తాత్కాలికంగా నిలిపివేయాలనే ప్రతిపాదనపై మాత్రం తాము సానుకూలంగా ఉన్నామన్నారు. తద్వారా గాజాలోకి పౌరులకు అవసరమైన సామగ్రి చేరేందుకు, విదేశీయులు ఈజిప్టుకి వచ్చేందుకు అవకాశం లభిస్తుందని ఆకాక్షించారు.

ఇజ్రాయెల్ మాత్రం దాడుల తాత్కాలిక నిలిపివేతకు కూడా సుముఖంగా లేనట్లు స్పష్టమవుతోంది. ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఈ విషయాన్ని శుక్రవారం స్పష్టం చేశారు. బందీలుగా చేసుకున్న తమ పౌరులను హమాస్ విడిచిపెట్టే వరకు దాడులను ఆపేది లేదని తేల్చి చెప్పారు. గాజాలో సామాన్యుల మరణాల పట్ల ప్రపంచ వ్యాప్తంగా ఓ వర్గం నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో దాడుల తాత్కాలిక నిలిపివేత వల్ల దీన్ని కొంతవరకు చల్లార్చే అవకాశం ఉందని అమెరికా భావిస్తున్నట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. అదే సమయంలో హమాస్ శక్తిని కూడగట్టుకునే ప్రమాదమూ ఉందన్న ఆందోళన వ్యక్తమవుతున్నాయని స్పష్టం చేశారు.



# నేపాల్‌లో మరోసారి భూకంపం

## అయోధ్యలోనూ కంపించిన భూమి

**కఠ్మాండు, నవంబరు 5:** హిమాలయ దేశం నేపాల్‌లో వరుస భూకంపాలతో వణికిపోతున్నది. ఆదివారం తెల్లవారు ఝామున మరోసారి భూప్రకంపనలు వచ్చాయి. ఉదయం 4.38 గంటలకు రాజధాని కఠ్మాండులో భూమి కంపించింది. దీని తీవ్రత 3.6గా నమోదయిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని వెల్లడించింది. కఠ్మాండుకు 169 కిలోమీటర్ల దూరంలో భూకంపకేంద్రం ఉందనిపేర్కొంది. అంతకు ముందు భారత్‌లోని అయోధ్యలో కూడా భూమి కంపించింది. ఆదివారం వేకువజామున 1.07 గంటలకు భూకంపం వచ్చింది. దీని తీవ్రత 3.6గా నమోదయిందని ఎన్‌సిఎస్ తెలిపింది.



### ఆదాచేసిన సొమ్ముతో

# గరీబ్ కల్యాణ్ అన్నయోజన

## - ప్రధాని మోడీ

**భోపాల్, నవంబరు 5:** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇద్దరు తమకుమారులకు ప్రాధాన్యం కల్పించేందుకు పార్టీలో ఆధిపత్యం కోసం ఒకరితో ఒకరు పోటీపడుతున్నారని ప్రధాని మోడీ విమర్శించారు. స్కామ్‌లు చేయకుండా ఆదా చేసిన నగదుతోనే గరీబ్ కల్యాణ్ అన్న యోజన అమలు చేస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సుమారు ఆరు దశాబ్దాలపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గిరిజనుల అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాకే గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటయిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్‌లోని సివ్‌ని జిల్లాలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలనలో లక్షల కోట్ల రూపాయల స్కామ్‌లు జరిగాయి. కానీ బిజెపి అధికారంలోకి వచ్చాక అలాంటివి జరగలేదు. అలా ఆదా చేసిన నగదుతోనే భారత్‌లోని 80 కోట్ల మంది పేదలకు ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత రేషన్ అందిస్తున్నాం. నేను పేద కుటుంబం నుంచి వచ్చాను. కరోనా సమయంలో అన్ని మూతపడితే పేదవారు తమ పిల్లలకు ఆహారం ఎలా పెడతారని ఆలోచించా. వారి కోసం ఉచిత రేషన్ అందించాలని నిర్ణయించి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన ప్రారంభించాం. దీని ద్వారా ఎంతోమంది తల్లిదండ్రులు వారి పిల్లలకు ఆహారం అందివ్వగలుగుతున్నారు. దీన్ని మరో ఐదేళ్లపాటు కొనసాగిస్తాం అని ప్రధాని తెలిపారు.

# గాజాపై అణుబాంబు ప్రయోగించం

## మంత్రి వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు



**ఇజ్రాయెల్, నవంబరు 5:** గాజాపై కొనసాగుతున్న యుద్ధంలో అణుబాంబును వదలడం తమ వద్ద ఉన్న అవకాశాల్లో ఒకటని ఇజ్రాయెల్ మంత్రి చేసిన వ్యాఖ్యలను ప్రధాని నెతన్యాహు తోసిపుచ్చారు. గాజాపై ప్రతిదాడులు చేస్తోన్న ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అయినప్పటికీ హమాస్ ఉగ్రవాదులను అంతంచేసే వరకు తమ పోరు కొనసాగుతుందని ఇజ్రాయెల్ స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ మంత్రి తాజా చేసిన వ్యాఖ్యలు మరింత కలవరపెట్టాయి. గాజాపై కొనసాగుతోన్న యుద్ధంలో అణుబాంబును ప్రయోగించడం కూడా తమవద్ద ఉన్న అవకాశాల్లో ఒకటని పేర్కొనడం చర్చనీయాంశమైంది. అయితే, దీనిపై ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తక్షణమే స్పందిస్తూ.. మంత్రి చెప్పిన మాటలు వాస్తవదూరమన్నారు. అంతర్జాతీయ చట్టాలకు లోబడి వ్యవహరిస్తున్నామన్నారు.

'గాజాపై జరుగుతోన్న యుద్ధంలో అణ్వాయుధాన్ని వినియోగించడం కూడా మా వద్ద ఉన్న ఒక ఆప్షన్. అక్కడ సామాన్యులు ఎవరూ లేరు. గాజాకు మానవతా సాయం అందించడం ఓ వైఫల్యమే అవుతుంది' అని స్థానిక రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇజ్రాయెల్ మంత్రి అమిచాయ్ ఎలియాహు పేర్కొన్నారు. అయితే మంత్రి వ్యాఖ్యలపై ప్రధాని నెతన్యాహు తక్షణమే స్పందించారు. ఎలియాహు వ్యాఖ్యలు వాస్తవ దూరమన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఇజ్రాయెల్, ఐడిఎఫ్‌లు నడుచుకుంటున్నాయన్నారు. విజయం సాధించే వరకు గాజాపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రిని ప్రభుత్వ సమావేశాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించినట్లు సమాచారం.

**2,500 స్థావరాలపై దాడి**

గాజాపై దాడులు ఉధృతం చేసిన ఇజ్రాయెల్ సేనలు అనేక హమాస్ అనుమానాస్పద భవనాలను నేల మట్టంచేస్తోంది. ఈక్రమంలో భూతల దాడులు మొదలుపెట్టనప్పటి నుంచి ఇప్పటివరకు 2,500 స్థావరాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం వెల్లడించింది. హమాస్ ఉగ్రవాదులను తుదముట్టించే వరకు ఈ ముఖాముఖి పోరును కొనసాగిస్తామని, ఉగ్రవాదస్థావాలు, వారి మౌలిక సదుపాయాలను నాశనం చేస్తామని స్పష్టం చేసింది.

# గాజాలో కాల్పుల విరమణ చేపట్టాలి

## కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఇజ్రాయెల్, హమాస్ వార్ నేపథ్యంలో గాజాలో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పిలుపు ఇచ్చారు. గాజాలోని అల్ షిఫా ఆసుపత్రి బయట అంబులెన్స్‌పై ఇజ్రాయెల్ సేనల దాడిని ప్రస్తావిస్తూ ఈ ఘటన భయానకమని, సిగ్గుచేటని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. 5,000 మంది చిన్నారులు సహా 10,000 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది మంది తమ కుటుంబాలతో సంబంధాలు కోల్పోయారని, ఆసుపత్రులు, అంబులెన్స్‌లపైనా బాంబుల వర్షం కురిపించారని ట్విటర్ వేదికగా ఆమె రాసుకొచ్చారు. శరణార్థ శిబిరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు సాగిస్తున్నారని, పాలస్తీనా మారణ హోమానికి స్వేచ్ఛా ప్రపంచానికి ప్రతినిధులమని చెప్పుకునే నేతలు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ పాటించేలా అంతర్జాతీయ సమాజం పూనుకోవాలని ప్రియాంక గాంధీ పిలుపు



ఇచ్చారు. కాగా గాజా సిటీలోని అల్ షిఫా ఆసుపత్రి వెలుపల అంబులెన్స్‌పై దాడికి తామే బాధ్యత వహిస్తామని ఇజ్రాయెల్ పేర్కొంది. ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించగా, పలువురికి గాయాలయ్యాయి. హమాస్ ఈ అంబులెన్స్‌ను ఉపయోగించడం వలనే తాము దాన్ని టార్గెట్ చేశామని ఐడిఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొంది.

# క్రిమియాలోని షిప్‌యార్డ్‌పై ఉక్రెయిన్ దాడి



## అత్యాధునిక నౌక ధ్వంసం

**మాస్కో, నవంబరు 5:** ఉక్రెయిన్‌పై చేస్తున్న యుద్ధంలో రష్యాకు మరో భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. మాస్కో కొన్ని నెలల క్రితమే నౌకాదళంలోకి ప్రవేశపెట్టిన అత్యాధునిక యుద్ధనౌకపై ఉక్రెయిన్ క్షిపణి దాడి చేసింది. రష్యా ఆధీనంలోని క్రిమియాలోని కెర్చ్ పోర్ట్ సిటీపై ఉక్రెయిన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఒక్కసారిగా 15 క్షిపణులను ప్రయోగించింది. వీటిల్లో 13 క్షిపణులను రష్యా కూల్చేయగా మిగిలినవి లక్ష్యాలను ఛేదించాయి. దీంతో రష్యాకు చెందిన ఓ అత్యాధునిక నౌక ధ్వంసమైనట్లు సమాచారం. ఈ నౌకలో కిల్బిర్ క్షిపణులు ఉన్నట్లు ఉక్రెయిన్ వాయుసేన కమాండర్ మైకొలా ఒలెస్చుక్ వెల్లడించారు. దాదాపు 20 నెలలుగా చేస్తున్న యుద్ధంలో రష్యా వందల క్షిపణులను ఉక్రెయిన్‌పైప్రయోగించింది. 'మరో నౌక మాస్కోవా బాట పట్టింది' అని మైకొలా ఒలెస్చుక్ వ్యాఖ్యానించారు. గతేడాది ఏప్రిల్‌లో ఉక్రెయిన్ దళాలు చేసిన క్షిపణి దాడిలో మాస్కోవా అనే భారీ యుద్ధనౌక మునిగిపోయిన విషయం తెలిసిందే.

తాజా దాడిలో రష్యా క్రూజ్ మిసైల్ క్యార్యియర్ అస్కోల్డ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కొన్ని ఉక్రెయిన్ టెలిగ్రామ్ చానల్స్ వెల్లడించాయి. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. ఈ యేడాది సెప్టెంబరులో ఉక్రెయిన్‌కు చెందిన కొన్ని లక్ష్యాలపై అస్కోల్డ్ దాడులు చేసింది. ఈ నౌకపై కిల్బిర్ మిసైల్ సిస్టమ్, పింట్‌సర్ మీడియం రేంజి మిసైల్ వ్యవస్థ, యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ శతఘ్ని వ్యవస్థలను అమర్చారు.




# హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో వీడని ఉత్కంఠ

## దుండగుడితో చర్చలకు యత్నం

**బెర్లిన్, నవంబరు 5:** జర్మనీలోని హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో ఉత్కంఠ పరిస్థితి కొనసాగుతోంది. ఓ దుండగుడు ఆదివారం తెల్లవారుఝామున 2 గంటల సమయంలో కారు సాయంతో విమానాశ్రయంలోకి దూసుకెళ్లాడు. భద్రతా సిబ్బందిని దాటుకుని ఎయిర్‌పోర్టులోకి చొరబడి తుపాకీతో గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఆపై ఇంధనం నింపిన సీసాలకు నిప్పంటించి గాల్లోకి విసిరాడు. ఈ పరిణామంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సిబ్బంది ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత దుండగుడు కారును ఓ విమానం కింద పార్క్ చేశాడు. ఈ ఘటన జరిగిన సుమారు 12 గంటలు గడుస్తున్నా అతడితో చర్చలు జరిపేందుకు ఇంకా హాంబర్గ్ పోలీసులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాశ్రయంలోకి ప్రవేశించడం పోలీసులకు సాధ్యం కాలేదు. కుటుంబ వివాదం కారణంగానే దుండగుడు ఇలా ప్రవర్తించినట్లు తెలిసింది. తన కుమార్తెను అపహరించుకుపోయాడంటూ అతడి భార్య పోలీసులకు ఫోన్ చేసి చెప్పింది. ఆమె బాలికతో కలిసి స్టేజ్‌లో ఉండగా బెక్సెహుడ్ నుంచి వచ్చిన నిందితుడు చిన్నారిని బలవంతంగా లాక్కునిపోయాడని జర్మన్ వార్తాసంస్థ పేర్కొంది. దీంతో హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. నిందితుడి వద్ద 4 ఏళ్ల వయసున్న కుమార్తె కూడా ఉండటంతో పోలీసు అధికారులు దూకుడు ప్రదర్శించలేకపోతున్నారు.

చర్చలద్వారా అతడి చెరలో ఉన్న బాలికను విడిపించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం మానసిక నిపుణుల సాయం కూడా తీసుకుంటున్నారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం, ఇతర విమానాలను అధికారులు అక్కడి నుంచి తరలించారు. టెర్మినల్ నుంచి ప్రయాణికులను పూర్తిగా ఖాళీ చేయించారు. ఈ పరిణామంతో సుమారు 3 వేల మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. 60 విమానాల రాకపోకలను ముందు జాగ్రత్తగా రద్దు చేశారు.

## కర్ణాటకలో ప్రభుత్వ అధికారి

# దారుణ హత్య

**బెంగళూరు, నవంబరు 5:** కర్ణాటక రాజధాని బెంగళూరులో దారుణం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఓ ప్రభుత్వ అధికారిణిని ఆమె ఇంట్లోనే హత్య చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రతిమ అనే 37 యేళ్ల మహిళ బెంగ ళూరులో మైన్స్ అండ్ ఎర్త్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తు న్నారు. ఇక ప్రతిమ బెంగళూరులోని సుబ్రమ్మణ్య పూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఉన్న దొడ్డకలసంద్ర లోని గోకుల అపార్ట్‌మెంట్‌లో ఒక్కరే నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలోనే రోజు లాగే ఆఫీసుకు వెళ్లిన ప్రతిమ శనివారం రాత్రి8గంటలకు ఇంటికివచ్చింది. ప్రతిమను కారులో ఆఫీస్ నుంచి ఇంటికి తీసుకువచ్చిన డ్రైవర్ ఇంటి వద్ద దింపేసి వెళ్లి పోయాడు. ఆ తర్వాత ఇంట్లోకి వెళ్లిన ప్రతిమ ఇక బయటికి రాలేదు. అయితే అర్ధరాత్రి వేల గుర్తుతెలి యని వ్యక్తులు ప్రతిమ ఇంట్లోకి ప్రవేశించి ఆమెను హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే ఉదయం అయినా ఆమె ఇంట్లో నుంచి బయటికి రాలేదు. ఈ క్రమంలోనే ప్రతిమ సోదరుడు ఆమెకు ఫోన్ చేశాడు అయితే ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రతిమ ఫోన్ ఎత్తకపోవడంతో అతడు ప్రతిమ ఇంటికి వెళ్లాడు. అప్పుడే అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇంటికి వెళ్లి ప్రతిమ సోద రుడు చూడగా ఆమె రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉంది. దీంతో ఆమె చనిపోయినట్లు గుర్తిం చారు. ప్రతిమ దారుణ హత్యకు గురి కావడంతో ఆమె సోదరుడు విషయాన్ని పోలీసులకు చేర వేశాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. అయితే సంఘ టనా స్థలంలో వారికిఎలాంటి ఆధారాలు దొరక లేదు. దీంతో ప్రతిమకు బాగా తెలిసినవారే హత్యను చేసిఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# తీవ్రస్థాయిలో ఢిల్లీ వాయు కాలుష్యం

## మెదడుపై దుష్ప్రభావాలుంటాయంటున్న వైద్యులు



**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశ రాజధాని నగరం ఢిల్లీలో కాలుష్య తీవ్రత పెరుగుతోంది. గాలిలో నాణ్యత తగ్గిపోవడంతో అక్కడి ప్రాథమిక పాఠశాలలకు ఈ నెల 10 వరకు సెలవులు పొడిగిస్తూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో వాయు కాలుష్యం వల్ల దుష్ప్రభావాలపై వైద్యులు ఆందోళనవ్యక్తంచేస్తున్నారు. గాలి కాలుష్య ప్రభావం కేవలం ఊపిరితిత్తులపైనే కాకుండా శరీరంలోని ఇతర ముఖ్య అవయవాలపైనా చూపుతుందని చెబుతున్నారు. వయస్సులో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి గుండె, మెదడు ఇతర అవయవాల పనితీరుపై ప్రభావం చూపిస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఢిల్లీ నగరవాసుల్లో తలనొప్పి, ఆందోళన, చిరాకు, గందరగోళం తదితర కేసులు అకస్మాత్తుగా పెరిగాయని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణుల్లో ఈ సమస్యలు పెరుగుతున్నట్లు సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి పల్మనరీ మెడిసిన్ విభాగాధిపతి తెలిపారు. గాలిలో నైట్రోజన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్ స్థాయిలు పెరగడంతో అవి నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు.

నార్త్ కరోలినాలో పాఠశాలకు వెళ్లే చిన్నారుల్లో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం గాలిలో నాణ్యత సూచీ పిల్లల గణిత సామర్థ్యాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని తేలినట్లు ఆయన వెల్లడించారు. అందువల్ల ఈ విషపూరిత గాలికి దూరంగా ఉండటమే ఏకైక మార్గమని సూచించారు. మరీ ముఖ్యంగా ఇలాంటి పరిస్థితుల నుంచి చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆస్తమా, శ్వాస, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ఇళ్లలోనే ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఢిల్లీ వాయు కాలుష్య పరిస్థితిపై ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా స్పందించారు. వాయు కాలుష్యం బ్రెయిన్ స్ట్రోక్, డెమెన్షియా వంటి మానసిక సంబంధమైన ముప్పును పెంచుతుందని పలు అధ్యయనాలు పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. మనుషుల్లో ముఖ్యమైన అవయవాల పనితీరును దెబ్బతీసే ఈ ప్రమాదకర కాలుష్య స్థాయిలను తగ్గించేందుకు అవసరమైన చర్యలను తక్షణమే తీసుకోవాలన్నారు. ప్రతి శీతాకాలంలో వాయు నాణ్యత క్షీణిస్తోందని, దీనిపై పెద్ద ఎత్తు న చర్చలు జరుగుతున్నా నిర్దిష్టమైన చర్యలు ఉండటంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 50 శాతం కన్నా ఎక్కువ రోజుల్లో గాలి నాణ్యత ఆమోదయోగ్యం కాని రేంజ్‌లో కొనసాగుతోందని గణాంకాలు పేర్కొంటున్నాయన్నారు. తద్వారా ప్రజలు హానికరమైన వాయువుల ప్రభావానికి గురవుతారని ఆందోళన వ్యక్తంచేశారు.

ఇది శీతాకాలంలో మరింత తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడం కష్టంగా మారడం, గొంతులో ఇన్ఫెక్షన్, ఛాతీ బిగువుగా మయారడం, ఆందోళన, గందరగోళం, చిరాకు పెరగడం వంటి సమస్యలతో బాధపడుతున్నారన్నారు. వాయు కాలుష్యం చాలా పెద్ద సంక్షోభమని, దీన్ని తక్షణమే తగ్గించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

## నిజ్జర్ హత్య దర్యాప్తును

# తారుమారు చేస్తున్నారు

### భారత రాయబారి ఆరోపణ!

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఖలిస్థాన్ ఉగ్రవాది హార్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసును ఉద్దేశపూర్వకంగానే ఓ కెనడా సీనియర్ అధికారి దెబ్బతీశాడని అక్కడి భారత హైకమిషనర్ సంజీవ్ వర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన ది గ్లోబ్ అండ్ మెయిన్ అనే పత్రికతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యలో భారత్ ఏజెంట్ల హస్తం ఉందన్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలను బలపరిచే ఆధారాలుంటే సమర్పించాలని వర్మ డిమాండ్ చేశారు.

ఈ కేసు దర్యాప్తులో వారికి భారత్ సహకరించడానికి అవసరమైన ఆధారాలను మాత్రం ఇప్పటి వరకు సమర్పించలేదన్నారు. ఆధారాలు ఎక్కడున్నాయి? దర్యాప్తులో ఏమి తేలింది. నేను ఒక అడుగు ముందుకేసి చెబుతున్నాను. కేసు దర్యాప్తుమొత్తాన్ని తారుమారుచేశారు. ఈ హత్యలో భారత్ ఆ దేశ ఏజెంట్లు ఉన్నట్లు చెప్పాలని కెనడాలోని అత్యున్నత స్థాయి అధికారుల నుంచి సూచనలు జారీ అయ్యాయి అని వర్మ వివరించారు. తనకు, సహచర దౌత్యవేత్తలకు కెనడాలో పొంచి ఉన్న ముప్పును కూడా ఆయన వివరించారు. నా భద్రత విషయంలో ఆందోళనగా ఉన్నాను అని వ్యాఖ్యానించారు. నిజ్జర్ హత్యకేసుకు సంబంధించి భారత దౌత్యవేత్తల సంభాషణలను ఎలాసేకరించారో చూపమనండి. స్వరాన్ని అనుకరించి మాట్లాడిన మాటలు కాదని నిరూపించండి అని వర్మ డిమండ్ చేశారు.



# చంద్రబాబు విషయంలో నిజం గెలిచింది

## పది కిలోమీటర్లు వేదాద్రికి పాదయాత్రచేసి మొక్కు చెల్లించుకున్న టిడిపి జాతీయ కోశాధికారి రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 5, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని, బెయిల్‌పై త్వరగా విడుదలై రావాలని వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారిని కోరుతూ మొక్కుకున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆదివారం మొక్కు చెల్లించుకున్నారు. సైకో జగన్మోహనరెడ్డి వింత చేష్టలకు అంతులేకుండా పోయిందని నేతలు రఘురామ్, రాజగోపాల్ ధ్వజమెత్తారు. గత టిడిపి ప్రభుత్వం ఇసుక ఫ్రీగా ఇసుకపై కూడా తప్పుడు కేసు బనాయించాలని ఈదిక్కుమాలిన ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నిజం గెలిచిందని, రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలంతా కూడా


వేదాద్రికి పాదయాత్ర చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్

ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మండలంలోని వేద్రాద్రి పున్యక్షేత్రం వరకు జరిగిన ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని రాజగోపాల్‌తోపాటు పాదయాత్ర చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయటంపై రాజగోపాల్ ఇంతకు ముందు వేదాద్రి క్షేత్రంలో ప్రత్యేక పూజలుచేసి ఒకరోజు నిద్రచేశారు. చంద్రబాబుకు బెయిల్ వచ్చిన సందర్భంగా ఆదివారం మొక్కు చెల్లిస్తూ పాదయాత్ర చేపట్టారు. అక్రమ కేసులతో అరెస్ట్‌చేసి 52 రోజులపాటు జైలులో ఉంచిన చంద్రబాబును గెలిపిస్తారని, రాష్ట్రంలో నెలకున్న దుష్టపాలన అంతం అవ్వటం, చంద్రబాబు సిఎం కావటం ద్వారా సుపరిపాలన అమలులోకి రావటం తధ్యమని ఈమేరకు శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని కోరుకున్నామని అన్నారు. కాగా ఈకార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకులు దొంతు చిన్న, పట్టణ-మండల పార్టీల అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, చింతల సీతారామయ్య, వడ్లమూడి రాంబాబు, తోట నాగమల్లేశ్వరరావు, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీత, హుస్సేన్, గింజుపల్లి రమేష్, సుధీర్‌బాబు తదితర నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పేదవాడిని అంటున్న జగన్ ఇది నిజమేనా!

## భారతికి 17 కంపెనీలు ఎక్కడ నుంచి వచ్చాయ్: ఆనం వెంకటరమణారెడ్డి

**నెల్లూరు నవంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం:** సీఎం జగన్ అనేకసార్లు మీడియా సమావేశాల్లో నేను చాలా పేదవాడ్ని అని చెప్పుకుంటున్న జగన్ భార్య అయిన వైఎస్ భారతి ఒక్కటి తోడుంటే చాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకటరమణారెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పేదవాడు అని చెప్పే మాటల్లో నిజం లేదని, ఆయన చెప్పే మాటలు పచ్చి అబద్ధాలని, నిత్యం పేదరికంలో ఉండే భగవతీ సన్నిధి ప్రైవేట్ ఎస్టేట్స్, భారతీ సిమెంట్స్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, కార్మలేషియా ప్రైవేట్ లిమిటెడ్, హరీష్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, ఇందిరా టెలివిజన్, ఇన్‌స్పైర్ హోటల్స్, జగతి పబ్లికేషన్స్, కీల్‌వాల్ టెక్నాలజీ, సాందూరు పవర్ సరస్వతి పవర్, వైఎస్సార్ ఫౌండేషన్ లాంటి మొత్తం 17 కంపెనీలు జగన్ భార్య వైఎస్ భారతికి ఎలా వచ్చాయని దానికి జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్‌రెడ్డి సీఎం అయిన తరువాత ఈ కంపెనీలని ఆయన స్థాపించాడని, నేడు అవి వేలకోట్ల టర్నోవర్‌తో వెలుగొందుతున్నాయన్నారు. మరి జగన్ పేదవాడు ఎలా అవుతాడన్నారు. రఘురామ్ సిమెంట్స్‌ని ఒక్క రూపాయి లేకుండా జగన్ కొన్నాడని, పెట్టుబడి లేకుండా బొచ్చ ఎత్తుకుని అడుక్కుంటూ ఈ సిమెంటు కంపెనీ అడుకున్నారన్నారు. ఈ విధంగా అడుక్కుంటే వచ్చిన కంపెనీలు కాదని రాజశేఖర్‌రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. జీ2 కార్పొరేట్ సర్వీసెస్ రూ.67కోట్లు, సుగుణి కన్‌స్ట్రక్షన్స్ రూ.20కోట్లు, ఆల్ఫా విల్లాస్ రూ.73కోట్లు, ఆల్ఫా అవెన్యూస్ రూ.73కోట్లు, గ్రిల్‌క్రిస్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ రూ. 10కోట్లు, 244కోట్లు ఒకే నిమ్మగడ్డ ప్రసాద్ పెట్లాడని, ఇండియా, దాల్మియా సిమెంట్స్‌ని ఒక్క సిమెంటు బ్యాగుని ఫ్యాక్టరీ లేకుండా 10 రూ పాయల షేరుని, 110 రూపాయలకి 2008లో అమ్మారని వివరించారు. ఏడాది తిరిగే వయసు... 10రూపాయల షేర్‌ని రూ.1440లకి అమ్మారని ఆయన ఆరోపించారు. 2009లో మొదటగా సిమెంటు బ్యాగు బయటకి వచ్చిందన్నారు. భారతీ సిమెంట్స్ ఎదుగుదల లేదన్నారు. ఆరునెలల్లో తారకిజం అనే ఒక ఫ్రెంచ్ కంపెనీ, భారతీ సిమెంట్స్ సంబంధించిన ఒకొక్క షేర్‌ని రూ.670కి కొనిందన్నారు. 2వేల 706 కోట్లకి అమ్మాడని, జగన్ తెలివిని కొనియాడారు. భారతీకి భారతీ సిమెంట్స్‌లో జీతం అక్షరాల రూ.3కోట్ల 90లక్షల జీతమని, అలవెన్స్ ప్రతి ఏడాది రూ.1కోటి అని, రూ.3కోట్ల 90లక్షల జీతమన్నారు. జగన్ నువ్వు పేదవాడివని చెపితే మేము వినాలని ఆయన పేదవాడు మేము పెత్తందారులాని ప్రశ్నించారు. ఫ్రెంచ్ కంపెనీకి 51శాతం వాటాని వాటా ఎక్కువ ఉన్నవాడికి వేతనం ఎక్కువ ఉంటుందని, ఫ్రెంచ్ వాడికి కీత్రోకొాలాకి రూ.33లక్షల జీతమని పేర్కొన్నారు. ఇది చరిత్రలో ఒక విచిత్రమన్నారు. ఎలక్షన్ అఫిడవిట్‌లో నాకు ఏమిలేదని, భారతీ సిమెంట్స్‌ల్లో 6లక్షల 35వేల షేర్లు ఉన్నాయని ప్రస్తుత డిక్లరేషన్‌లో చూపారన్నారు. భారతీ సిమెంట్సులో రూ.2కోట్ల 38లక్షల 6వేల షేర్లు ఉన్నాయని వెంకటరమణారెడ్డి రుజువుల పత్రాలను చూపించారు. సిలికాన్ బిల్డర్స్ రూ.కోటి 50లక్షల షేర్లు వైఎస్ భారతీ అని అన్నారు. ఇన్ని షేర్లు పెట్టుకుని ఎన్నికలో అఫిడవిట్‌లో సొంత ఇల్లు, కారు లేదని చెప్పడం ఇది ముమ్మాటికీ 420 మాటలే చెపుతున్నాడన్నారు. భార్యభర్తలిద్దరికి రూ.4వేల కోట్లు విలువచేసే షేర్లు ఉన్నాయంటే మీరు పేదవాళ్ళు మేము పెత్తదార్లు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రజల ఇందంతా మీరు పన్నులరూపంలో కడుతున్న ధనమేనని, దానిని జగన్,ఆయన భార్య దోచుకుంటూ మిమ్మల్ని ఇంకా పేదలను చేస్తున్నాడని, ఇది గుర్తుంచుకుని రానున్న ఎన్నికల్లో జగన్ గద్దెనుంచి దించకపోతే ఇక కనీసం నిత్యావసరసరుకులు కొనే పరిస్థితిని మనం కోల్పోవస్తుందన్నారు. ఏది ఏమైనా సార్వత్రికఎన్నికల్లో టీడీపీని గెలిపించి, చంద్రబాబుని సీఎం చేసుకుంటేనే రాష్ట్రం అప్పుల నుంచి బయట పడగలదన్నారు. జగన్ చేస్తున్న దోపిడీలకు చరమగీతం పాడాలంటే ఓట్లతో తగిన బుద్ధిచెప్పాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.


ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న ఆనం వెంకటరమణారెడ్డి

# పురందేశ్వరిది వెన్నుపోటు రాజకీయం: విజయసాయి

**విశాఖసిటీ నవంబర్ 5, ప్రభాతవార్త:** బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిది కుటుంబ రాజకీయమా, కులరాజకీయమా, కుటిల రాజకీయమా లేదా బిజేపీని వెన్నుపోటు పొడిచే రాజకీయమా అర్థం కాక తెలుగురాష్ట్రాల ప్రజలు తలలు పట్టుకుంటున్నారని రాజ్యసభసభ్యులు , వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా శనివారం ఆయన ఈ అంశంపై తనదైన శైలిలో ఘాటుగా స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పురందేశ్వరి మరిది చంద్రబాబుపార్టీ(టీడీపీ) మద్దతు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేక అక్కడి నాయకుడు తన పదవికి రాజీనామా చేశాడని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి నేరుగా మద్దతు పలుకుతున్న టీడీపీకిఏపీలో పురందేశ్వరి బహిరంగంగా మదతుపలుకుతున్న విధానాన్ని ఏమనాలని ప్రశ్నించారు.

**సమగ్ర కులగణనతోనే సరైన న్యాయం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమగ్ర కులగణనకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో మంత్రిమండలి ఆమోదించడం అణగారిన వర్గాల అభ్యున్నతికి బాటలు వేస్తుందని సీఎం జగన్ తీసుకున్న చారిత్రాత్మిక నిర్ణయంతో అణగారిన వర్గాలన్నింటికి సరైన రీతిలో సమాన న్యాయం జరుగుతుందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ నెల 20 తరువాత రాష్ట్రంలో కులగణన ప్రక్రియ ప్రారంభం అవుతుందని ,కలెక్టర్ల ఆధ్వర్యంలో ఆయా సామాజిక వర్గాల నుంచి అభిప్రాయసేకరణ జరుగుతుందని అన్నారు. పురందేశ్వరి పదవుల కోసం బీజేపీలోచేరి ఆ పార్టీని టిడీపీకి తాకట్టు పెట్టడానికి పనిచేస్తున్నారే కానీ ఆమెకు తన పార్టీపై ప్రేమ , అభిమానం లేవు మొదటి టీడీపీ,తర్వాత ఎన్టీఆర్‌టీడీపీ , తర్వాత బీజేపీ, మళ్లీ కాంగ్రెస్ ..మళ్లీ బిజేపీ...ఇలా వరుసగా నాలుగుసార్లు పార్టీలు మారిన చరిత్ర పురందేశ్వరిదని ఆయన ఎద్దేవా చేసారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో నేడు టిడిపి బృందం పర్యటన

## కూడేరు, రొద్దం, మడకశిర ప్రాంతాల్లో పర్యటన

## దెబ్బతిన్న పంటల పరిశీలన

**అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో:** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి టీడీపీ వ్యవసాయ కమిటీ సోమవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తదితరులు బృందంలో ఉంటారన్నారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో కూడేరు మండలం ఇప్పేరు సమీపంలో దెబ్బతిన్న వేరుశనగ, ఉలవ పంటలను ఉదయం 10:30 గంటలకు పరిశీలిస్తారన్నారు. అక్కడే రైతులతో మాట్లాడతారన్నారు. అనంతరం మధ్యాహ్నం 3గంటలకు పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం చోలేమర్రి సమీపంలో వేరుశెనగ పంటను పరిశీలిస్తారన్నారు. అక్కడి నుంచి మడకశిర మండలం కడిగానిపల్లి వద్దకు చేరుకుని, దెబ్బతిన్న పొలాలను సందర్శిస్తారన్నారు. అక్కడే వలస వెళ్లి వ్యవసాయ కూలీల కుటుంబ సభ్యులతో మాట్లాడతారని కాలవ వివరించారు.

ఉమ్మడి జిల్లాలో వేరుశనగ రైతులు వరుస పంట నష్టాలతో తీవ్రమైన ఆర్థిక ఇ బ్బందులకు గురవుతున్నారని కాలవ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం రైతు పంటలు పెట్టడం, వర్షాలు లేక ఎండిపోవడం పరిపాటిగా మారిందన్నారు. వర్షాలు సక్రమంగా కురవక పంట పెట్టుబడుల రూపంలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 1500 కోట్ల మేర రైతు లు నష్టపోయారన్నారు. గతంలో ఉమ్మడి అనం తపురం జిల్లాలో సుమారు 10 లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగయ్యేదన్నారు.

విభజిత అనంత పురం జిల్లాలో వేరుశనగ సాధారణ విస్తీర్ణం 5.77 లక్షల ఎకరాలైతే ఈ ఏడాది ఖరీఫ్‌లో 3.05 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట సాగయిందన్నారు. సత్యసాయి జిల్లాలో సగం విస్తీర్ణంలోనే పంటలను సాగు చేశారన్నారు. ప్రతి సంవత్సరం వేరుశనగ విస్తీర్ణం తగ్గుతూ వస్తోందన్నారు. ప్రభుత్వ సహాయం లేక రైతులు పంటను పండించలేమని ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు భరోసా కల్పించడానికి వైసీపీ ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు కనీస శ్రద్ధ చూపడం లేదన్నారు. పాలకుల్లో చిత్తశుద్ధి, రైతుల పట్ల శ్రద్ధ లేకపోవడం వల్ల ప్రభుత్వ యం త్రాంగం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోం దన్నారు. సిఎం జగన్ వేరుశనగ రైతులను ఆదుకుంటానని ఎందుకు హామీ ఇవ్వడం లేదని కాలవ ప్రశ్నించారు. 2018లో ఖరీఫ్‌లో పంటలు నష్టపోతే ఇంత వరకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించలేదన్నారు. ప్రతి ఏటా పంట నష్టాలతో ఆర్థికంగా చితికిపోతుంటే, వైసీపీ ఎమ్మెల్యేలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కాలవ విమర్శిం చారు. కనీసం ఎండిపోయిన వేరుశనగ పంటను కూడా ప్రజాప్రతినిధులు పరిశీలించకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు.

అందువల్లే క్షేత్రస్థాయిలో పరిస్థితి తీవ్రతను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తెలుగుదేశం పార్టీ ఈ పర్యటనలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.


కూడేరు మండలంలో దెబ్బతిన్న వేరుశనగ పంటను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

# పంట నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వమే ఆదుకోవాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఓబులేసు

**అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో :** ఆరుగాలం శ్రమించి సాగు చేసిన వేరుశనగ పంట, కంది, ఆముదం, మొక్కజొన్న, అరటి, చీనీ తదితర పంటలు ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అలాంటి వారిని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓ బులేసు, ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, వైసీపీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం కూడేరు ప్రాంతంలో రైతులు సాగు చేసిన వేరుశనగ, ఆముదం, అరటి పంటలు వేసిన రైతులతో జిల్లా సిపిఐ నాయకులతో కలసి మాట్లాడారు. అంతకు మ ఉందు ఆయా పంటలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో నష్టాల పాలైన పంటల వివరాలను పూర్తిగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, రాష్ట్రము మొత్తం కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలను 200 నుంచి 600 రూపాయలకు పెంచాలని, కరువు సహాయక చర్యలు చేపట్టేంత వరకు ఉచితంగా బియ్యాన్ని నిత్యవసర సరుకులు అందించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, రైతు సంఘం వర్కింగ్, ప్రెసిడెంట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంలో సగానికిపైగా పూర్తైన డబ్లింగ్

## విద్యుద్దీకరణ పనులు

## అందుబాటులో గుంటూరు జెబికె మధ్య 178.7 కిలోమీటర్ల రైలు మార్గం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 5 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో మునుమాక-నర్సరావుపేట-సాతలూరుల మధ్య రైల్వే నిర్మాణాల విభాగం తాజాగా నిర్మించిన 18.7 కిలోమీటర్ల డబుల్ లైన్, విద్యుత్ రైలు మార్గాన్ని రైళ్ల నిర్వహణ నిమిత్తం అందుబాటులో తెచ్చినట్లు జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. పల్నాడు ప్రాంతంలో ప్రస్తుతం మునుమాక- నర్సరావుపేట-సాతలూరుల మధ్య పూర్తి చేసిన డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాన్ని ఈ నెల 03న, కేంద్ర పౌర విమానయ మంత్రిత్వ శాఖకు చెందిన, సదరు సర్కిల్ రైల్వే భద్రతా కమిషనర్ ఎఎం చౌదరి విస్తృత తనిఖీలు నిర్వహించిన పిదప కొత్తగా నిర్మించిన ఈ మార్గంలో రైళ్ల రాకపోకలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో గుంటూరు-జగ్గంబొట్ల కృష్ణాపురం (జెబికె)ల మ ధ్య 178.7 కిలోమీటర్ల మేర డబ్లింగ్, విద్యుదీకరణ ప్రయాణికుల సేవలకు అందుబాటులోకి వచ్చింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 401 కిలోమీటర్ల గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో డబ్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్టులను చేపట్టేందుకు వేరువేరుగా నిధులను రైల్వే శాఖ మంజూరు చేసింది. కేవలం ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి డబ్లింగ్ పనుల నిర్వహణ నిమిత్తం రూ.3,887 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రైల్వే శాఖ మంజూరు చేసింది. దీంతో నల్లపాడు-సాతలూరుల మధ్య 32 కిలోమీటర్లు, మునుమాక-జగ్గంబోట్ల కృష్ణాపురంల మధ్య 122 కి.మీలు బేతంచెర్ల-మల్కాపురంల మధ్య 23 కి.మీలు, ద్రోణాచలం-గుంతకల్లు మధ్య 68.6 కిలోమీటర్లు కలిపి మొత్తం 245కుపైగా కిలోమీటర్లు, వెరసి మొత్తం 264.3 కిలోమీటర్లను గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో డబుల్ లైన్, విద్యుత్ రైలు మార్గాలను పూర్తి చేయడంతో సగానికిపైగా డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయి. ఈ మార్గంలోని వివిధ సెక్షన్లలో మిగిలిన 136.6 కిలోమీటర్ల రైలు మార్గానికి సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు.

# క్రిస్టియన్ మైనార్టీలు,దళితుల హక్కుల గురించి మాట్లాడే అర్హత నారా లోకేష్‌కి ఎక్కడిది?

## ఎన్‌సిసి జాతీయ అధ్యక్షుడు శ్యామ్‌పాల్ కొలకలూరి

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేతగా ఒక మాట,అధికారంలో ఉన్న ఒక మాట మాట్లాడిన తెలుగుదేశం నేతలకు క్రిస్టియన్ ,మైనార్టీలు,దళితుల హక్కుల గురించి మాట్లాడే అర్హత లేదని జాతీయ క్రైస్తవ మండలి(ఎన్‌సిసి) వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామ్‌పాల్ కొలకలూరి,రాష్ట్ర అధ్యక్షుడు బొక్కా జార్జిముల్లర్ ఆరోపించారు.ఆదివారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు.దళిత మైనార్టీ వర్గాల నడుమ విభేదాలు సృష్టించేందుకు టీడీపీ ప్రయత్నిస్తున్నారన్నారు.కంచికచర్ల దళిత మైనార్టీ యువకుని పట్ల జరిగిన దాడి కేసులో ప్రభుత్వం ఎంతగానే స్పందించిందన్నారు. కాకినాడలో ఏ ప్రార్ధనాలయ స్ధలాన్ని కబ్జా చేయడానికి కుయుక్తులు పన్నిన వ్యక్తిని టీడీపీ నాయకత్వం ఇప్పుడు తన పార్టీలో చేర్చుకుందన్నారు.రాత్రిళ్ళు బైబిల్ చదవనిదే నిద్రపోనన్న చంద్రబాబు క్రైస్తవ పాస్టరీలు, ఇస్లామ్ ఇమమ్‌లకు ఏపీ ప్రభుత్వం అండగా ఉండటం. అదే సందర్భంలో హిందుధార్మిక సంస్థల వారిని ప్రోత్సహిస్తుందన్నారు. అర్చకులు, పాదరీలు. ఇస్లామ్‌ఇమామ్‌లు ఐక్యంగా ఉంటున్నారన్నారు. ఇది సహించరాని విషయ మన్నారు. ఏపీలో అధికార పార్టీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ మణిపూర్ ఘటనను మానవతా వాదంతో ఖండించారన్నారు.ఉద్యమం చేసారన్నారు.ముఖ్యమంత్రి సైతం ఈ విష యంలో తమ అభిప్రాయాన్ని తెలిపారన్నారు. చంద్రబాబు నోరు మెదపలేదన్నారు.తాము రాజకీయ పార్టీలకు చెందిన వారిమికాదని, తమపై రాజకీయ విమర్శలు, కులం కోణంలో దాడులు చేయించవద్దన్నారు. కంచికచర్ల దళిత క్రైస్తవ యువకునిపై దాడిపై న్యాయవిచారణ జరపాలన్నారు.ఎన్‌సిసి ఈ విషయాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు.చంద్రబాబుకు తాము వ్యతిరేకం కాదని,తమ రాజకీయ రొంపిలో లాగవద్దంటున్నామన్నారు.ఎన్‌సిసి నాయకులు చైతన్య ముల్లర్, బ్రైటీ శ్యామ్‌పాల్, పాల్‌శంకర్‌రెడ్డి, కొండూరు హానోక్‌లు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

# రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించండి: ఎస్పీ అన్బురాజన్

**అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో** కఠోర హత్యలు, హీనమైన నేరాలకు పాల్పడి ఎ కేటగిరిలో ఉన్న జిల్లాలోని రౌడీ షీటర్లను ఆయా పోలీస్‌స్టేషన్లకు పిలిపించి కౌన్సిలింగ్ చేపట్టాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. వీరి గత నేర చరిత్ర ప్రస్తుత జీవిన విధానం, స్థితిగతులపై ఆరా తీయాలన్నారు. మీరు ఏ చెడు పని చేసినా పోలీసులకు తెలిసిపోతుందనే విషయం తెలియజేయాలన్నారు. పాత పంథా మళ్లీ పునరావృతమైతే పిడి యాక్టు, జిల్లా బహిష్కరణలు తప్పదని సూచించాలన్నారు. డబ్బు కోసం హత్యలకు పాల్పడితే కిరాయి హంతకులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని చెప్పాలన్నారు. రౌడీ షీటర్లు బుద్దిగా జీవించాలి. లేదంటే చట్టపరంగా ఉక్కు పాదం మోపుతాం.ప్రతి రౌడీ షీటర్ కదలికలపై లోతుగా నిఘావేయాలని ఆయా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ తోకజాడించి అల్లర్లు, అలజడులకు పాల్పడినా, చెడునడతతో ఇతరుల్ని ఇబ్బంది పెట్టినా, నేరాలకు ఒడిగట్టినా ఎవర్నీ ఉపేక్షించవద్దని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా రౌడీషీటర్లు ఆగడాలు/దౌర్జన్యాలు చేస్తున్నా, పాత పంథా కొనసాగిస్తున్నా తన ఫోన్ నెంబర్ 9440796800కు సమాచారం పంపాల న్నారు. సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.



# విజయవాడలో ఐఐహెచ్‌పి రాష్ట్ర మహాసభ

**విజయవాడ, నవంబర్ 5, ప్రభాతవార్త :** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజిషియన్స్ (ఐఐహెచ్‌పి) రాష్ట్ర మహాసభ ఆదివారం గాంధీనగర్ ప్రముఖ హోటల్లో నిర్వహించారు. ఆ క్రమంలో హోమియో వైద్య పితామహులు డాక్టర్ సేమ్యూల్ హానిమన్ చిత్రపటానికి రాష్ట్ర వైద్య శాఖ బృందం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర శాఖ మహాసభను డాక్టర్ పంకజాక్షన్ అధ్యక్షతన ప్రారంభించారు. ముఖ్య అతిధిగా వచ్చిన ఆయుష్ కమిషనర్ డాక్టర్ ఎస్.బి.ఆర్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి పథంలో కొనసాగుతున్న హోమియో వైద్యంలో వైద్యులు సేవాభావంతో మెలగుతూ బలహీన వర్గాలకు వైద్యం అందించాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం గ్రామాలు మున్సిపాలిటీలు కార్పోరేషన్‌లు తదితర అన్ని పరిధుల్లో హోమియోపతి చికిత్సా లయాలు స్థాపించాలన్నారు. హోమియోపతి కాలేజీలను మెరుగుపరచి టీచింగ్ స్టాఫ్ పెంచాలని కోరారు. పిజి కోర్సులో కొత్త బ్రాంచ్‌లను అనగా జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్, సైకియాట్రిక్ మొద లగు విద్యా విభాగాలను ప్రారంభించాలన్నారు. జిల్లాకు 20పడకల హోమియోపతి ఆసుపత్రి ప్రారంభించాలని, ఉద్దానం, ఎ కొండూరు గ్రామాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు హోమియోపతి వైద్యం ద్వారా పరిశోధన వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ విషయాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ఆయుష్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడానికి వినతి పత్రం సమర్పించడం జరగింది. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా ప్రతిస్పందించి, అమలు దిశగా నిర్ణయాలు తీసుకోవాలని ఆశిస్తున్నట్లు డాక్టర్ ఎమ్ భాస్కరరావు ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన హోమియోపతి పరిశోధకులు డా.బిడి పటేల్,డాక్టర్ నరేంద్ర నద్దా,డా.బిఎస్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.భాస్కరరావు

# నన్ను, జగన్‌ను వేరు చేయలేరు

## ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ మరుముడి విక్టర్ ప్రసాద్

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిపై తాను అసంతృప్తితో మాట్లాడినట్లు కొందరు ప్రచారం చేయడం దారుణమని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమీషన్ చైర్మన్ మరుముడి విక్టర్ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేసారు.సీఎం జగన్‌ను తనను ఎవ్వరు వేరు చేయలేరన్నారు.ఆదివారం విక్టర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఎస్సీలుగా పుట్టడమే తప్పని వ్యాఖ్యానించిన పెత్తందారుల ప్రతినిధి చంద్రబాబు రాజ్యమేలిక కాలంలో పరిస్థితులను గమనించాలన్నారు. ఎస్టీ,ఎస్సీ, మైనార్టీ, బీసీల సంక్షేమ కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు.ఆయన వారందరికి,తమనె ఓన్ చేసుకున్నారన్నారు.అటువంటి సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం విపక్షాల,వాటి అనుపక్షాల సిగ్గుమాలిన తనాని నిదర్శనమన్నారు. కంచికచర్లలో ఎస్సీ బాలుడిపట్ల అతని సహ విద్యార్థుల పట్ల వ్యవహరించిన తీరు బాధకలిగించిందన్నారు.కాలం మారుతున్న దళితుల పట్ల అగ్రవర్ణ అహంకారం పట్ల తాను ఆవేదన వ్యక్తం చేసానన్నారు.వెంటనే సీఎం జగన్‌కు సమాచారం అందించగానే కొన్ని గంటలల్లో నిందితులను అదుపులోకి తీసుకున్నారన్నారు.ఈ వ్యవహారంలో నిందితులు,.ఈ వ్యవహారాన్ని రాజీయం చేయాలనుకుంటున్న ఓ రాజకీయ పార్టీ సానుభూతి పరులదన్నారు.కళాశాల కుడా టీడీపీ వారిదేనన్నారు. ప్రభుత్వం బురద చల్లదలుచుకుంటేఏ చల్లకొండి.రాజకీయాలు వేరేలా చేసుకొండి.నేను నా పనులు చేసుకుంటాను. మీడియాకు దూరంగా ఉంటానన్నారు.తాను బౌద్ధ సిద్ధాంతాన్ని నమ్ముకున్న వాడిని విక్టర్ ప్రసాద్ అన్నారు.అమరావతి నారాలోకేష్ 100ల ఎకరాలు దురా ర్గంగా కొట్టేసాడన్నారు. అమరావతిలో ఎస్సీ,ఎస్టీలకు ఇళ్ళు ఇస్తే న్యాయస్ధానాన్ని ఆశ్రయించిన దళిత వ్యతిరేకి లోకేష్ అన్నారు. ప్రతి పార్టీలోని అంతర్గత వైరుద్వ్యాలుం టాయన్నారు.ఇవి ఆయా పార్టీల పరిధిలోని అన్నారు.తమ పార్టీలో భిన్నాభిప్రాయాలున్నా, తామంతా ఒక్కటేనన్నారు.

# తెలుగు ఐఎఎస్ రాజశేఖర్‌కు క్లీన్‌చిట్: తేల్చి చెప్పిన త్రిసభ్య కమిటీ

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** ఢిల్లీ ప్రభుత్వంలో వేధింపులు, బెదిరింపుల ఆరోపణలు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాకు చెందిన వైవీవీజె రాజశేఖర్‌కు క్లీన్‌చిట్ లభించింది. ఆయనపై చేసిన ఆరోపణలు కల్పితమైనవి, నిరాధారమైనవని త్రిసభ్య కమిటీ తేల్చి చెప్పింది. ఢిల్లీ ప్రభుత్వంలో విజిలెన్స్ విభాగం ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న రాజశేఖర్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వ అవకతవకలు, అక్రమాలను బయటపెట్టారు. వాటిలో ప్రధాన మైనవి ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాలు, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అధికారిక నివాసానికి మరమ్మత్తు పనులు, విలాసవంతమైన ఏర్పాట్లు వంటివి కూడా ఉన్నాయి. కేజ్రీవాల్ సర్కార్‌పై వస్తున్న అక్రమాలు, అవకతవకల ఆరోపణల నేపథ్యంలో రాజశేఖర్‌ను బదిలీ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. వాటిని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అడ్డుకోవడంతో వ్యవహారం సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. చివరకు సుదీర్ఘ విచారణ అనంతరం ప్రభుత్వ అధికారుల బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వానికే అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పు వచ్చిన కొద్ది రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం ఓ ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి ఉన్నతాధికారుల బదిలీ అధికారాన్ని లెఫ్టనెంట్ గవర్నర్‌కు అప్పగించింది. తదుపరి జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ఆ ఆర్డినెన్స్‌కు చట్ట రూపం తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయిన ఐఏఎస్ అధికారి ఉదిత్ ప్రకాశ్‌రాయ్, ఆయన భార్య, ఢిల్లీ సర్వీసు అధికారి ఏవీ ప్రేమ్‌నాథ్ సహా మరో ముగ్గురు వ్యక్తులు రాజశేఖర్‌పై ఫిర్యాదు చేశారు. ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమను బెదిరించారని, వేధింపులకు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో హై లెవెల్ కమిటీ ఏర్పాటైంది.

ఈ కమిటీలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి అశ్వనికుమార్, విజిలెన్స్ కార్యదర్శి సుధీర్ కుమార్, సర్వీసెస్ విభాగం కార్యదర్శి అనిల్ కుమార్‌సింగ్ ఉన్నారు. ఈ హై లెవెల్ కమిటీ రాజశేఖర్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిగిపింది. సస్పెండ్ అయిన అధికారి ఉదిత్ ప్రకాశ్‌రాయ్ తనపై వచ్చిన ఆరోపణల నుండి తప్పించుకోవడం కోసం తన అక్రమాలను బయటపెట్టిన అధికారిపై తప్పుడు ఆరోపణలు చేశారని కమిటీ తన నివేదికలో పేర్కొంది. ఆయనపై చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు సమర్పించ లేదని కూడా వెల్లడించింది.

తప్పు చేసిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్ట కుండా అడ్డుకోవడం కోసం దురుద్దేశ్యంతో బురద జల్లే ప్రయత్నం చేశారని కమిటీ పేర్కొంది.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 6 నవంబర్, 2023


# బాక్సింగ్ నేషనల్ స్థాయి పోటీల్లో రన్నర్‌గా విజయం

## -అభినందనలు తెలిపిన మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త

అక్టోబర్ 27 నుంచి 30వరకు నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బిడిఎఫై ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్స్, జూనియర్స్, యూత్, సీనీయర్స్ విభాగాల్లో నేషనల్ బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ తరపున వెళ్లిన క్రీడాకారులకు రన్నర్స్ రెండవ స్థానం సాధించారు. మొత్తంగా ఆంధ్రా బాక్సింగ్ అసోసియేషన్ జట్టుకు 13 గోల్డ్‌మెడల్స్, 12సిల్వర్ మెడల్స్, 7 బ్రాంజు మెడల్స్ వచ్చాయి. ట్రోఫీ, మెడల్స్ క్రీడాకారులు కోచ్‌లు అసోసియేషన్ మెంబర్లు కలిసి ఆంధ్రా బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఏపి మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి కలిశారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశ స్థాయిలో జరిగిన ఈ బాక్సింగ్ అసోసియేషన్ తరపున వెళ్లిన క్రీడాకారులకు రన్నర్స్ రెండో స్థానం రావడం చాలా ఆనందంగా ఉందని, ఈసారి జరిగే బాక్సింగ్ పోటీల్లో మొదటి స్థానం సాధించాలని క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ అమ్మోరు, కోచ్‌లు, విశాఖ పోర్టు ట్రస్ట్‌యూనియన్ ప్రెసిడెంట్ గుర్ల చందు, మెడికల్ ఛీఫ్ సునీల్, తదితరులు పాల్గొన్నారు.









సాగరతీరంలో

# ఉత్సాహంగా నేవీ మారథాన్

## -పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలు, యువత
## - ఏర్పాట్లు చేసిన నేవీ అధికారులు

విశాఖపట్నం, నవంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ నగరంలో ఆదివారం ఎనిమిదివ ఎడిషన్ నేవి మారథాన్ ఉత్సాహంగా జరిగింది. ఆర్కే బీచ్‌లో ఫుల్ మారథాన్, హాఫ్ మారథాన్, 10కే, కేటగిరీల్లో నిర్వహించారు. ఫుల్ మారథాన్‌ను చీఫ్ వైస్ ఆడ్మిరల్ రాజేష్ పెండర్కార్ జెండా ఊపి ప్రారంభించారు. హాఫ్ మారథాన్‌ను వైస్ ఆడ్మిరల్ శ్రీనివాసన్ జెండా ఊపి ప్రారంభించారు. 10కే రన్‌ను నగర సీపీ రవిశంకర్ ప్రారంభించారు. ఈ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. వైజాగ్ మారథాన్ 2023 పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో నగర వాసులే కాకుండా చుట్టూ పక్కల ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యారు. దీంతో రామకృష్ణ బీచ్ సందడిగా మారింది. నగర ప్రాముఖ్యతను తెలపడానికి ఈ మారథాన్ ఎంతగానో ఉపయోగపడుతుందని నేవీ అధికారులు పేర్కొన్నారు. పెద్దసంఖ్యలో యువత, అథ్లెట్స్, నేవీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఏడాది నేవీ డేకు ముందు నేవీ మారథాన్ నిర్వహిస్తారు.

# రాష్ట్రంలో సామాజిక ప్రభంజనం

## -బస్సుయాత్రలకు బ్రహ్మరథం - సాధికార యాత్రలకు పోటెత్తుతున్న జనం
## - ఏ ఎండకు ఆ గొడుగు పురందేశ్వరి నైజం - ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి సామాజిక సాధికారత సాధించి చరిత్ర సృష్టించారని వైసిపి నేత, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలు వెల్లడించారు. సామాజిక సాధికార బస్సు యాత్రలకు రాష్ట్రవ్యాప్తంగా బ్రహ్మరథం పడుతు న్నారని ఆయన తెలిపారు. సామాజిక న్యాయాన్ని సీఎం జగన్ నిజం చేసి చూపించడంతో రాష్ట్రంలో సామాజిక ప్రభంజనం వెల్లివిరుస్తుందన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ వర్గాల ప్రజలు సామాజిక సాధికార యాత్రలకు పోటెత్తుతున్నారన్నారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలు ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో విజయవంతంగాపూర్తయ్యాయని, ఇదే స్పూర్తితో మిగతా నియోజకవర్గాల్లో మరింత విజయవంతంగా పూర్తి చేయనున్నట్లు చెప్పారు. జగనన్న పాలనలో కళ్లముందు అభివృద్ధి, సంక్షేమ కదలాడుతుండడంతో బస్సు యాత్రలకు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నారన్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టడంలో ప్రస్తుతం -మిగతా 8 లో

## ఘనంగా ఆర్యవైశ్య సంఘం

# గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవం



8లో

# వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువు

## -మాజీ శాసన సభ్యులు గండి బాబ్జి



విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదని టీడీపీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ శాసన సభ్యులు గండి బాబ్జి ఆరోపించారు. కంచికచెర్లలో దళిత యువకుడిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఆదివారం ఉదయం ఎల్ఐసి బిల్డింగ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఒక్కసారి అవకాశం ఇవ్వండని అడిగినందుకు నమ్మకంతో అవకాశం ఇస్తే .. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతృప్తిగా లేదన్నారు. వైసీపీ వాళ్ళకి నచ్చకపోతే వారు ఎంతటి వారైనా సరే వారి మీద దాడులకు పాల్పడతున్నారన్నారు. రాష్ట్రంలో దళితులకు కూఆ రక్షణ లేకుండా పోయిందన్నారు జగన్‌పాలనలో దళితులపై వరసగా అకృత్యాలు జరుగుతున్నా యన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలను గుర్తించే పార్టీలకు పూర్తి మద్దతు

## -జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు



9లో

# వైఎస్ పాలనలో వైద్యానికి పెద్దపీట



8లో

## అనుమతి లేకుండా

# బాణసంచా తయారు చేయొద్దు

## -నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి - జిల్లా ఎస్పీ కెవి మురళికృష్ణ వెల్లడి



విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త

బాణసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం అని జిల్లా ఎస్పీ దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కెవి మురళికృష్ణ వెల్లడించారు. బాణసంచాను అనుమతి లేకుండా తయారు చేసినా నిల్వ ఉంచినా విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై రాష్ట్రప్రభుత్వం నిబంధనలు నిర్ధేశించిందని ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ పలు సూచనలు చేశారు. బాణసంచా విక్రయ లైసెన్స్ కల్గిన దుకాణదారులు మాత్రమే అమ్మాలి మిగిలిన ఎవరు విక్రయించినా చట్ట ప్రకారం శిక్షారం. బాణాసంచా విక్రయ, తయారీ, లైసెన్స్ కల్గిన దుకాణదారులు ప్రమాదాలు నివారణకు కొరకు పాటించాల్సిన నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలి జిల్లాలో శాశ్వత తాత్కలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్స్ కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలి, తాత్కాలిక లైసెనన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి,అగ్నిప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి, నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసులు విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి మైనర్లను బాణసంచా తయారీ, విక్రయ పనుల్లో ఉంచుకోరాదు. లైసెన్స్ కలిగి ఉన్న విక్రయదారులు లైసెన్స్ లేని వారికి విక్రయించి తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించినా, దానికి లైసెన్స్‌దారులదే పూర్తి బాధ్యత జనావాసాలకు విద్యాసంస్థలకు హాస్పటల్స్‌కు దూరంగా బాణాసంచా విక్రయాలు నిర్వహించాలి బాణసంచానుఅనుమతి లేకుండా నిల్వ ఉంచినా విక్రయాలు జరిపినా తయారు చేసినా వాటిని వినియోగించినా అటువంటి వారిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడమే కాక ప్రేలుడు, పదార్థాల చట్టం ఐపీసీ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది గతంలో ఇతర ప్రదేశాల్లో జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేసి తనిఖీలు నిర్వహిస్తున్నాం అంతేకాకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ పోలీసు వారి నియమనిబంధనలు అతిక్రమించినా అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని సాధ్యమైనంత వరకు కాలుష్య రహిత టపాసులనే కాల్చాలని టపాసులు, కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దీపావళి రోజున ఏవైనా ఆవాంఛనీయ సంఘటనలు జరిగినా -మిగతా 8 లో

## అభివృద్ధి దిశగా..

# పశ్చిమ నియోజకవర్గం

## -ప్రస్తుతం పశ్చిమ నియోజకవర్గం అంటే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ - రూ.కోట్లతో అభివృద్ధి పనులు : మంత్రి రజని



8లో



## రాష్ట్రంలో సామాజిక ప్రభంజనం

7వ పేజీ తరువాయి..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరీ అందవేసిన చేయని విజయసాయి రెడ్డి దుయ్యబట్టారు. ఒక వైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుగా ఉంటూ మరో వైపు టీడీపీకి అనధికార గౌరవ అధ్యక్షురాలుగా కొనసాగుతుండడం ఆమెకే చెల్లిందన్నారు. తండ్రిని కాంగ్రెస్ పార్టీ అవమాన పరిచిందని, ఆ అవమానాల పునాదులపై ఏర్పాటైన టీడీపీ అధికారంలో ఉన్నంతకాలం ఆ పార్టీతో అంటకాగి, తీరా చంద్రబాబు గెంటేసేసరికి అదే తండ్రిని అవమానించిన కాంగ్రెస్‌లో చేరి నిసిగ్గుగా చేసి కేంద్రమంత్రి పదవి సైతం అనుభవించిన నీతిలేని చరిత్ర పురంధేశ్వరిది అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అశాస్త్రీయంగా , అవమానకరంగా విభజన చేసిన కాంగ్రెస్‌లో కేంద్రమంత్రిగా తన వంతు శకుని పాత్ర పోషించి రాష్ట్రాన్ని నాశనం చేసిన గొప్ప మహిళ పురంధేశ్వరినీ ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## వైఎస్ పాలనలో వైద్యానికి పెద్దపీట

గోపాలపట్నం, నవంబరు 5, ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైద్య రంగానికి ఎనలేని ప్రాధాన్యతనిచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని, తండ్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడలలో నడుస్తు పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్య పరంగా అండదండలందస్తున్న ముఖ్యమంత్రి ధన్యుడని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడదల రజని అన్నారు. స్థానిక వుడాకాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 5.5 కోట్ల రూపాయల నాడు నేడు నిధులతో నిర్మించిన 160.14 చదరపు అడుగుల నూతన సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అరకొరగా అందే ప్రభుత్వ వైద్యసదుపాయాలు నేడు పూర్తిగా పేదలందరికి అందుతున్నాయన్నారు. ఎక్కడికక్కడ ప్రత్యేక ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేస్తు వైద్యం అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. నిష్ణాతులైన వైద్యుల సేవలను ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అన్ని విభాగాల వైద్యం పేదకలు అందజేస్తున్నామన్నారు. గత ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను జవాబుదారీతనంతో నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరో మారు తప్పకుండా గద్దెనెక్కుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి, కలక్టర్ మల్లికార్జున, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, విశాఖ పశ్చిమ వైకాపా ఇంఛార్జి ఆడారి ఆనంద్‌కుమార్, ఎస్ఎ.రహ్మాన్, బెహరా భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా బాణసంచా తయారు చేయొద్దు

7వ పేజీ తరువాయి..

అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ కు 101, పోలీస్ డయల్ 100/112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9440904229 లకు తెలియజేయ్యాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు నిల్వల సమాచారాన్ని ఉంటే పోలీసులకు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## అభివృద్ధి దిశగా పశ్చిమ నియోజకవర్గం

విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా ఆడారి ఆనంద్‌కుమార్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అభివృద్ధి దిశగా పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్మాణానికి నోచుకుని ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ప్రసుత్తం పశ్చిమ నియోజకవర్గం అంటే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మారింది అనండంలో ఏమాత్రం సందేహం లేదని, సంక్షేమ ఫథకాలు అమలులో మౌలిక సదుపాయాలు కల్పనలో అన్ని నియోజకవర్గానికి ఆదర్శంగా నిలుస్తుంది. అందులో భాగంగానే ఆదివారం సాయంత్రం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి విడదల రజని, విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమారు ముఖ్య అతిధులుగా హాజరై 92వ వార్డు 30పడకల ఆసుపత్రి నందు రూ. 5.50కోట్లతో నిర్మించిన ఆసుపత్రి బ్లాక్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య విద్య రంగాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చరిత్రాత్రకమైన మార్పులు తీసికువచ్చారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యానికి రోక్షగా పనిచేస్తుందన్నారు. జగనన్న ఆరోగ్యసురక్షకార్యక్రమంపై ఎమ్మెల్యేలు మినిస్టర్లు, ప్రజలు అందరి అభిప్రాయం తీసుకోవడం జరిగిందని దీనిపై అందరూ చాలా మంచిగా స్పందించారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు అందరూ భ్రాగస్వాములై ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా కొనసాగిస్తున్నా రన్నారు. ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఆమె అన్నారు. వైద్య ఆరోగ్య రంగంపై లోకేష్ ట్విట్టర్ ద్వారా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. వైద్య ఆరోగ్య రంగం పట్ల ఆదేవిధంగా ఉన్న అసుపత్రులను ఆధునికరించాలని గాని కొత్తగా కట్టాలని గాని చంద్రబాబు హయాంలో ఏమైనా ఆలోచన చేశారా అని లోకేష్ ను ఆమె సూటిగా ప్రశ్నించారు గ్రాస్థాయిలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైద్యాన్ని అందించే ఆలోచన చేస్తే దానిపై కూడా విమర్శలు చేయడం పట్ల ప్రజలు ఆలోచించాలన్నారు. చంద్రబాబు హయంలో ఆరోగ్యశ్రీని అనారోగ్య శ్రీగా మార్చారని ఆమె విమర్శించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి లక్ష్యమని తెలిపారు. అనంతరం పశ్చిమనియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి చొరవతో నియోజకవర్గంలో ఆసుపత్రులను ఆధునికరించడంతోపాటు కొత్త వైయస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కూడా నిర్మించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కపేద వాడికి ఆరోగ్య భరోసా కల్పించడమే ముఖ్యమంత్రిలక్ష్యమని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా వైద్య విద్యరంగానికి మన ముఖ్యమంత్రి అధికప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రి విడదల రజని, ఆనంద్‌కుమార్‌లు ఆసుపత్రుల్లో వసతులను పరిశీలించారు. ప్రజలకు కాలంలో మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి కలెక్టర్ మల్లికార్జున, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ఏ రెహమాన్, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, అధికారులు, వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య యువజన సంఘం గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవం


జగదాంబ, నవంబర్ 5,ప్రభాతవార్త

ఆర్యవైశ్య యువజన సంఘం గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవం ఆదివారం దాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. 1973 స్థాపించిన ఆర్యవైశ్యయువజన సంఘం 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా యువజన సంఘం అద్యక్షులు నల్లూరి నూకరాజు సంఘం ఆవిర్భావం గురించి వివరించారు.1973 సంవత్సరంలో విశాఖ నగరంలో ఆనాటి ఆర్యవైశ్య ప్రముఖులు స్వర్గీ పెనుగొండ వెంకట్రావు, తాటికొండ గవరరాజు,కందుల రామారావు,వబిల్లిశెట్టివరహాలుశెట్టి తదితరులు నగరంలోని ఆర్యవైశ్యులంతా ఒక్కత్రాటిపై ఉండాలని, ఆర్యవైశ్య పేదలకు ఆర్థిక సహాయం అందించాలని, పేద ఆర్యవైశ్యవిద్యార్థులకు స్కాలర్షిప్ అందించి వారి ఉన్నతికి దోహదపడాలని,సమాజ సేవ చేయాలని తదితర విషయాలను సూచించారన్నారు. కార్యదర్శి పూసర్ల సురేష్‌కుమార్ తన వార్షిక నివేదిక సమర్పిస్తూ గత సంవత్సరకాలంలో గిరిప్రదక్షిణ , జగన్నాథ రథయాత్ర సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ, శ్రావణమాసంలో మహిళా కార్యక్రమాలు, వైకుంఠ ఏకాదశినాడుసత్యానారాయణస్వామివ్రతాలు, పిక్నిక్, అర్యవైశ్య వధూవరుల పరిచయసభ, గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవ సందర్భంగా 75 మంది నిరుపేద వైశ్యకుటుంబాలకు 2000 రూపాయల చొప్పున విలువచేసే నిత్యావసర సరుకులు పంపిణి వంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని వివరించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన పైడా విద్యాసంస్థల చైర్మన్ పైడాకృష్ణప్రసాద్ మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాల క్రితం ఆనాటి పెద్దలు ముందుచూపుతో ఏరాపటు చేసిన ఆర్యవైశ్య యువజన సంఘం దినదిన ప్రవర్థమానమై ఎదుగుతు సంఘం యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్తు ఎంతో మంది నిరుపేద విద్యారుథలకు స్కాలర్‌షిప్‌లు అందించి వారి ఉన్నతచదువులకు చూయూతనివ్వడం పేద ఆర్యవైశ్యకులుంబాలకు సహాయం అందించడం ముదావహం అన్నారు. ప్రోగ్రాం చైర్మన్లు వెదుళ్ళపల్లిశ్రీనివాసరావు, పెనుగొండ రాజారత్నం మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, సంఘ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళే విషయంలో భాధ్యత వహించి పాటుపడిన జీ అధగేఓకార్యదర్శులనుసరించుకుంటు హాజరైనవారినిఘనంగా సత్కరించారు. 50 వ వార్షికోత్సవం సందర్భంగా మహిళలకు, పిల్లలకు వేరువేరుగా నాళం శంకర్, కరందుల సురేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన వారికిముఖ్యఅతిధి చేతుల మీదుగా బహుమతిప్రదానం చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నాట్యప్రదర్శనలు అలరించాయి.కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం కోశధికారి గ్రంధి దుర్గాప్రసాద్, కన్యకాపరమేశ్వరిదేవస్థానసంఘం అధ్యక్ష,కార్యదర్శులు ఆరిశెట్టిదినకర్‌గ్రంధి రామకృష్ణారావు, సుగ్గుశివకుమార్, కనకమహాలక్ష్మిదేవసాథనం మాజీ అధ్యక్షులు ఉప్పల భాస్కరరావు, విన్నకోట మమూర్తి వాసవి కళ్యాణమండం సంఘం అధ్యక్ష కార్యదర్శులు కందుల మూర్తి ఎలమర్తి గణేష్, నగరంలోని ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు

నక్కపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా క్రైన్ ఆఫరేట ర్సు కార్మిక సంక్షేమ సంఘం అలాగే క్రైన్ ఓనర్సు మెకా నిక్సు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్రా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వృద్ధాశ్రమం అలాగే అనాద ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమంతో పాటుగా దుప్పట్లు దుస్తులు పంపిణీ కార్యక్రమాలు చేప ట్టారు. ఈకార్యక్రమాలలో సంఘకార్యవర్గం సభ్యులు పెద్దఎత్తున పాలొ న్నారు. తుని శ్రీసాయి అన్నపూర్ణవృద్దుల సేవాసంఘం ఎస్‌వీరబాబు, కెసుధీర్, ఎబాబ్జి, ఎసుబ్బరాజు,ఎరామరాజు, నాగేష్, యలమంచిలి ప్రేమసమాజంనకు చెందిన టిరాము, ఎ.రాజేష్,ఎంనానాజీ, ఎన్‌మల్లేశ్వరరావు, నూకరాజు తదవితరులు ఉన్నారు.



ప్రజలకు మెరుగైన వైద్యమే

## జగనన్న ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని





విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. ఆదివారం ఆమె ఐదవ జోన్ ఉత్తర నియోజకవర్గం పరిధిలోని 47వ వార్డు పరిధిలో కప్పరాడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రపేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రతి వార్డుకు ఒక పీహెచ్ సెంటర్ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఇప్పటికే 47 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసందర్భంగా అనంతరం నగర మేయర్ గొలగానిహరివెంకటకుమారి మాట్లాడుతూ ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జీవీఎంసీ పరిధిలో ప్రతి వార్డులో ఒక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారని అందులో భాగంగా ఇప్పటికే పలు పీహెచ్ సెంటర్లను ప్రారంభించామని తెలిపారు. అందులో భాగంగా ఇప్పటికే జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాల ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించామని తెలిపారు కప్పరాడ ప్రాంతంలో ఏర్పాటు చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చుట్టుపక్కల ఉన్న ఎంతోమంది పేద ప్రజలుకు మెరుగైన వైద్యం అందుతుందని ఈ సెంటర్లో అన్నివేళాలా వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈకార్య క్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ పలువురు కార్పొరేటర్లు డిఎంఓహెచ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు చేస్తుంది

- రాష్ట్రప్రభుత్వం ధరలు పెంచుతూ పోతోంది - అయినప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యం - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

- ప్రజారక్షణ భేరి బస్సు యాత్రకు అపూర్వ స్వాగతం




కూనవరం, నవంబర్ 5, ప్రభాతవార్త ః

సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ఆదివారం కూన వరం చేరుకోవడంతో నాయకులకు పార్టీ శ్రేణులు, ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు పూల మాలలు వేసి తిలకం దిద్ది స్వాగతం పలకడం జరిగింది. అనంతరం జరిగిన సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తుందని అన్నారు. ఇక రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం ధరలు పెంచుతూ పోతూ సామాన్యుడి బ్రతుకు భారం చేస్తుందన్నారు. బిజెపి , వైసిపి, టిడిపి పార్టీట్ల అధికారం కోసం రాజకీయాలు చేస్తున్నాయని, ప్రజల సమస్యలు గాని, ప్రజా ప్రయోజనాలు కాని పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని విమర్శించకుండా కేవలం అధికారం కోసం తెలుగుదేశం, జనసేన పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. తర్వాత మండల నాయకులు కొమరం పెంటయ్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వలన విలీన మండలాల జల సమాధి అవుతున్నాయని, 2022 సంవత్సరం వచ్చిన వరదలకు 16 పంచాయతీలలోని 56 గ్రామాలు పూర్తిగా మునిగిపోయాయని అంటూ ఇంత భారీనష్టం జరిగినా ప్రభుత్వం పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందించలేదని అన్నారు. ఈ ఏడాది వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్రకార్యదర్శి అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామారావు, పూనెం సత్యానారాయణ, మేకల నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు, ప్రజానాట్య మండలి వారు పాల్గొన్నారు.

## పాలస్తీనా పై దాడినీ ఆపీశాంతి నెలకొల్పడం ఐక్యరాజ్య సమితి బాధ్యత

విశాఖసిటీ నవంబర్ 5, ప్రభాతవార్త

బి.వి.ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ.. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్‌రిలీజియన్ ఫ్రీడమ్ ,మైజాగ్ ఎన్జీవో ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో పాలిస్తాన్ పై ఇజ్రాయేల్ దాడి ఐక్యరాజ్య సమితి పాత్ర అంశం పై ఆదివారం రేశపువాని పాలెం డాక్టర్ ఎల్‌బి కాలేజ్‌లో గల గాంధీ సెంటర్ సెమినార్ హాల్లో సదస్సు జరిగింది. తొలుత సంస్థ చైర్మన్ నరవ ప్రకాశరావు సర్వమత ప్రార్థనలు జరిపారు దాడిలో మృతిచెందిన వారి ఆత్మ శాంతి కలగాలని రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సదస్సులో వక్తలు శాసన మండలి మాజీ సభ్యులు ఎంవిఎస్ శర్మ దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య సుధ ,కన్సర్న్ ట్రస్ట్ ఇండియా చైర్మన్ డాక్టర్ పికే.జోస్ ప్రజ్ఞాన్‌కుమార్ మాట్లాడుతూ పాలస్తాన్‌పై ఇజ్రాయేల్ దాడి ని ఖండిస్తూ ప్రపంచ శాంతి నీ కాపాలని అందుకు ఐక్యరాజ్యసమితి తక్షణచొరవ చూపాలని కోరారు. ఇప్పటికే 7 వేల మంది మహిళలు పసిపిల్లలు చనిపోయారని ఐక్యరాజ్యసమితి తీర్మానానికి ఇజ్రాయేల్ కట్టుబడి ఉండలేదు అని సామ్రాజ్య వాద దేశాలు ఇజ్రియల్ దాడి నీ సమర్థిస్తున్నాయని తక్షణమే యుద్దాన్ని ఆపి శాంతి కి కట్టు బడి ఉండాలని సదస్సు అభిప్రాయపడ్డారు అని చెప్పారు. ఐక్యరాజ్యసమితి తీర్మానంలో భారత దేశం తటస్థంగా ఉండడం శోచనీయం అని ఈ చర్యదేశ అలీనా విధానానికి అనుగుణంగా లేదని తీవ్ర వాదాన్ని ఉగ్రదాన్ని మత మౌఢ్యమును ఉగ్రదాన్ని మత మౌఢ్యమును అన్ని దేశాలు వ్యతిరేకించాలని తీర్మానం చేసారు. ఈ సమావేశంలో డాక్టర్ గౌరీ శంకర్ చాట్ల బాబు రావు, హుసేన్, ప్రభు, అనురాధ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ రోగ నివారణి ఆయుర్వేదం

-కేంద్ర ఆయుష్ ఏడి వెంకటేష్

విశాఖసిటీ నవంబర్ 5, ప్రభాతవార్త

భారతీయలంతా ఆయుర్వేదం వైద్యం తీసుకోవాలి అని కేంద్ర ఆయుష్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ డి.వెంకటేష్ కోరారు. ధన్వంతరి జయంతి పురస్కరించుకుని కేంద్ర ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో బీచ్ రోడ్ ఏయూ ఎగ్జిబిషన్ మైదానంలోఏర్పాటు చేసిన రైడర్స్ ర్యాలీ ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏ దేశంలో పుట్టిన ప్రజలు ఆదేశ వైద్య విధానం మాత్రమే పాటించాలి అని గుర్తు చేసారు. దీని ప్రకారం భారతీయులు ఆయుర్వేదం వైద్యం తీసుకోవాలి అని స్పష్టం చేసారు. ఆయుర్వేదంలో అన్ని రకాల వైద్యం అందుబాటులో వుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విమ్స్ ఆసుపత్రి ఆవరణలో త్వరలోనే 50 పడకల ఆయుర్వేద ఆస్పత్రి నిర్మాణం చేపడతారని తెలిపారు. ఆయుష్ పూర్వ సీనియర్ మెడికల్ ఆఫీసర్ (కేజిహెచ్) డాక్టర్ కే. ఈశ్వరరావు మాట్లాడుతూ , కేజిహెచ్ , మధురవాడ, ఆనందపురం,ఉక్కునగరం, గాజువాక తదితర ప్రాంతాల్లో ఆయుష్‌క్లీనిక్‌లు వున్నాయని గుర్తు చేసారు. ఆయుర్వేదంలో సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు అని స్పష్టం చేసారు. ఆనంతరం సిరిపురం, మద్దిలపాలెం, జూపార్క్ మీదుగా రైడర్స్ ర్యాలీ తిరిగి ఏయూ మైదానం చేరుకుందిని తెలిపారు. ఈ ర్యాలీలో వంద మంది రైడర్స్ పాల్గొన్నారు. ఆయుష్ అధికారులు వీరికి సర్టిఫికెట్లు ఆయుష్ మందుల కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ పరిశోధన అధికారి ఏజే వి.సాయి ప్రసాద్, వరల్డ్ రైడర్ ధవళ భరద్వాజ, డ్రాగన్ వోడే క్లబ్ నిర్వాహకుడు పి.కిరణ్‌కుమార్,పలువురు ఆయుష్ వైద్యులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు అందచేసిన చీకటి రమేష్



జగదాంబ, నవంబర్ 5, ప్రభాతవార్త

ఆంధ్రా మెడికల్ కాలేజీ గత వారం రోజులుగా నిర్వహించిన ఫ్రెండ్స్ ప్రీమియర్ లీగ్‌కు ముఖ్య అతిధిగా దక్షిణ నియోగ జకవర్గ జనసేన పార్టీ నాయకులు చీకటిరమేష్ విచ్చేసి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేసారు.ఈ సందర్భంగా చీకటి రమేష్ మాట్లాడుతూ సవజం లోయువత క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పొందడంతోపాటు మంచి మార్గంలోనడిచేందుకు క్రీడలు తోడ్పడతాయని భవిష్యత్‌లో ఇటువంటి కార్యక్ర మాలు మరిన్ని నిర్వహించాలని తద్వారా దేశానికి మంచి క్రీడాకారులను అందించాలని ఆకాంక్షించారు. 29వ వార్డు జనసేన అధ్యక్షుడు శ్రావన్‌కుమార్ క్రికెట్ లీగ్ నిర్వాహకులు మహేష్, రాజు, బద్రి, సాయి, రామకృష్ణ, వేగిశ్రీను, సతీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సింహగిరిపై గోపూజ టికెట్ కౌంటర్ ప్రారంభం



సింహచలం నవంబరు 5 ప్రభాతవార్త

దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంలో విరాజిల్లుతున్న సింహచలం శ్రీ వరహాలక్ష్మీనృసింహస్వామి వారి ఆలయంలో ఆదివారం నుంచి గోపూజలు ప్రారంభ మయ్యాయి. గతంలో గోపూజలు నిర్వహించినప్పటికి కూడా ప్రత్యేకంగా భక్తులు నుంచి ఎటువంటి రుసుము వసూలు చెయ్యలేదు. తాజాగా సింహగిరిపై ఉన్నగోకులంలో చేసుకుంటారు. 8మేలు జాతి కపిల గోవులను భక్తులు పూజించుకునే వెసులుబాటు కల్పించారు.దాని పక్కనే ప్రత్యేకంగా టికెట్ కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్ ను ఆదివారం దేవస్థానం ఈవో ఎస్ శ్రీనివాసమూర్తి ,ధర్మకర్తలమండలి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు, దినేష్ రాజ్ ,దోడ్డి .రమణ తదితరలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ కేవలం 50 రూపాయలు చెల్లించి భక్తులు గోపూజలో పాల్గోనవచ్చు అన్నారు. అంతేకాకుండా గోవులకు దానా నిమిత్తం ఒక రోజుకు ఒక్కొక్క గోవుకు 200 రూపాయలు చెల్లించి గోమాత ఆశీస్సులు పోందవచ్చునన్నారు. కోండపైన గోపూజ పూర్తి చేసుకున్న వారు వెంటనే కోండ దిగువన నూతన గోశాల ,శ్రీవెంకటేశ్వరస్వామి ఇతర అనుబంధ ఆలయాలు ,వరహాపుణ్యపుష్కరిణి ,ఇతర దేవాలయాలు సందర్శించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. దీనివల్ల భక్తులు అప్పన్న దరశనంతో పాటు పలు ప్రాంతాలను సందర్శించిన అనుభూతి కలుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా గోపూజకు సండందించి ధర్మకర్తలమండలి సభ్యులు సమక్షంలో ఆలయ ఈవో శ్రీనివాసమూర్తి ప్రచార పోస్టల్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు, భ్రమరాంబ ,పాలూరు నర్సింగరావు సూపరిండెంట్ అప్పారావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు డిఈశ్రీహరి,పి ఆర్‌ఓ నాయుడు పలు విభాగాలు అధికారలు వేదపండితులు అర్చకులు పాల్గోన్నారు.

## నేటికి సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రకు ఆరేళ్ళు

: ప్రత్యేక కార్యక్రమాలు : మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త

ఆంద్రరాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు చేసిన ప్రజాసంకల్పయాత్ర నవంబరు ఆరో తేదీకి ఆరేళ్ళు పూర్తవుతున్నట్లు మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. సోమవారం మండలంలో అన్ని గ్రామాల్లో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులను అర్పించాలన్నారు. కేక్‌ను కట్ చేసి సేవా కార్యక్రమాలను చేయాలని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను రామకృష్ణ కోరుతున్నారు.

## డా.జాన్‌వెస్లీకి పలువురు కార్పొరేటర్ల శుభాకాంక్షలు



జగదాంబ, నవంబర్ 5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా రెండోసారి నియమితులైన బొల్లవరపు జాన్‌వెస్లీకి రాష్ట్ర నగరాలు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్కా సుజాత సత్యనారాయణ, కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, కార్పొరేటర్లు మాసిపోగు మేరీజోన్స్, బిపిన్‌జైన్, కోఆప్షన్ మెంబర్ షరీఫ్, వార్డు అధ్యక్షులు మూలే రామిరెడ్డి, జెసిఎస్ ఇన్‌చార్జిలు సనపల రవీంద్రభరత్, దొడ్డిరామానంద్,, మహిళా నాయకులు సలాదిభాను,కోణాల వినీతరెడ్డి తదిరులు పాల్గొన్నారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగావాన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## కాపు వనసమారాధనలో అందరం పాల్గొందాం

అగనంపూడి, నవంబర్ 5, ప్రభాతవార్త



కృష్ణదేవరాయ గాజువాక కాపు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో అగనంపూడి బొడ్రమాంభా గుడి దగ్గరలో సమావేశం సంఘం ప్రధాన కార్యదర్శి తలారి వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం సంఘం అధ్యక్షు లు జెర్రిపోతుల ముత్యాలు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా కాపు సామాజిక వర్గం ఉన్న నియోజకవర్గం గాజువాక అని కావున సామాజిక వర్గ అభివృద్ధి కి వారి హక్కులు కొరకు ప్రతిఒక్కరు పాటుపడాలని అన్నారు. అలాగే డిసెంబర్ 24న అప్పికొండ బీచ్ దగ్గర జరుగు కాపు అన్నసమారాధన లో ప్రతి ఏరియా నుంచి కాపు సామాజిక వర్గం అధికంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కాపు సమాజిక వర్గ నాయకులు ముమ్మని అప్పారావు, కటారి శ్రీనివాసరావు, గంతకొరి అప్పారావు, దుళ్ళా చెల్లారావు, ఈ హనుమంతురావు, గొల్లవిల్లి నూకరాజు, ముంజేటి శ్రీను, సలాడి శ్రీనివాసరావు కె శ్రీనివాసరావు, అమ్మరాజు, జి తాతారావు, ఏ కోండలరావు లు పాల్గొన్నారు.

## బొడ్రమాంబ అమ్మవారి మొక్కు తీర్చుకున్న కరణం



అగనంపూడి, నవంబర్ 5, ప్రభాతవార్త

అగనంపూడి తెలుదుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరణం సత్యారావు వైసీపీ ప్రభుత్వం అక్రమంగా నారా చంద్రబాబు నాయుడు ని రాజమండ్రి జైల్లో పెట్టించి 52రోజులు నిర్బంధించడం జరిగింది. బాబు క్షేమంగా ఆరోగ్యవంతంగా బయటికి రావాలని అగనంపూడి బొడ్రమాంబ అమ్మవారికి తెలుగుదేశం కార్యకర్తల సాక్షిగా తలనీలాలు ఇస్తానని మొక్కుకోవడం జరిగింది. ఆయన మధ్యంతర బెయిల్ పైన క్షేమంగా విడుదలవడంతో తెలుగుదేశపార్టీ నాయకులు ఆధ్వర్యంలో అమ్మవారికి తలనీలాలు ఇచ్చి మొక్కు తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర జిల్లా నాయకులు గంతకోరు అప్పారావు బలిరెడ్డి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు గుర్రం నూకరాజు, 79, 85 ప్రధాన కార్యదర్శులు బొబ్బరి సూర్య, విందుల రాజు, మిగతతా జిల్లా సీనియర్‌నాయకులు దొక్కా రమేష్, కత్తి తిలక్, కొర్రాయి నాగార్జున ఈగల పొలినాయుడు మేడిశెట్టి వెంకటేశ్వరరావు, గొల్లవిల్లి వెంకటరావు, దంతులూరు సుబ్బ రాజు సింగిడి సింహాచలం మొల్లికోటి , గొల్లవిల్లి నూకరాజు, తలారి వెంకటరమణ,పొన్నగంటి వెంకట రమణ, కరణం పైడిరాజు, అప్పారావు, ఎలమంచిలి రమణ, కరణం బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను గుర్తించే పార్టీలకు పూర్తి మద్దతు

విశాఖపట్నం నవంబర్ 5, ప్రభాతవార్త

స్వాతంత్రం వచ్చి 77ఏళ్ళు గడుస్తున్నప్పటికీ ఏ పార్టీ కూడా బీసీల సంక్షేమ కోసం ట్టించుకోవ డంలేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు ఆ రోపించారు. ఆదివారం విశాఖ పౌరగ్రంధాల యంలో జాతీయ బీసీ సంఓఏమ సంఘం జిల్లా అధ్యక్షుడు డబ్బీరు కుమారస్వామి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర నేతల కీలక సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఓటు బ్యాంక్‌గా వారుడోని అనంతరం వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యహరిస్తున ఏన నేపధ్యంలో 2024ఎని ్నకల్లో ఆంధ్రరాష్ట్రంలోని బీసీలను ఐక్యం చేసేం దుకు రథయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. జాతీయ కన్వీనర్ నాగేశ్వరరావు యాదవ్, మహిళా అధ్యక్షు రాలు నూకాలమ్మ, రాష్ట్ర కన్వీనర్ ఆవుల నరసింహారావు జిల్లా అధ్యక్షుడు డబ్బీరు కుమారస్వామి మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధమవుతున్నామని ఇందులో భాగంగా బీసీల రాజ్యాధికారం కోసం డిసెంబర్ 7వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రథయాత్ర చేపడు తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తానన్నారు. రాష్ట్రంలో 56శాతం ఉన్న బిసిలకు శాసనసభలో 90 శాతం సీట్లు పార్లమెంట్లో 12సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాట్లు తెలిపారు. దేశ ప్రధాని బీసీ అయినప్పటికి బీసీలకు ఎటువంటి న్యాయం చేయలేదన్నారు. ఈ సంద ర్భంగా 2024ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ పట్టిన గతే బిజెపీకి పట్టేలా చేస్తామని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా తమకు న్యా యం చేయాలని డిమాండ్ చేశారు పూర్తి స్థాయిలో అమలు చేయ కపోతే టీడీపీకి పట్టిన గతే వైసీపీకి పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా యువ జన అధ్యక్షుడు వెంకటగిరి ఉందండరావు, రాష్ట్ర కార్యదర్శి వారణాసిరావు, అన్నాజీఉరావు అనకాపల్లి శ్రీకా కుళం జిల్లాల అధ్యక్షులు బంధం వెంకటరమణ,పిట్టా చంద్రపతి రావు రాష్ట్ర ఎంబీసీ కులాల అధ్యక్షులు అనుచంద్ర ప్రసాద్ జిల్ల అష్టలక్ష్మిలు ఈశ్వరి, పద్మ, జిల్లా అష్టలక్ష్మిలు, పద్మ, శారద పాల్గొన్నారు.

## విశాఖ టైల్స్ అసోసియేషన్ రక్తదాన శిబిరం



విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త

విశాఖ టైల్స అండ్ శానిటరీ వేర్ అసోసియే షన్ తరపున ప్రతి ఆరు నెలలకు ఒకసారి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉంది అని అసోసియేషన్ అధ్యక్షుడు ఏవి రామకృష్ణరావు చెప్పారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. రామాటాకీస్ దగ్గర వేదిక ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ టైల్స్ అండ్ శానిటరీ వేర్ అధ్యక్షుడు ఏవి రామకృష్టారావు మాట్లాడుతూ తమ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులు సహకారంతో ప్రతి ఆరునెలలకు ఒకసారి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఇదే ఏడాది లో కిడ్నీ బాధితుడుకి మరో కేన్సర్ పేషెంట్‌కు అర్థిక సహాయం చేశామన్నారు. ఇప్పుడు 200మందితో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు కొరత తీవ్రంగా ఉందిఅన్నారు. తమ అసోసియేషన్ సభ్యులు బాద్యత గా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉంది అన్నారు. సభ్యులు సహాకారంతో భవిష్యత్తు లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తామని ప్రకటించారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ ఎన్ శ్రీనివాసరావు, ట్రెజరర్ సంజయ్ ఇతర ప్రతినిధులు రామోజీరావు, బద్రిప్రసాద్, ఆసిఫ్‌అలీ, ఆర్ కె ప్రసాద్ నాగేశ్వరరావు, రాజా,రమణవర్మ శేష, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. రెండొందల మంది అసోసియేషన్ సభ్యులు రక్తదానం చేయగా రోటరీ బ్లడ్ బ్యాంక్ సహాయ సహకారాలు అందించింది.

## ఆనంద మార్గ ఆశ్రమంలో ఉచిత వైద్యశిబిరం

ఆరిలోవ, నవంబర్ 5, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు ఇందిరా గాంధీనగర్ లో ఉన్న ఆనంద మార్గ చిల్డ్రన్స్ హోమ్‌లో ఆదివా రం మెడికవర్ ఆసుపత్రి వారి సౌజన్యం తో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశి బిరంలో 120 మందికి ఈసీజీ, షుగర్, బిపితో పాటు గైనిక్ క్యాన్సర్ టెస్ట్ పరీక్షలు చేశారు. పరీక్షలు అనంతరం రోగికి తగట్టుగా ఉచితంగా మందులు అందజేశారు. మంచి ఆహారాన్ని వాడుతూ, జీవనశైలి లో మార్పు తెచ్చుకోవాలని మెడికవర్ వైద్యులు డాక్టర్ విజయ్ కుమార్ రోగులకు సూచించారు. వైద్యశిబిరంలో పాల్గొన్న రోగులకు 50శాతం రాయితీ మెడికవర్ కార్డులు అందజేశారు. ఆచార్య సౌమ్యానంద అవధూత, కమిటీ సభ్యులు మెడికవర్ వైద్యులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


ప్రభాత వార్త

### రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## చదవడం మాకిష్టం



గాజువాక నవంబర్5,ప్రభాతవార్త

మల్కాపురం శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం (ఉయ్ లవ్ రీడింగ్) అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాఠశాల విద్యార్థులకు నీతి కథలు, దేశనాయకుల జీవిత చరిత్ర తదితర అంశాలపై పుస్తకాలను చదివించి గ్రంథాలయ ఉపయోగాలను వివరించారు. ఈ సంధర్భంగా ప్రముఖ కవి కరకు సత్తిరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలను విధ్యార్థులు సక్రమంగా వినియోగించుకుంటే అమితమైన జ్ఞానం పోందవచ్చునని అన్నారు. గ్రంథాలయాలలో తెలియని ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చునని, అంతే కాకుండా పోటీ పరీక్షలకు అవసరమగు సమాచారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వి.అజయ్‌కుమార్ వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు



గాజువాక నవంబర్5, ప్రభాతవార్త

ఏకేసి కాలనీ గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంనకు జెర్రిపోతుల శివ కుమారుడు మహేష్ మొక్కులో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని బహుకరణ సంధర్భంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో ముందుగా పుర వీధులలో అమ్మవారిని ఊరేగిస్తూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 40వ వార్డు ఏకేసి కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, తాతబాబు, శ్రీవిద్య, కుమారి, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనధికార పార్కింగ్ వాహనాలకు కళ్లెం

ములగాడ నవంబర్5, ప్రభాతవార్త



ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రహదారులపై అనధికార పార్కింగ్ చేసిన వాహనాలకు మాల్కా పురం ట్రాఫిక్ పోలీసులు ఆదివారం లాకింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. మల్కాపురం పోలీస్టేషన్ పరిధి పారిశ్రామిక ప్రాంతం ప్రధాన రహదారి కొత్తగాజువాక నుంచి కాన్వేంట్ కూడలి వరకు ద్విచక్రవాహనా లతోపాటు, అటోలు, కార్లు, భారీ వాహనాలను ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ చేయడంవలన ట్రాఫిక్ అంతరాయం కల్గడంతో పాటు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్ నిబంధనలమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంధర్భంగా మల్కాపురం ట్రాఫిక్ పోలీస్టేషన్ ఎస్సై సుదర్శనరావు మాట్లాడుతూ ఎక్కడబడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడం వలన ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కల్గుతుందని, ట్రాఫిక్ కు అంతరాయం కల్గడంతో పాటు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్రధానంగా హెచ్‌పిసియల్, కోరమండల్, డాక్‌యార్డు, బిపిసియల్, షిప్‌యార్డు తదితర సంస్థల వద్ద కార్మికుల వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ చేయడం వలన ట్రాఫిక్ కు అంతరాయం కల్గుతుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధలను పాటించని వారిపై జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం పై అధికారుల ఆదేశాల మేరకు, మల్కాపురం ట్రాఫిక్ సి.ఐ. తులసీదాస్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. వాహన యాజమానులు, ప్రయాణికులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఉక్కు ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ

### -బంగారం,వెండి అపహరణ

గాజువాక నవంబర్5, ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్న ఉక్కు ఉద్యోగి ఇంట్లో ఆదివారం తెల్లవారు జామున భారీ చోరీ జరిగింది. స్టీల్ ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.......ఉక్కు ఎస్ఎంఎస్ లో సీనియర్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సెక్టర్ -1లోని 149వ ఇంటిలో భార్య పిల్లల లో నివసిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున విధులు ముగించుకొని ఇంటికి వచ్చేసరికి ఇంట్లో ఉన్న సామానులు చిందరవందరగా పడిఉండడంతో పాటు బీరువాలు తెరిచి ఉన్నాయి. దీంతో బీరువా లోని ఉంచిన 12తులాల బంగారం, వెండి ఆభరణాలు,విలువైన ల్యాప్ ట్యాప్‌తోపాటు రెండు సెల్ ఫోన్‌లు చోరీకి గురైనట్లు గుర్తించారు. కుటుంబ సభ్యులు గాఢనిద్రలో ఉండడం, వెనుక ద్వారానికి గడియ పెట్టకపోవడంతో దొంగలు వెనుక బాగంనుంచి వచ్చి చోరీకి పాల్పడ్డారు. దీంతో బాధితుని ఫిర్యాదు మేరకు స్టీల్ ప్లాంట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలిం చారు. క్లూస్ టీం చేరుకొని శాంపిల్స్ సేకరించారు. స్టీల్‌ప్లాంట్ పోలీస్టేషన్ క్రైం సిఐ పి.సూర్యనారాయణ పర్యవేక్షణలో ఎస్సై ఎల్. శ్రీనివాసరావు కేసునమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.



## దళిత యువకుడిపై దాడికి ఖండిస్తూ టీడీపీ శ్రేణుల నిరసన

ఆరిలోవ, నవంబర్ 5, ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ జిల్లా కంచకర్ల గ్రామంలో అంబేద్కర్ కాలనీకి చెందిన కాందూరి శ్యామ్ కుమర్ అనే దళిత యువకుడిని అగ్రవర్ణాలకు చెందిన యువకులు కిడ్నాప్ చేసి కారులో తీసికువెళ్ళి సుమా రు 4 గంటలు పాటు చిత్రహింసలు చేసి దాహం వేస్తుందంటే మూత్రం పోసి అవమానించడం అన్యాయమని టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్‌లో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తో పాటు స్థానిక నాయకులు కలిసి నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఇంతటి ఘోరానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని యెడాల రాష్ట్ర వ్యాప్తంగా అందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, తెదేపా నాయకులు ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరి గోవింద్, గాడి సత్యం, ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి అప్పలరాజు పాల్గొన్నారు.

## ఆటో, బైక్ ఢీ యువకుడికి తీవ్ర గాయాలు

కొయ్యూరు, నవంబర్5, ప్రభాతవార్త



ఆటో,బైక్ ఢీకొన్న ఓ రోడ్డుప్రమాదంలో బైక్‌పై ఉన్న యువకుడు తీవ్రగాయాలపాలైన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బూదరాళ్ల పంచాయితీ బి.శింగవరం గ్రామానికి చెందిన గెమ్మెలిశివయ్య(25) అనే యువకుడు తమ బంధువులు ఇంట్లో జరగనున్న ఓ అశుభకార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం మధ్యాహ్నం మండలంలోని బూదరాళ్లపంచాయితీ, కునుకూరు వెళ్తుండగా, మార్గమద్యలో నూకరాయితోట వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీకొట్టడంతో యువకుడు గెమ్మెలిశివయ్య తలకు తీవ్రగాయామైంది. దీనితో క్షతతాత్రుడ్ని 108వాహనంపై రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రానికి తరలించి, ప్రధమచికిత్స అందించి, మరింత ఉన్నతవైద్యంకోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## వైవిసుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎపిసియంఎఫ్‌సి ఛైర్మన్ డా.జాన్‌వెస్లీ



జగదాంబ, నవంబర్ 5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా రెండోసారి కూడా నియమితులైన డాక్టర్ బొల్లవ రపు జాన్‌వెస్లీ ఎండాడలో గల వైఎస్సార్సీపి కార్యా యం లో విశాఖ, అనకాపల్లి, విజయనగరం, అల్లూరి సీతా రామ రాజు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి డా.జాన్‌వెస్లీ కృతజ్ఞతలు తెలిపారు.

## విధిగా ఓటుహక్కు నమోదు చేసుకోవాలి!

### పోలింగ్‌బూత్‌లను పరిశీలించిన జాయింట్‌కలెక్టర్ శివశ్రీనివాస్

కొయ్యూరు, నవంబర్5, ప్రభాతవార్త



వచ్చేఏడాది జనవరి1వ తేదీనాటికి 18సం.లు వయసు నిండి న ప్రతీఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును నమోదుచేసు కోవా లని అల్లూరిజిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండలంలోని బూదరాళ్ల, మర్రివాడ, రాజేంద్రపాలెం పోలింగ్‌బూత్‌లను ఆయన సందర్శించి ఓటరు నమోదు, ప్రజలనుండి వచ్చే వినతుల వివరాలను బిఎల్ ఒలను ఆరాతీసారు. రెండోరోజు ఇంతవరకు నమోదుచేసినవి అలాగే శనివారం ఎంటర్‌చేసిన వాటిపై జాయింట్‌కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ–ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు జనవరి2024 1వతేదీనాటికి 18సం.లు వయసు నిండితే ఓటుహక్కు కల్పించ వచ్చునని వివరించారు. చనిపోయిన ఓటర్లు, వివాహం జరిగిన, వలసవెళ్లిన ఓటర్లను గుర్తించి, ఓటర్ల జాబితా నుండి తొలగించాలని ఆదేశించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పారదర్శ కమైన ఓటర్ల జాబితా తయారుచేసే పనిలో అధికారులు, బిఎల్‌ఒలు విధిగా నూతన ఓటరులిస్టులను ఎటువంటి అభ్య ర్థనలు, ఫిర్యాదులు లేనివిధంగా తయారుచేయాలని సూచించారు. అర్హులైన ప్రతీఓట రుకి వారి చిరు నామా ప్రకారం ఓటరుజాబితాలో వివరాలు నమోదుచేయాలన్నారు. ఆధార్‌కార్డు లేదా ఇతరు రుజు వుతో ఆ కేంద్రం పరిధిలోగల 18ఏళ్ల నిండిన ఎవరికైనా ఓటుహక్కు కల్పించవచ్చు నన్నారు. అనం తరం కొయ్యూరు,మంప పోలీసుస్టేషన్లను సందర్శించారు. కార్యక్రమంలో బిఎల్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో 149 మంది కొత్తఓటర్లు అర్జీలు

### : తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి

రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల 52 పోలింగ్ కేంద్రాలు పరిధిలో నవంబరు 4, 5 తేదీల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్లు నమోదు కార్యక్రమంలో 149 మంది ఓటు హక్కును కల్పించాలంటూ అర్జీలను చేసుకున్నట్లు తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. ప్రస్తుతం 31, 803 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రత్యేక నమోదు కార్యక్రమంలో 37 మంది చిరునామా, పేర్లులో తప్పులు, పోటోలుమార్పుపై అర్జీలను చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. మరణించిన ఓటర్లు, రెండుసార్లు నమోదు, వలసలు వెళ్ళిన 29 మంది ఓటర్లను గుర్తించారన్నారు. రెండు రోజులు కార్యక్ర మంలో 52 మంది బి.యల్.ఓలు, విఆర్వోలు, వలంటీరు, సచివాలయ ఉద్యోగులు ప్రజలకు సకాలం లో ఓటర్లు నమోదుపై తెలిపి విధులను నిర్వహించడంపై అభినందించారు. ఈకార్యక్రమంలో తహాశీ ల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సత్యనారాయణ, త్రినాథ్, విఆర్వోలు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ హోమ్‌కమింగ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన ఇండస్ ఇండ్ బ్యాంక్

విశాఖపట్నం నవంబర్ 5, ప్రభాతవార్త

ఇండస్ ఇండ్ బా ్యంక్ ఆదివారం ఎన్ఆర్ఐ హోమ్‌కమింగ్ ఫెస్టివల్‌ను ప్రారంభించింది. జరుగుతున్న ఐసిసిపురుషుల క్రికెట్ ప్రపంచ కప్ 2023తో పాటుగా సంవత్సరాంతపు సెలవుల సీజన్ జనవరి 2024లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రవాసీ భారతీయ దివస్ కోసం వస్తున్న ప్రవాస భారతీయులు తిరిగి తమ కుటుంబాలను తిరిగి కలువటానికి జ్ఞాపికగా దీనిని నిర్వహిస్తున్నారు. బ్యాంకింగ్ ఉత్పత్తులు సేవలపై ఆకర్షణీయమైన ఆఫర్‌ల ద్వారా ఖాతాదారులకు చిరస్మరణీయమైన అనుభవాన్ని అందించడం ఈకార్యక్రమం లక్ష్యం ఎన్నారై హోమ్ కమింగ్ ఫెస్టివల్ లో భాగంగా ఇండస్ ఇండ్ బ్యాంక్ పరిమితి కాలప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ఎన్ఆర్ఇ/ఎన్ఆర్ఒ సేవింగ్స్ ఖాతాలపై వార్షిక వడ్డీ రేటు 6.75 శాతం డిపాజిట్లపై వార్షిక వడ్డీ రేటు 7.5శాతం వరకు అందిస్తున్నట్టు ఆ బ్యాంక్ ప్రతినిధి వెల్లడించారు.

## నేడు బడదనాంపల్లిలో ఫ్యామిలీ డాక్టరు వైద్యసేవలు

రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి గ్రామంలో సోమవారం ఫ్యామిలీ డాక్టరు వైద్యసేవల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

## శెలవుదినాల్లో తరగతులు నిర్వహిస్తే చట్టప్రకార చర్యలకు ఆదేశాలు

జగదాంబ, నవంబర్ 5, ప్రభాతవార్త



ఆదివారం శెలవుదినమైనప్పటికి సిలబస్ పూర్తికా లేదన్న నెపంతో నగరంలోని కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలు తరగతులు నిర్వహించిన కళాశాలల యాజమాన్యాలపై తక్షణమే చట్టప్రకార చర్యలకు ఉపక్రమించాలని ఇంటర్మీడియేట్ బోర్డు ఆర్‌ఐఒ, జిల్లా విద్యాశాఖాధికారులకు ఆదేశాలిచ్చినట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతీ నెలరెండొఓ శనివారం, తీ ఆదివారంసెలవులు ఎట్టిపరిస్థితుల్లోను అమలు చేయాల్సిందేనని అన్నారు. రాష్ట్రంతోపాటు విశాఖనగరంలోని ఏ కళాశా లలకు, స్కూళ్ళకు అనుమతులు లేవన్నారు.వీటిని పక్కాగా అమలు జరిగేలా ఇంటర్మీడియేట్ అధికా రులు, సిఆర్‌ఎంటిలు ను బృందాలుగా ఏర్పాటు చేసి సెలవులపై పక్కగా పర్యవేక్షణ జరపాలని ఆదేశాలి చ్చినట్టు తెలిపారు. శెలవుదినాల్లో తరగతులునిర్వహించినట్టు తెలిస్తే తమకు ఫిర్యాదు చేస్తే కమిషన్ చట్టపరమైన చర్యలతోపాటు,క్రిమినల్ చర్యలకు సిఫార్సులు చేయనున్నట్టు సీతారాం పేర్కొన్నారు.

# చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి ఉంటే భవిష్యత్తులో రాణిస్తారు

## అనకాపల్లి ఎంపీ సత్యవతి -ఘనంగా ముగిసిన 67వ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు - ప్రథమస్థానంలో నిలిచిన బాల బాలికల విభాగంలో కడప జట్లు - ద్వితీయ స్థానంలో బాలుర విభాగంలో విశాఖపట్నం బాలికల విభాగంలో అనంతపురం కైవసం -తృతీయ స్థానంలో బాలురు విభాగంలో అనంతపురం, బాలికల విభాగంలో చిత్తూరు జట్లు కైవసం





నక్కపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త

గత మూడు రోజులుగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 67వ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. బాలబాలికల విభాగంలో ఫైనల్ కడప జట్లు 2-0తో ప్రధమస్థానం కైవసం చేసుకున్నాయి. ద్వితీయ స్థానంలో బాలుర విభాగంలో విశాఖపట్నం, బాలికల విభాగంలో అనంతరం సాధించాయి. తృతీయ స్థానంలో బాలుర విభాగంలో అనంతరం బాలికల విభాగంలో చిత్తూరు జట్లు సాధించాయి. అనంతరం జరిగిన ముగింపు సమావేశానికి పార్లమెంట్ సభ్యులు డా.బి.సత్యవతి, జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు, సర్టిఫికేట్ లను అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు సత్యవతి మాట్లాడుతూ చిన్నతనం నుండే చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. విజేతలను అభినందించారు. పోటీలను చక్కటి ప్రణాళికతో నిర్వహించిన విద్యాశాఖ సిబ్బందిని ఆమె అభినందించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎమ్.వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ ధ్యాన్ చంద్‌ను క్రీడాకారులందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం జరిగిన విజేతలకు బహుమతులు ను పార్లమెంట్ సభ్యులు సత్యవతి, డి.ఈ.వో ఎం.వెంకటలక్ష్మమ్మ, స్థానిక నాయకులు వీసం రామకృష్ణ తదితర ప్రముఖుల చేతులమీదుగా అందజేశారు. అనంతరం విద్యా శాఖ ఎ.డి.ఎ.రవిబాబు, ప్రధానోపాధ్యాయుడు నూకరాజు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు, స్థానిక హాకీ క్లబ్ ప్రతినిధులు బలిరెడ్డి సూరిబాబు, తాతాజీ తోపాటు హెట్రో సంస్థ ప్రముఖులు సుబ్బారెడ్డి కుల్లయ్యరెడ్డి రాజారెడ్డి లను ప్రముఖులచేతులమీదుగా సత్కరించారు. ఇది ఇలా ఉండగా రాష్ట్రస్థాయి హాకీ క్రీడలు విషయంలో సేవలందించిన నిర్వాహకులు రామచంద్ర రావుతో పాటు పలువురును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణల చేతుల మీదుగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్.పీ.టీ.సీ. గోసల కాసులమ్మ, ఎం.పీ.పీ. వై.రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయరత్న కుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, చందనాడ సర్పంచ్ తల్లా భార్గవ్, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగులు బంగార్రాజు, కోల్నాటి నానాజీ, ఉపమాక ఎంపిటిసి కోల్నాటి బుజ్జి, తెలుగు ఉపాధ్యాయులు ఎన్‌వివిఎస్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఎస్.రాయవరం, నవంబర్ 5, ప్రభాతవార్త



యస్ రాయవరం మండలం బంగారమ్మపాలెం గ్రామంలో ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్ర ఆప్కాప్ వైస్ చైర్మన్ మాతా గురున్నాథరావు, యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మాజీ ప్రిన్సిపల్ ఆడారి పూరిజగన్నాద్ ముఖ్య అతిథులుగా హాజరై,మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు. మెడికవర్ హాస్పటల్ బృందం 250 మందికి బీపి, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి, రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి వైద్య నిపుణులు మజ్జి గణపతిరావు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణి చేశారు. ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆద్వర్యంలో వైద్యులను సత్కరించారు. సర్పంచ్ మైలిపల్లి శ్రీను, ఎం.పి.టి.సి పేర్ల మాధవా, ఆంధ్ర మత్స్యకార జేఏసి రాష్ట్ర కార్యదర్శి పిక్కి కోదండరావు, కారే కృష్ణ, మైలిపల్లి జగ్గ, తాడి రమణ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు అయినంపూడి శంకుస్థాపన

నక్కపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు గ్రామంలో గడపగడప కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం బీసీ కాలనీ నుండి ఎస్సీ కాలనీ వరకు మెయిన్ కాలవలు ఇరువైపులా సిమెంటు డ్రైన్సు నిర్మించుటకు సంబంధించిన పనులకు పిఎసిఎస్ చైర్ పర్సన్ అయినంపూడి బంగారు రాజు (మణిరాజు) పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఈ కాలువ సమస్య ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పెడుతూ వచ్చేదని అటువంటి సమస్యను గడపగడప ద్వారా పరిష్కరించుకోవడం అవకాశం దొరికిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయినంపూడి సురేష్ రాజు పాము నాగేష్ మోలి శ్రీను సర్పంచ్ కుమారుడు సూరిబాబు దువ్వ డ నానాజీ పాపారావు సూరి శీను తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అనిత

ఎస్.రాయవరం, నవంబర్ 5, ప్రభాతవార్త



గత నెల 17న బస్సు బోల్తా పడిన ఘటనలో గాయపడిన కుటుంబాలను పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత పరామర్శించారు. ఆదివారం ఉదయం గుడివాడ శివారు కొత్తపోలవరం గ్రామంలో బాధిత కుటుంబాలను కలుసుకుని పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. గత నెల17న కొత్త పోలవరం గ్రామానికి చెందిన సుమారు 23 మందితో కూడిన యాత్రికుల బస్సు తిరుపతి బయలుదేరింది. నెల్లూరు జిల్లా, నాయుడుపేట వద్ద బస్సు రోడ్డు ప్రక్కకు ఒరిగిపోయి బోల్తా పడడంతో యాత్రీకులు తీవ్రగాయాలపాలయ్యారు. బాధితులకు తెదేపా అండగా ఉంటుందని అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈమె వెంట తెదేపా జిల్లా కార్యదర్శి కోన అప్పలరాజు, మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ అధ్యక్షుడు నల్లపరాజు వెంకటరాజు, కురందాసు శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా హామీలు గాలి కొదిలేసిన ప్రభుత్వాలపై సమరభేరి

ఎస్.రాయవరం, నవంబర్ 5, ప్రభాతవార్త



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమరభేరి మోగించినట్లు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె లోకనాధం తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం అడ్డురోడ్డు జంక్షన్‌లో వ్య!!కా!! సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సత్యన్నారాయణ అధ్యక్షతన జరిగిన ప్రజా రక్షణభేరి బస్సు యాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కాయన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని మరచిన ప్రభుత్వాలు, అంబానీ, అదానీ సేవల్లో తలమునకలై ఉన్నాయన్నారు. ప్రధానంగా పేదలకు రెండు ఎకరాల భూమి ఇవ్వాలని, ఎన్ఏఓబి సమస్యలు పరిష్కారం, హెటిరో కంపెనీలో స్థానికులకు డభ్బై శాతం ఉద్యోగాలుభర్తీ, వివిధ ప్రయివేటు కంపెనీలలో పని చేస్తున్న కార్మికులకు ఇరవై ఇరవైఆరువేల రూపాయల కనీస వేతనం, విద్యుత్ ఆర్టీసి ఛార్జీల పెంపు వంటి స్థానిక సమస్యలు తక్షణ పరిష్కారం కోసం ఎర్రజెండా కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన తెదేపా వైకాపా జనసేన బిజేపి పార్టీల విధానాలు ఆలోచనలన్ని ఒక్కటే అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండేది సిపియం పార్టీయేనన్నారు. ఈ నెల పదిహేనవ తేదీన విజయవాడ ఆటోనగర్ యంబి స్టేడియంలో జరిగే రాష్ట్ర సభకుప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె ధనలక్ష్మి, ఏ వి నాగేశ్వరరావు, ఎం.హరిబాబు, యమ్ ప్రభావతి, అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు వివిధ కార్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నక్కపల్లిలో జరిగిన 67వ రాష్ట్రస్థాయి హాకీ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ భీశెట్టి సత్యవతి మూర్తి దంపతులను రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ రాష్ట్రస్థాయి హాకీ నిర్వాహకుల బృందం ఘనంగా సత్కరించిన దృశ్యం. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తదితరులు ఉన్నారు.(నక్కపల్లి, ప్రభాతవార్త)

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



ఎస్.రాయవరం, నవంబర్ 5, ప్రభాతవార్త

ఆరోగ్యవంతమైన సమాజమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని డా. బిబిఆర్ ప్రజా వైద్యశాల వ్యవస్థాపకుడు ప్రజా సేవకుడు ప్రముఖ వైద్యులు బి.బంగారయ్య అన్నారు. ఆదివారం అడ్డురోడ్డులో తన ప్రజా వైద్యశాలలో పేదలకు ఉచిత వైద్యంను అందించారు. సుమారు నూట యాభై మంది పేదలకు వివిధ రోగాలకు సంబంధించిన మందులను ఉచితంగా అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి నాణ్యమైన కార్పోరేట్ వైద్యం గ్రామస్థాయిలో అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలపాలిట వరమన్నారు. ఆ స్ఫూర్తి తోనే తాను ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యమందించి ప్రాణాలను కాపాడటమే జీవిత లక్ష్యంగా తాను పనిచేస్తున్నానన్నారు. వైద్యం ద్వారా పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు పది సంవత్సరాలుగా తన బిబిఆర్ ప్రజా వైద్యశాల ద్వారా లక్షలాది మంది పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. పాయకరావుపేట ప్రజల ఆశీస్సులుంటే నియోజకవర్గంలోని నక్కపల్లి ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడంతో పాటే ట్రామా కేర్ సెంటర్, సిటి స్కాన్ ఏర్పాటు చేయించి ప్రమాదాల బారిన పడిన వారికి మెరుగైన వైద్యం అందెందుకు కృషి చేస్తానన్నారు. తనకు అధికార పార్టీ సీటు కేటాయిస్తే నియోజకవర్గంలో సుధీర్ఘ కాలంగా పేరుకు పోయిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పాంప్లెట్ల ద్వారా ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు.

# ప్రత్యేక కేంద్రాలను పరిశీలించిన వైస్ ఎంపీపీ వీసం నానాజీ

నక్కపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త



కేంద్ర ఎన్నికల విభాగం ప్రతిష్టాత్మంగా నూతన ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా నక్కపల్లి బాలికల హైస్కూల్లో ఉన్న ప్రత్యేక కార్యక్రమాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తన ఓటును ఓటర్ లిస్టులో పరిశీలించుకుని నూతన ఓటరు నమోదకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు ఉప సర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగులు బంగార్రాజు, కొల్లాటి నానాజీ ఉన్నారు.

# చరిత్ర కలిగిన హైస్కూల్‌కు ప్రహరీ గోడ నిర్మించండి : ఎంపీకి విన్నవించిన వీసం

నక్కపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలోనే చరిత్ర కలిగిన నక్కపల్లి బాలురైస్కూలు కు చుట్టూ ప్రహరీ గోడ లేక ఇబ్బందులు పడుతున్నామని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆదివారం నక్కపల్లి వచ్చిన అనకాపల్లి ఎంపీ డా.భీశెట్టి సత్యవతికి వినతిపత్రం అందజేశారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఈ హైస్కూల్ కు సక్రమమైన ప్రహరీ గోడ లేక పాఠశాల పాడుతుందని ఎంతో మంది పాఠశాలలో చదువుకొని ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని అటువంటి పాఠశాల ప్రహరీ గోల లేక అసాంఘిక కార్యకలాపాలకు రాత్రి సమయాల్లో పాల్పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎంపీ డాక్టర్ సత్యవతి ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని రామకృష్ణ హామీ ఇచ్చారు. ఆ సమయంలో అక్కడే ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట్ లక్ష్మి తో ప్రహరీ గోడ విషయమై మాట్లాడారు. ఆయనతోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, కోల్నాటి నానాజీ, గొడుగులు బంగార్రాజు, తదితరులు ఉన్నారు.

# హెటిరో ప్రతినిధులకు అభినందనలు

నక్కపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి 67వ హాకీ పోటీలు నక్కపల్లిలో జరిగిన సందర్భంలో ప్రోత్సాహం అందించిన హెటిరో ప్రతినిధులు రాజారెడ్డి, కుల్లయ్య రెడ్డి, సుబ్బారెడ్డిలను రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో బలిరెడ్డి సత్యవతి హాకీ నిర్వాహకులు బలిరెడ్డి సూరిబాబు కోల్నాటి తాతాజీలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు అందించిన సేవలు చైర్మన్ రాజ్యసభ సభ్యులు, డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణ నిర్మాణానికి సహకరించి పరిస్థితుల ను గుర్తు చేస్తూ వారిని అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, మాజీ సర్పంచ్ ఎల్లెటి సత్యనారాయణ, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, కోల్నాటి నానాజీ తదితరులు ఉన్నారు.



# ప్రజారక్షణకై పోరు బాణాలై పోరాడుతాం

## అసమర్థ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుతాం -ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

మోతుగూడెం, నవంబరు5, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ఆదివారం చింతూరు మండలానికి చేరుకుంది. తులసి పాకాల గ్రామం వద్ద బస్సు యాత్ర రథసారధి రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బృందానికి గిరిజన మహిళలు హారతి పట్టి తిలకం దిద్ది పూలమాలలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. మన్నె ప్రాంత సమస్యలు తీర్చాలని మన్యం గిరిజనులు సాంప్రదాయ ఆయుధాలైన విలంబలను అందజేసి ప్రజా సమస్యలపై ప్రజారక్షణ భేరి బస్సు యాత్రతో సమస్యలపై బాణం ఎక్కువ పెడతామని రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. అనంతరం చింతూరు మండల కేంద్రానికి చేరుకున్న బస్సు యాత్ర బహిరంగ సభలో చింతూరు మండల కార్యదర్శి సేసం సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ శిలాఫలకాలు ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడమే తప్ప ఒక్క పథకం కూడా పూర్తి కాలేదని సమాధులను తలపిస్తున్న చందంగా నేడు శిలాఫలకాలు వెక్కిరిస్తున్నట్లుగా ఉన్నాయని అన్నారు. 2014 సంవత్సరంలో చింతూరు డిగ్రీ కళాశాల శిలాఫలకం వేసి ఆరు సంవత్సరాల అవుతున్న కానీ నేటికీ పూర్తి కాలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కడ అభివృద్ధి కాన రావట్లేదని అన్నారు. కమ్యూనిటీ ఆసుపత్రి కంటే హీనంగా ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి నెలకొందని రోజుకు రెండు వందలు ఓపి పేషెంట్లు ఆసుపత్రికి వస్తున్నారని సరిపడా బెడ్లు కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. గైనకాలజిస్ట్ తదితర సిబ్బంది కొరత ఉందని ఏజెన్సీ అభివృద్ధికి కేటాయించే నిధులు ఎవరు మింగుతున్నారు అని ప్రశ్నించారు. నాటి ముఖ్యమంత్రి పోలవరం విషయంలో నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేసి పరిహారం ఇస్తామని చెప్పి మాట తప్పారని. అదేవిధంగా ఇప్పుడున్న ముఖ్యమంత్రి మాట తప్పను మడమ తిప్పను అని చెబుతూనే ఐదు లక్షల పరిహారం చెల్లిస్తానని హామీ ఇచ్చి ఐదేళ్లు కావస్తున్న దాని ఊసే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపులో సుమారు 100 గ్రామాలు ముంపుకు గురి అవుతుంటే కేవలం కొత్తగా 18 గ్రామాలనే ముంపులో జాబితాలో చేర్చడం అన్యాయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేయకపోగా గిరిజనుల అటవీ హక్కుల చట్టాలు. గిరిజనులకు భూమికి అండగా ఉన్న 1/70 చట్టాన్ని కూడా లేకుండా చేసేందుకు కుటలు పన్నుతున్నాయన్నారు. ఆనాడు సిపిఎం ఎమ్మెల్యే సున్నం రాజయ్య మీడియం బాబురావు ఎంపీలు కలిసి పార్లమెంటులో అటవీ హక్కుల చట్టం పోరాడి సాధించుకున్నారని వారి పోరాట ఫలితమే నేడు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు వారి భూములకు కవచంగా ఉందన్నారు. పోలవరం పునరావాసం పరిహారం ప్యాకేజీ నిర్వాసితులకు అందజేసిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేయాలని గతంలో సిపిఎం చేపట్టిన పాదయాత్ర ఎంతో మందిని చైతన్యవంతం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో 12 వేల కోట్ల రూపాయల నుండి 15వేల కోట్ల వరకు కేటాయించినట్లు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని అటవీ హక్కుల చట్టాన్ని కాలరాశి అదానికి అంబానీకి భూములను కట్టబెట్టి హైవే రోడ్లను కాంట్రాక్టులకు ఇచ్చి దోపిడీకి పాల్పడుతుందని అన్నారు. రానున్న కాలంలో మరిన్ని ప్రజా ఉద్యమాలు సిపిఎం పార్టీ చేపడుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆగడాలు మోసాలు చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అనంతరం ఆశ వర్కర్లు అంగన్వాడి సిబ్బంది సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిలో సుందర్ రాష్ట్ర కమిటీ సభ్యులు దండాల సుబ్బారావు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రాష్ట్ర కమిటీ సభ్యులు అశోక్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బప్పెన కిరణ్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగరాజు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లపు వెంకట్, నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావుచ మహిళా సంఘం నాయకులు సుబ్బమ్మ మాజీ జడ్పిటిసి మురం రంగమ్మ, పోడియం లక్ష్మణ్ ఎంపీటీసీ వేక రాజ్ కుమార్, సవలం నారాయణ, మొత్తం మడకం చిన్నయ్య, పల్లపు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ

గాజువాక, నవంబర్ 5,ప్రభాతవార్త




లాభం ఆశించకుండా సేవ చేయటం తోనే జీవితం ధన్యమవుతుందని సత్యసాయి కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ ఎస్.అరుణ కుమార్ పట్నాయక్ అన్నారు. అగనంపూడి సత్యసాయి భజన మండలి 17వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవే లక్ష్యంగా సత్యసాయి సంస్థలు ముందుకు సాగుతున్నాయన్నారు. సేవ చేయటంలో ఉన్న ఆనందం ఎక్కడ ఉండదని, సత్యసాయి ఆధ్వర్యంలో ప్రపంచంలోని ప్రతి చోట సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. విద్యా, వైద్యం, మౌళిక సదుపాయా లు లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్య వెంకటరమణారెడ్డి, విందుల వెంకటరమణ, బలిరెడ్డి సత్యనారాయణ, గజేంద్రరావు, కెఎస్ఎన్.రాజు, జి.రామకృష్ణ, విందుల పైడినాయుడు, ఎస్ కెఆర్ కె.రాజు, విందుల రామారావు, ఎల్వీ రామన్, విందుల వరహాలు, బీర బాబురావు, ఎస్ఎం.కృష్ణమూర్తి, డీఏవీ, సన్యాసిరాజు, గంగవరం గోపి పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడిన నిందితుల అరెస్టు

నక్కపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని ఒక ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితుడిని నక్కపల్లి పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్సై ఏ.విభూషణరావు స్థానిక పాత్రికేయులకు తెలుపుతూ మండలంలోని కాగిత గ్రామంలో ఒక ఇంట్లోని ఆగస్టు 18వ తేదీన అల్లూరి సీతారామ రాజు జిల్లా రాజవొమ్మంగి మండలం గడువుకుర్తి గ్రామానికి చెందిన జర్త బాబులు ఈ చోరీకి పాల్పడి తులం బంగారం తీసుకెళ్లినట్లు గుర్తించిన మీదట విచారణ అనంతరం వేలిముద్రల ఆధారంగా అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని నిందితుడు బాబుల్ రెడ్డి నాలుగు చోరీ లకు పాల్పడినట్లు అందులో నాలుగు చోరీలు నక్కపల్లి లోనే చేసినట్లు గుర్తించడం జరిగిందని చెప్పారు. ఈ చోరీలకు పాల్పడిన బాబుల్ రెడ్డిని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# వంజంగి హిల్స్‌కు పోటెత్తిన పర్యాటకులు

## వంజంగి రహదారి పొడవునా వాహనాలు రద్దీ





పాడేరు,నవంబర్5,ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రం పాడేరు మండలం వంజంగీ హిల్స్ ప్రకృతి అందాలను అలాగే మంచు మేఘాల నుంచి ఉదయించే సూర్యుని క్రాంతి కిరణాల దృశ్యాలను..దీవులను తలపించేలా అందమైన కొండలు తిలకించడానికి ఆదివారం ఉదయం వేలాది మంది పర్యాటకులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. దీంతో వంజంగీ హిల్స్ అంతా పర్యాటకులతో పోటెత్తింది. అంతేకాకుండా వంజంగీ రహదారి పొడవునా పర్యాటకుల వాహనాలతో కిక్కిరిసి పోయింది.ఆదివారం వంజంగీ హిల్స్ లో అందరినీ తన్మయం చేసేలా ప్రకృతి అందాలు కనువిందు చేశాయి.


# పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ ఆలయ అభివృద్ధికి, శ్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరుకు అరకు ఎంపీ మాధవికి వినతి

పాడేరు, నవంబర్ 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో ఉన్న స్మశాన వాటికని అభివృద్ధి చేయాలని, అలాగే ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవము శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయవలసిందిగా అరుకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవిని విశాఖలో కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు తెలిపారు. వీటికి ఎంపీ మాధవి సానుకూలంగా స్పందించి తప్పకుండా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని అలాగే పాడేరు శ్మశాన వాటిక అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారని అయన తెలిపారు. అలాగే ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవము శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయవలసిందిగా పార్లమెంటు సభ్యురాలు గోడ్డేటి మాధవిని, నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివప్రసాద్‌ని కోరామన్నారు. పాడేరు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల వెంకటరత్నం, కుర్తాడి రామారావు, కొట్టగుల్లి పోతురాజు, పలాసి బాలన్న తదితరులు ఎంపిని కలిసిన వారిలో ఉన్నారు.

# గంజాయి తోటలు ధ్వంసం



పాడేరు,నవంబర్5,ప్రభాతవార్త

పాడేరు మండలం వంతాడపల్లి పంచాయతీ సప్పిపుట్టు గ్రామం శివారులో గంజాయి సాగు చేస్తున్న సప్పిపుట్టు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని 20 సెంట్లు గంజాయి పంటను ధ్వంసం చేయటం జరిగిందని పాడేరు పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ జి.లక్ష్మణరావు ఆదివారం తెలిపారు. గంజాయి సాగు చేసిన మర్రి రామారావు, వంతల బాసురావుల మీద కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించామన్నారు.

# భూలోకమాంబ పంచ రాత్రి మహోత్సవముల పోస్టర్ ఆవిష్కరణ



యలమంచిలి, నవంబర్ 5, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తులసి నగర్‌లో వేంచేసి ఉన్న భూలోకమాంబ పంచ రాత్రి మహోత్సవముల పోస్టర్ ఆవిష్కరించిన విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ మున్సిపల్ చైర్‌పర్సన్ రామాకుమారి ఉత్సవ కమిటీ సభ్యులు. దీపావళి రోజు నుండి నాగుల చవితి రోజు వరకు ప్రత్యేక దీపాలంకరణతో, నాగుల చవితి రోజున భారీ స్థాయిలో స్టేజ్ ప్రోగ్రాములతో ఉత్తరాంధ్రలోనే ప్రసిద్ధిగాంచిన భూలోకమాంబ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు ఆదివారం ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జానకిరామ్, ఆడారి సత్యనారాయణ, శ్రీను శేషు పాల్గొన్నారు

## 51వ వార్డులో ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్



మాధవధార, నవంబర్ 5, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు ఇన్చార్జి చిక్కాల విజయబాబు సూచన ప్రకారం 51వ వార్డులో సనపల కీర్తి ఆధ్వర్యంలో ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ అవుతున్న సెంటర్లకు వెళ్లి అక్కడ లిస్టును పరిశీలించి ఒక్కొక్క బూతులో కొనేసి ఓట్లు యాడ్ అయినవి డిలీట్ అయినవి వెరిఫికేషన్ చేసామని కొంతమందికి కొత్త ఓటుకు ఫామ్ సిక్స్ కూడా తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న వాళ్లు యూనిట్ ఇన్చార్జి బొడ్డేపల్లి లలిత బూత్ ఇన్చార్జిలు ధవళకుమారి పేడాల లలిత కుమారి మట్టా ప్రమీల రావు పోలమ్మ అందరం కలిసి వెళ్లి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ చేసుకున్నామన్నారని తెలిపారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



యలమంచిలి, నవంబర్ 5, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పులపర్తి గ్రామంలో ఆదివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యలమంచిలి నియోజకవర్గ ఇంఛార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేరు చెప్పి ప్రజలను దోపిడీ చేస్తుందని, నిత్యావసర సరుకులు, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ఈ ప్రభుత్వం సామాన్య ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందని, ఈ సైకో ప్రభుత్వానికి అంతిమ రోజులు దగ్గర పడ్డాయని, త్వరలోనే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రామరాజ్యం వస్తుందని, 2024 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి వర్గానికి, ప్రజలకు సంక్షేమ పథకాలు, ఫలాలు అద్భుతాయని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి మద్దతు తెలిపి చంద్రబాబు నాయుడు మరలా ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయబాబు, జిల్లా అధికార ప్రతినిధి కాంద్రకోట చిరంజీవి, క్లస్టర్ ఇంచార్జ్ ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, రాష్ట్ర అంగన్వాడి సంఘం ఉపాధ్యక్షులు రాజాన నారాయణమ్మ, ఊడి రామకృష్ణ, కరణం వెంకటేష్, దేవుళ్ళు, శ్రీను, కాంద్రకోట గణేష్, దేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గోదావరి జిల్లాల సమతా సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



వి.ఆర్.పురం,నవంబర్ 5, ప్రభాతవార్త

26న కాకినాడలో జరిగే గోదావరి జిల్లాల సమతా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని, ఎస్సి, ఎస్టి హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గరికిముక్కు సుబ్బయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని చింతరేవుపల్లి, రేఖపల్లి, వడ్డిగూడెం గ్రామాలలో 26న జరగనున్న సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడారు. గణపతి ముని సమతా సందేశంకు నూరేళ్ల పూర్తయిన సందర్భంగా ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గోదావరి తీర ప్రముఖ సాహితీవేత్త, సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు దంపతులు, సామాజిక సంస్కర్త దానశీలి పిఠాపురం జమిందార్ వనవాసుల ఆర్థిక అభివృద్ధికి బాలానంద స్వామి కృషి చేశారన్నారు. అప్పట్లో అల్లూరి సీతారామరాజు ఆధ్యాత్మిక సాధకులు ముమ్మిడివరం పెద్ద, చిన్న బాలయోగులను సమైక్యపరిచి స్వాతంత్ర ఉద్యమం వైపు నడిపించారాన్నారు. సమతా సమాజ స్థాపనకు ఎందరో కృషి చేశారన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ, వారి మార్గాన్ని అనుసరించడం మన బాధ్యతన్నారు. కార్యక్రమంలో ఎస్.ఎస్.ఎఫ్ మండల ధర్మప్రచారక్ శ్రీరామకృష్ణయ్య, డివిజన్ కన్వీనర్ నోముల శ్రీనివాస్, కూనవరం ధర్మప్రచారక్ గీదా శ్రీనివాస్, వడ్డనపు సత్యనారాయణ, ముత్యాల పవన్ కుమార్, రాంగోపాల్, బొర్రా దుర్గాప్రసాద్, హరినాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై యూటిఎఫ్ ది రాజీలేని పోరాటం



వి.ఆర్.పురం, నవంబర్ 5, ప్రభాతవార్త

మండల ఉపాధ్యాయ సమస్యల పట్ల యూటిఎఫ్ రాజీలేని పోరాటాలు సాగిస్తుందని, ఆ సంఘం జిల్లా కార్యాదర్శి పి.కృష్ణయ్య స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రం వి.ఆర్.పురంలో యూటిఎఫ్ జనరల్ బాడి సమావేశం జరిగింది. సమావేశంలో కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల విద్యారంగాన్ని ఈ ప్రభుత్వాలు విచ్చిన్నం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. పాఠ్య పుస్తకాల్లో మంచి, మంచి పాఠలను తొలగించి, జోతిష్యం లాంటి మూఢ నమ్మకాలను ప్రేరేపించే పాఠాలను చేర్చారాన్నారు. విద్యార్థులకు ఇలాంటి పాఠాలు భోదించటం ద్వారా, వారిలో దేశభక్తి తగ్గిపోయి మూఢ నమ్మకాలు, మత విద్వేశాలు పెరిగే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావలసిన డిఎలు, ఇఎల్‌లు జీతాలు సకాలంలో ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అనంతరం యూటిఎఫ్ నాయకత్వంతో కృష్ణయ్య, సహచర ఉపాధ్యాయుల సమస్యలను కుటుంబ సభ్యుల సమస్యగా భావిస్తానని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని ప్రమాణం చేపించారు. కార్యక్రమంలో యూటిఎఫ్ ఉమ్మడి జిల్లా ఎఫ్.డబ్ల్యు డైరెక్టర్ పి.కన్నారావు, సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.నాగేశ్వరరావు, జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రకు వస్తున్న వైసిపి మంత్రులను ప్రజా ప్రతినిధులను నిలదీయాలి : గాజువాక తెదేపా



గాజువాక, నవంబర్ 5,ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికల ముందు పాదయాత్ర చేసిన వైసీపీ నాయకులు దాదాపు వెయ్యి రోజులుగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కార్మికులు, నిర్వాసితుల చేస్తున్న ఆందోళన పట్టించుకోకుండా తమ కేసుల కోసం కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కైన వైసీపీ నాయకులు బస్సు యాత్ర సాక్షిగా గాజువాక నడిబొడ్డున విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని చర్యలు ఏమిటో ప్రజలకు స్పష్టం చేయాలని గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీయస్ ముఖ్య ప్రతినిధులు సమావేశమై స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అనుకూలంగా వైసీపీ ఆడుతున్న ద్వంద వైఖరిని తప్పుబట్టారు. శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి చిత్తశుద్ధి ఉంటే 4 సంవత్సరాల 8 నెలల కాలంలో గాజువాకలో జరిగిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీయస్ ప్రధాన కార్యదర్శి కోరాయి నాగార్జు, స్టీల్ టీడీపీయస్ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి, రాష్ట్ర టీడీపీయస్ ఉపాధ్యక్షులు గుమ్మడి నరేంద్ర, గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు తమిరి శివప్రసాద్, జిల్లా పార్టీ కార్యదర్శి విజ్జపు కొండబాబు జిల్లా టీడీపీయస్ ఉపాధ్యక్షులు, విజ్జపు అప్పలనాయుడు, టీడీపీయస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితులపై దాడులను అరికట్టాలి




మునగాడ నవంబర్ 5,ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 62వ వార్డు ప్రకాష్ నగర్ ఏడు గుళ్ళ కూడలిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి ఆధ్వర్యంలో దళిత నాయకులతో కలిసి రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. నిరసనకి ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివారం చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి మాట్లాడుతూ దళిత యువకుడిని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన దళిత యువకుడైన కాండ్రు శ్యామ్ కుమార్ ను హరీష్ రెడ్డి నిర్బంధించి అతనిపై దాడి చేయడమే గాక దాహం వేసి మంచినీళ్లు అడిగితే మూత్రం పోసి అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత ఓట్లతో గద్దె నెక్కి తీరా గెలిచినాక దళితులపై అనేవిధంగా అరాచకాలు ప్రోత్సహిస్తున్న వైకాపా ప్రభుత్వం,ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తిరుకోటి చైతన్య, నంది కోళ్ల శ్రీధర్, ఎంపల్ల రామబాబు, గంగాధ దుర్గ, ఇమిడి సెట్టి శ్రీకాంత్, కొత్తపల్లి అప్పారావు, బొడ్డపాటరాజు, రౌతు కుమార్, సిద్ధార్థ, కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టీడీపీ పార్టీలు కలిసి పోటీ చేస్తాయి

### మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం



మునగపాక నవంబర్ 5 ప్రభాతవార్త

మునగపాక జనసేన పార్టీ కార్యాలయంలో యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి సుందరపు విజయకుమార్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపి పార్టీలు కలిసి పోటీ చేస్తాయని పేర్కొన్నారు. మండల, గ్రామ కమిటీలలో కలిసి పని చేయాలని జనసైనికులను కోరారు. ప్రతి గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక కిట్లను పంపిణీ చేయాలని తెలిపారు. అలాగే గ్రామాల్లో బూత్ కమిటీ సభ్యులను నియమించడం జరుగుతుందని అన్నారు. మండల జనసైనికులు ప్రతి ఒక్కరూ పార్టీకి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పి. శ్రీనివాసరావు, కార్యదర్శి కె చంద్రమోహన్, ఉపాధ్యక్షులు పొలిపిరి రాము, మొల్లేటి ఆనంద్, చొప్పా శ్రీను, పుల్లా శ్రీను, ఆదారి శ్రీకాంత్, పోలమర శెట్టి అప్పలనాయుడు, మండల జనసైనికులు అభిమానులు పాల్గొన్నారు.

## 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించిన పాడేరు డిగ్రీ విద్యార్థి



పాడేరు,నవంబర్ 5,ప్రభాతవార్త

గోల్డ్ మెడల్ సాధించిన తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన లిసౌత్ జోన్ జూనియర్ అథ్లెంటిక్ నేషనల్ ఛాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో జరిగిన స్పోర్ట్స్ మీట్లో 200 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించిన సింహాచలం నాయుడుకు గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బూడిదే సుమన్ అధ్వర్యంలో గిరిజన విద్యార్థి సంగ్ భవనంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. వివిధ రాష్ట్రలవారీగా జరిగిన ఈ క్రీడా పోటీలో రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని సింహాచలం నాయుడు సాధించాడు. గోల్డ్ మెడల్ సాధించిన సింహాచలం నాయుడు ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఉన్నతశిఖరాలను అధిరోహించలని సుమన్, ఎస్‌యు నాయకులు ఆకాక్షించారు. గోల్డ్ మెడల్ సాధించిన సింహాచలం నాయుడు పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళశాలల్లో తృతీయ సంవత్సరం విద్య నభ్య సిస్తు గతంలో కూడా నాయుడు ఎన్నో మెడల్స్ సాధించాడు. ప్రథమ సంవత్సరంలో స్టేట్‌లో 200 మీటర్స్‌కు బ్రోజ్ మెడల్ సాధించాడు. ద్వితీయ సంవత్సరంలో ఇంటర్ యూనివర్సిటీ 100 మీటర్స్‌కి ఓల్డ్ మెడల్ సాధించారు 200 మీటర్స్‌కి సిల్వర్ మెడల్, తృతీయ సంవత్సరంలో జూనియర్ ఇంటర్ డిస్టెన్స్ స్టేట్ నీటిలో 100 మీటర్లకు సిల్వర్ 200 మీటర్లకు సిల్వర్ సాధించాడు. ఈ కార్యక్రమంలో జీఎస్‌యు జిల్లా సెక్రెటరీ బూడిదే మాధవ్ రావు, జిల్లా సభ్యులు మణుగూరు బాబుజి, అనిల్, మన్మధరావు, కామరాజు జగదీష్, ఉదయ్ కృష్ణారావు దానియల్ రెడ్డి తదితర జివిఎస్‌యు నాయకులు పాల్గొన్నారు.

నర్సీపట్నం నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్డ్ రాజాన వీర సూర్యచంద్ర డిమాండ్ చేశారు. ఆదివారం నర్సీపట్నం మండలం మొండికండి, అమలాపురం, వేములపూడి ప్రాంతాల్లోని వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎండిపోయిన వంటను పరిశీలించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ తాండవ జలాశయం ఆధారిత కృష్ణాపురం, మొండికండి తదితర గ్రామాల్లో వరి పొలాలు నీరు లేక బీటలు వారి ఎండిపోతున్నాయన్నారు. ఎకరానికి 40వేల పైగా పెట్టుబడి పెట్టిన పంట కళ్లముందే ఎండిపోతుందన్నారు. ఈ ఏడాది. వర్షాలు తగిన మోతాదులో లేక పంటలు పోయాయని, మండలాలను కొలమానంగా పరిగణించి జిల్లాలో కరువు లేదని జిల్లా అధికార యంత్రాంగం చెబుతున్నారన్నారు. స్థానిక శాసనసభ్యుల నిర్లక్ష్యం కారణంగా తాండవ జలాశయం గేట్లు మరమ్మత్తులు చేయకపోవడంతో వేల క్యూసెక్కుల నీరు వృధాగా పోయిందన్నారు. దీంతో పంట పొలాలకు నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ముఖ్యంగా నాతవరం, నర్సీపట్నం మండలంలో పొట్ట దశకు వచ్చిన పంట నష్టపోయిందన్నారు. తక్షణమే నియోజకవర్గంలోని నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఈ నెల 8న రైతులతో కలిసి నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు మొదలుకొని కోతల వరకు ఒక యుద్ధం చేస్తున్నారన్నారు. తాండవ రిజర్వాయర్ గేట్లకు మరమ్మత్తులు చేయకపోవడంతో రైతులు పంట నష్టపోయారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే గతంలో తాండవ చైర్మన్‌గా ఉన్నప్పటికీ కనీసం ముందస్తు అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ నాయకులు బంగారు నాయుడు, నాతవరం మండల సీనియర్ నాయకులు మాకిరెడ్డి టలు, రైతులు పాల్గొన్నారు.

## వాలంటీర్ కుటుంబానికి 5లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



నర్సీపట్నం నవంబర్ 5, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డుకు చెందిన ముడుగు దేవయ్య అనే యువకుడు వాలంటీర్‌గా పనిచేస్తూ కరోనా సమయంలో బైక్ ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో వారి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 5లక్షలు చెక్కు మంజూరైంది. ఈ మేరకు ఆదివారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ బాధితుడి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్లాసుమేట్‌కు ఆర్థిక తోడ్పాటు అందించిన 92 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు



గొలుగొండ, నవంబర్ 5, ప్రభాతవార్త

జోగుంపేట హైస్కూల్లో 1992 టెన్త్ ముగించుకున్న అప్పటి విద్యార్థులు తమ తోటి క్లాస్మేట్స్‌కు ఆర్థిక తోడ్పాటును అందించారు. గత ఆదివారం జోగంపేట హైస్కూల్లో కలిసిన పూర్వ విద్యార్థులు తమ క్లాస్మేట్స్‌లో ఎవరైతే ఆర్థికగా వెనకబడి ఉన్నారో గుర్తించుకొని మిగిలిన విద్యార్థులు కొంత నిధిని సమకూర్చి వారికి తోడ్పాటు అందించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఈ ఆదివారం గొలుగొండ పరిసర ప్రాంతాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు కలిసి తన బ్యాచ్మెట్లకు ఆర్థికంగా తమవంతు సహకారం అందించాలని నిర్ణయంతో క్లాస్మేట్స్ అయినా రావాడ అప్పారావుకు రోడ్డు ప్రమాదం జరిగి బెడ్ రెస్ట్ లో ఉన్నాడు. అర్జున్‌రావు, అల్లంపల్లి మాణిక్యం లకు ఆర్థిక తోడ్పాటును తమ వంతు కృషిగా అందించారు. తమ బ్యాచ్ మేట్స్ 91 మంది పదో తరగతి వరకు కలిసి చదువుకున్నామని, అప్పటి ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా తమంతా ఒకే విధంగా ఉండాలని ఆలోచనతో ఈ చిరు ప్రయత్నం చేస్తున్నామని పూర్వ విద్యార్థులు తెలిపారు. క్లాస్మేట్స్‌లో ఇప్పటివరకు అందుబాటులో ఉన్న విద్యార్థులు ద్వారా సమకూర్చిన నిధితో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పూర్వ విద్యార్థులు వరహాల నాయుడు, యొక్క అప్పలస్వామి నాయుడు, పోతల వెంకు నాయుడు, ధారబాబు, నారాయణరావు, గుడివాడ శ్రీనివాస్, జామి నానాజీ, భీమిరెడ్డి సత్యనారాయణ హాజరయ్యారు. మిత్రుడు రావాడ అప్పారావుకు మిత్రుల సహాయంతో చెట్టిపల్లిలో ఉన్న తన ఇంటికి వెళ్లి క్లాస్మేట్స్ తరఫున ఆర్థిక తోడ్పాటును అందించడం జరిగింది. ఉదయం అల్లం పల్లి మాణిక్యంకు, అర్జున్ రావుకు మనం సహాయం అందించడం జరిగింది. రావాడ అప్పారావు వద్దకు వరహాల నాయుడు జొక్కు అప్పల స్వామి నాయుడు, జాం నానాజీ, సత్యనారాయణ వెళ్లడం జరిగింది.

## పల్లావూరు గ్రామంలో కిడ్నీ బాధితునికి సహాయం




గొలుగొండ, నవంబర్ 5, ప్రభాతవార్త

గొలుగొండ మండలం నాగాపురం పంచాయతీ పల్లావూరు గ్రామంలో కిడ్నీ బాధితులు పల్లా లోవబాబుకు బిజెపి నాయకులు అండగా నిలిచారు ఈ మేరకు ఆదివారం గొలుగొండ మండల బీజేపీ అధ్యక్షుడు చందకగౌరీ నాయుడు తన సొంత నిధులతో నెలరోజులు సరిపడే నిత్యావసర సరుకులు కొంత నగదును అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు జగన్నాధం, అల్లూరి జిల్లా గిరిజన మెర్చా జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సాంబశివరావు పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి వస్తే మహిళలలే మహారాణులు

### మండల టిడిపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు



మునగపాక నవంబర్ 5, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మహా శక్తీ పథకం అమలు కావాలంటే టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలలే మహారాణులని మండల టీడీపీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు అన్నారు.మండలంలో మల్లవరం గ్రామంలో నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే తల్లికి వందనం 11 ద్వారా ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడానికి దీపం పథకం చంద్రబాబు ప్రవేశపెట్టారని అన్నారు.ప్రతి స్త్రీ కి ఆడబిడ్డ నిధిగా 1500 ఇవ్వడం జరుగుతుందని అన్నారు.జిల్లా నలుమూలల్లో ఎక్కడికి వెళ్లినా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉచితమని ఆయన అన్నారు.టీడీపీ ప్రవేశపెట్టిన 6 పథకాలును ప్రజలలోకి తీసుకువెళ్లి 2024లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసే విధంగా కృషి చేస్తాయని కోరారు. క్లస్టర్ ఇంచార్జ్ మొల్లేటి సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జ్ మొల్లి వెంకి నాయుడు, మల్లవరం గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు ఇందల రమణబాబు, పొదుగు లక్షణరావు,మండల బీసీ సెల్ అధ్యక్షులు మొల్లి అప్పలరాజు, మండల సీనియర్ నాయకులు కాంద్రేగుల నూక అప్పారావు, ఇందలగణేష్, అమరపల్లి శ్రీనివాసరావు, రాయి నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు సూరిశెట్టి రాము, మొల్లి అప్పలరాజు నాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



మాడుగుల నవంబర్ 5, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎంకే వాళ్లపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం మాడుగుల మండల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎం మహాలక్ష్మి నాయుడు ఎన్నికల పరిశీలకునీగా హాజరవుగా, ముఖ్యఅతిథిగా పూర్వపు రాష్ట్ర కార్యదర్శి బి వెంకటపతి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, నూతన విద్యా విధానం మార్పులు వంటి వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం నూతన పాలకవర్గ ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా పిఎస్ ప్రకాష్, అధ్యక్షులుగా కే బంగారయ్య, ప్రధాన కార్యదర్శిగా జి శివకుమార్, ఉపాధ్యక్షులుగా ఎస్ఎన్‌వి డి.సూర్యనారాయణ, ఈవీఎస్ అన్నపూర్ణ, ఎస్ జగన్ మోహన్, బి ఎస్ వి ప్రసాద్ ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్సులుగా ఆర్ జగన్నాథ రావు, ఎం శివాజీ, కే ఉష, ఏ బాలకృష్ణ చార్యులు, అల్లంగి నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్‌గా పి సూరిబాబు, డి అనిల్ కుమార్ పి శ్రీనివాస్, టిబి సరోజ, సి హెచ్ ఎస్ ఆర్ ఆచార్యులు, కసిరెడ్డి ప్రసాద్ ఎన్నికయ్యారు. మండల ఉపాధ్యాయులు అందరూ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అలాగే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సూర్ రెడ్డి జగన్మోహన్ ను ఈ సందర్భంగా సాలులతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉపాధ్యాయ ఉద్యమ నేత కే కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ వింగ్ ఆత్మీయ సమ్మేళనం



చోడవరం, నవంబర్ 5, ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలో 2009వ సంవత్సరంలో నియామకమైన వివిధ కేటగిరిలో గల పోలీస్ సిబ్బంది ఆదివారం అనకాపల్లి బొజ్జన్న కొండ వద్ద పోలీస్ వింగ్ పేరుతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. వీరు బాధ్యతలు చేపట్టి 15 సంవత్సరంలో అడుగు పెట్టిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చోడవరం పోలీస్ ప్రతినిధులు తెలిపారు. గల పోలీస్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యి పోలీస్ డిపార్ట్మెంట్ లోనికి రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి మొత్తం ఉమ్మడి జిల్లా నుంచి కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్లు సుమారు 180 మంది వరకు పాల్గొని పాత జ్ఞాపకాలు, తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. కొద్దిసేపు తమ డ్యూటీలను పక్కనపెట్టి పోలీసు ఆలోచనలకు కామ పెట్టి మనసు విప్పి మాట్లాడుకున్నారు. భవిష్యత్తులో ఇంకా ఏలాంటి సేవా కార్యక్రమాలు చేయాలన్న విషయంపై చర్చించుకున్నారు. ఎల్ రాము, ఎం కూర్మ రావు, శ్రావణ్ కుమార్ తదితరులు ప్రత్యేక పర్యవేక్షణ జరిపి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమానికి ఆలోచన చేసి రూప కల్పన చేసిన నిర్వహకులను మిగిలిన సభ్యులంతా అభినందించారు.

## ఎస్సీ సామాజిక భవనానికి నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం



మాడుగుల, నవంబర్ 5, ప్రభాతవార్త

మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారం శివారు కొండయ్య పాలెం ఎస్సీ కాలనీలో సామాజిక భవన నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు 5 లక్షలు రూపాయల నిధులను మంజూరు చేశారు. దీంతో ఆనందం వ్యక్తం చేస్తూ తమ కాలనీలో సామాజిక భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని తారువలో వీరవిల్లి సహకార సంఘ అధ్యక్షుడు కోరుకొండ చెల్లంనాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కార్యకర్తలు ఆదివారం సాయంత్రం దారువా క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లగందు మహాలక్ష్మి నాయుడు, చిక్కాల అప్పారావు, రాజారామ్, శ్రీను, బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం



మాడుగుల నవంబర్ 5, ప్రభాతవార్త

రెండు రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం మాడుగుల నియోజకవర్గంలో ఆదివారంతో ముగిసింది. మొత్తం నాలుగు మండలాల్లో కూడా ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు చేపట్టారు. నియోజకవర్గ ఎన్నికల ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి జే మాధవి, తహసీల్దార్ పివి రత్నం. మాడుగులతో పాటు వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. మాడుగుల మండలంలో ఉప తహశీల్దార్ సత్యనారాయణ, ఎన్నికల సీనియర్ సహాయ అధికారి పూర్ణయ్య తదితరులు కూడా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. నియోజవర్గంలో మొత్తం 235 పోలింగ్ కేంద్రాలో 362 మంది నూతన ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. అలాగే ఫారమ్ 7లో 80 మంది, ఫారం 8లో 164 మంది నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 25 మంది వీఆర్వోలు, 32 మంది ఏఈఆర్వోలు, 234 మంది సూపర్వైజర్లు విధులు నిర్వహించారు.

## ఘనంగా మోదమ్మ ఘటాల పండుగ



మాడుగుల నవంబర్ 5, ప్రభాతవార్త

మాడుగుల ప్రాంతం ఇలవేలుకు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మాడుగుల మోదకొండ అమ్మవారి ఘటాల పండగ ఆదివారం దోర్ల వీధివాసులు ఘనంగా నిర్వహించుకున్నారు. 110 ఘటాలతో వీధి వాసులంతా పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి అమ్మవారి ఆలయానికి చేరుకొని ఘటాలు సమర్పించి మొక్కులు తీసుకున్నారు. మాడుగుల గ్రామంలో ప్రతి వీధి వారు అమ్మవారి పండుగను జరుపుకోవడం గత కొన్నాళ్లు నుంచి ఆనవాయితీగా వస్తుంది. దానిలో భాగంగానే గొర్ల వీధి వాసులు కూడా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పి విజయలక్ష్మి, వార్డు సభ్యులు ఎస్ జ్యోతి,ఎస్ సత్తిబాబు, వై హేమంత్,ఆ వీడి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల వెన్నంట ఉండి పోరాటాలు చేయటమే సిపిఎం కర్తవ్యం



వి.ఆర్.పురం, నవంబర్ 5, ప్రభాతవార్త

అధికారం ఉన్నా, లేకున్నా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయటమే సిపిఎం కర్తవ్యమని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. గత నెల 30.వ తేదిన పార్వతీపురం జిల్లా, సీతంపేట గ్రామంలో ప్రారంభమైన సిపిఎం ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర ఆదివారం వి.ఆర్.పురం మండలంలో కొనసాగింది. చింతూరు మండల పర్యటన ముగించుకొని, వి.ఆర్.పురం మండలంలోకి ప్రవేశించిన బస్సుయాత్ర బృందానికి మండలంలోని చొప్పల్లి గ్రామం వద్ద, సిపిఎం మహిళా ప్రజా ప్రతినిధులు ఎంపిపి కారం లక్ష్మి, సర్పంచ్‌లు కారం బుచ్చమ్మ, పూనెం సరోజిని, వెట్టి లక్ష్మి, మాజీ ఎంపిపి సున్నం నాగమ్మలు పూలమాలలు వేసి, హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి ర్యాలీగా బయలు దేరిన బృందం అడవివెంకన్నగూడెం గ్రామంలో భద్రాచలం మాజీ ఎం.ఎల్.ఎ కుంజా బొజ్జి స్థూపానికి, సున్నంవారిగూడెం గ్రామంలో భద్రాచలం మాజీ ఎం.ఎల్.ఎ సున్నం రాజయ్య స్థూపాలకు పూల మాలలువేసి నివాళి అర్పించింది. అక్కడి నుండి రేఖపల్లి వరకు ర్యాలీ కొనసాగింది. రేఖపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద సిపిఎం మండల కార్యదర్శి సాయం చిన్న బాబు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ రావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సహాయ కార్యదర్శి కిల్లో సురేంద్ర, సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, రైతు సంఘం నాయకులు సూర్యనారాయణ, సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బాప్పిన కిరణ్‌లు మాట్లాడారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిర్లక్ష్య విధానాన్ని వారు తప్పు పట్టారు. ముంపు పేరుతో విలీన మండలాల్లో అభివృద్ధిని ఆపివేసి, నిర్వాసితులకు నరకం చూపిస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా నిర్వాసితులు మేల్కొని సిపిఎం చేస్తున్న పోరాటాల్లో భాగస్వాములు కావాలని వారు పిలుపు నిచ్చారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల నాయకులు పంకు సత్తిబాబు, వాళ్ళ కృష్ణారెడ్డి, నాళ్ళవరపు ప్రకాష్ రావు, చేరపు తాతబాబు, చల్లా హజ్రత్, సి.హెచ్ సూబ్బారావు, కదల కొండయ్యరెడ్డి, తొడం రాజు, గుండిపుడి లక్ష్మణ్ రావు, కమ్మచిచ్చు సత్తిబాబు, వడ్లాది రమేష్, కుంజా నాగిరెడ్డి, ఆసు లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ప్రజల సొంత నిధులతో రోడ్డు మరమత్తులు

గొలుగొండ, నవంబర్ 5, ప్రభాతవార్త

గొలుగొండ మండలం లింగంపేట పంచాయతీలో స్థానిక వీధి రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారడంతో ప్రజలు నడవడానికి, వారి వాహనాలు రాకపోకలు సాగించడానికి కష్టతరంగా తయారయ్యాయి. వర్షం వచ్చిన సందర్భంలో అయితే ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ఇదే సమస్యను అనేకసార్లు గ్రామ పంచాయతీ సెక్రటరీ అప్పారావు, సర్పంచ్ సంతోష్ కుమార్‌ల దృష్టికి తీసుకు వెళ్లిన, గ్రామ సభల్లో సైతం ప్రస్తావించిన ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఇంక చేసేది ఏమీ లేక సదరు రోడ్డు గుండా ప్రయాణించే గ్రామస్థులు అందరూ చందాలు కూడుకుని వారి సొంత నిధులతో మట్టినికొని, మొత్తం గుంతలు పూడ్చి సదరు రోడ్డును బాగుచేసుకున్నామని స్థానిక వార్డు మెంబర్ భర్త సందిపర్తి తాతీలు తెలిపారు. మండలంలో ఓటర్ జాబితా పరిశీలనపై అన్ని పోలింగ్ బూతుల్లో పరిశీలన అభ్యంతరాలు స్వీకరించారు. చీడిగుమ్మల పంచాయితీలో ఆర్డిఓ జయరాం సమక్షంలో ఓటర్ జాబితా పరిశీలించారు. అన్ని బూతుల్లో బిఎల్వోలు ఓటర్ జాబితాపై అవగాహనతో పాటు అభ్యంతరాలు, నమోదులు, తొలగింపులు తప్పులు సరిచేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆర్డిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా కొత్త ఓటర్ నమోదు, కొత్తగా వచ్చిన ఓటర్ లిస్ట్ పరిశీలించి గ్రామంలో ఉన్న డెత్ ఓటర్లు ను కొత్త ఓటరు లిస్ట్‌లో తొలగించలేదని గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్డీవోను అడిగారు. బిఎల్‌వోలతో చర్చించిజాబితా సవరణలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలతోపాటు సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 9న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థి ఎన్నికలు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీల్లో విద్యార్థి ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందు లో భాగంగా తెలంగాణలో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్( హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం) విద్యార్థి ఎన్నికలు ఈ నెల 9న నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) విద్యార్థి సంఘాలు వేర్వేరు ప్యానల్స్‌గా ఎన్నికల్లో పోటీ పడనున్నాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఈ రెండు సంఘాల ప్యానల్స్ ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. ఈ నెల 9న ఎన్నికలు నిర్వహించి.. మరుసటి రోజు(నవంబర్ 10న) కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు. ఎస్ఎఫ్ఐ నుంచి ప్రెసిడెంట్‌గా పీహెచ్‌డీ విద్యార్థి అయిన ఎండీ అతీఖ్ అహ్మద్ పోటీ చేస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ ప్రకటించింది. జనరల్ సెక్రటరీగా దీపక్‌కుమార్‌ఆర్య పోటీచేయనున్నాడు. వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీ, స్పోర్ట్స్ సెక్రటరీ, ఐసీసీ జీఎస్–క్యాష్ స్థానాలకు కూడా పోటీ చేయనున్నట్టు ఎస్ఎఫ్ఐ ప్రకటించింది.

# మాదిగల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృషి



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి హారీశ్‌రావు

### భవిష్యత్తులో మరింత సముచితస్థానం: మంత్రి హారీశ్‌రావు
### బిఆర్ఎస్‌కే ఎంఆర్‌పిఎస్ మాదిగల మద్దతు
### మాదిగల యుద్ధభేరిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 5, ప్రభాతవార్త:** మాదిగల అభ్యున్నతికి నిరంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆరోగ్యశాఖా మంత్రి హారీష్‌రావు స్పష్టం చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎంఆర్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమైన డిమాండ్ల సాధనకై మాదగల యుద్ధభేరి పేరుతో ఛలో ఇందిరాపార్కు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై హారీష్‌రావు మాట్లాడుతూ అన్ని రంగాలలో బడుగు బలహీన వర్గాల వారు రాణించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత సముచిత స్థానం బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు కల్పిస్తారని హామీ ఇచ్చారు. దళితులు సైతం పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, విదేశాలలో ఉన్నత విద్యలు అభ్యసించాలని, వైన్ షాపులలో పనులు చేయటం కాకుండా వైన్ షాపులకే యజమానులుగా దళితులు ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌లు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. మాదిగలకు అండగా బీఆర్ఎస్ ఎప్పటికీ ఉంటుందని, మాదిగల డిమాండ్లు ఏవైతే ఉన్నాయో అవన్నీ బీఆర్ఎస్ తిరిగి అధికారం లోకి వచ్చిన వెంటనే అమలుచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంఆర్‌పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి హారీశ్‌రావుపై నమ్మకంతో, ఈఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఎంఆర్‌పీఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని, బీఆర్ఎస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు మాదిగలంతా ఐక్యంగా బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, నాయకులు మల్లేష్ మాదిగ, బంగారి శ్రీనివాస్, ప్రవీణ్ మాదిగ, రమేష్, వి.ఎన్.లక్ష్మి, కొల్లూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్ ఎమ్మెల్యే కుమారుడిపై కేసు నమోదు

**హైదరాబాద్ (చార్మినార్), నవంబరు 6, ప్రభాతవార్త:** పాతబస్తీలో ఓ భవన నిర్మాణ యజమానిని బెదిరించిన సంఘటనలో చార్మినార్ ఎమ్మెల్యే కుమారుడు డాక్టర్ ఇంతియాజ్ ఖాన్‌పై చార్మినార్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. కాజీపుర ప్రాంతంలో చౌదరి నూతన భవ నాన్ని కొంత కాలం క్రితం నిర్మించారు. భవనం నిర్మిస్తున్న సమయంలో చార్మినార్ ఎమ్మెల్యే కుమారుడైన డాక్టర్ ఇంతి యాజ్ ఖాన్, గులాం ఖాదిర్ జిలాని అలియాస్ మన్నన్‌లు కలిసి భవనం యజమా చౌదరిని పన్నెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని ప్రచారం జరిగింది. చార్మినార్ పోలీసులు ఇద్దరిపై సుమోటో కింద కేసు నమోదు చేసి శనివారం రాత్రి డాక్టర్. ఇంతియాజ్ ఖాన్,మన్నన్‌లకు నోటీసులు ఇచ్చారు. చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ బిసినే సిఎంగా ప్రకటించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్
### బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసిల రాజకీయ మేధోమదన సమావేశం

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 5 ప్రభాతవార్త :** తెలంగాణలో 60శాతమున్న బిసిలకు ఈ నెలలో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల టిక్కెట్ల కేటాయింపులలో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు అన్యాయం చేశాయని, బిసిలకు బిఆర్ఎస్ 23, కాంగ్రెస్ 20, బిజెపి 33 టిక్కెట్లు మాత్రమే కేటాయించాయని, బిజెపి బిసిని సిఎం చేస్తానని ప్రకటించడం హర్షదాయకం, ధన్యవాదాలు తెలుపుతున్నాయని అయితే అంతటితోనే చేయి దులుపుకోకుండా బిసి కులగణన ప్రకటించాలని కోరుతూ మిగతా పార్టీలు కూడా బిసిలను సిఎంగా చేస్తామని ప్రకటించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఐఎఎస్ విశ్రాంత అధికారి చిరంజీవి, రాష్ట్రంలోని అన్నిజిల్లాల నుండి 20 బిసి సంఘాల అధ్యక్షులు, వివిధ కులసంఘాల నేతలు, మేదావులతో లక్డీకాపూల్‌లో ఏర్పాటు చేసిన బిసిల రాజకీయ మేధోమదన సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ నెల 7న జరిగే బిసి సభలో ప్రధానమంత్రి పదవి చేపట్టిన తర్వాత ప్రధానమంత్రి మోదీ మొట్టమొదటిసారిగా పాల్గొంటున్నందున ఆ సభలో ప్రధాని బిసి సిఎం పేరుతోపాటు బిసి కులగణన, మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా, బిసి రిజర్వేషన్ల పెంపు తదితర బిసిల డిమాండ్లపై ప్రకటన చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ తాము అధికారంలోకి వస్తే బిసి కులగణన చేస్తామని, మహిళా బిల్లులో బిసిలకు సబ్‌కోటా కల్పిస్తామని ప్రకటించడాన్ని స్వాగతించారు.



బిసిల రాజకీయ మేధోమదన సమావేశంలో అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవి, కులకచర్ల శ్రీనివాస్, గణేష్‌చారి, విక్రమ్‌గౌడ్ తదితరులు

చిరంజీవి మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలలో కుల, కుటుంబ తత్వం తప్ప సామాజిక న్యాయం ఉండదని, అందుకే ప్రాంతీయపార్టీలను నమ్ముకొని మోసపోవద్దని, అసలు బిసిలే ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేసుకొని ముందుకుపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవికృష్ణ, కుందారం గణేష్‌చారి, విక్రమ్‌గౌడ్, శ్యాంకుర్మ, కులకచర్ల శ్రీనివాస్, జాజుల లింగంగౌడ్, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కెసిఆర్ కుటుంబానికి కుంకుమ బరిణె

### కాళేశ్వరం ఎలా కొట్టుకుపోయిందో
### బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అలా కొట్టుకుపోతుంది
### టిజెఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రొ. కోదండారామ్

**హుస్నాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి కెసిఆర్ కుటుంబానికి కుంకుమ బరిణె అయిందని తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండారామ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర విమోచన కమిటీ మాజీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, ఉన్నత విద్యాశాఖ మండలి మాజీ చైర్మెన్ పాపిరెడ్డిలతో కలసి మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను ధరణి ఇరిగేషన్‌పై ఖర్చు పెట్టిన ప్పటికి ఎక్కడేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారయిందన్నారు. రాష్ట్రంలో నిర్మించిన కాళే శ్వరం ప్రాజెక్టు ప్రాజెక్టు కాదని కాంట్రాక్టర్ల ప్రాజెక్టు అయిందన్నారు. నిర్మిం చిన మూడు బ్యారేజీలు మేడిగడ్డ, అన్నారం, సందిళ్ల పూర్తిగా



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండారామ్

పనికిరాకుండా పోయాయని ప్రాజెక్టులో పైపైనే 25 వేల కోట్లు గల్లంత య్యాయన్నారు. ఇక హుస్నాబాద్‌లో నిర్మించిన గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిర్వాసితుల భూములను తక్కువ ధరలకు లాక్కుని పూర్తిపరిహారం పునరావాసం కోసం ప్రశ్నిస్తే పోలీస్ పహారా పెట్టి నిర్వాసితులపై లాఠీచార్జి చేయడంతోపాటు వారిపై అక్రమ కేసులు నమోదుచేసి జైలుకు పంపారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల న్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేసిన ముఖ్యమంత్రిని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతకు రాష్ట్రంలో కావాల్సిన పనులు, డిమాండ్లను తెలపగా ఆయన సంపూర్ణ మద్దతు తెలిపిన కారణంగానే కాంగ్రెస్‌కు జెఎసి తరపున మద్దతు పలికామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎలా కొట్టుకుపోయిందో వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం సైతం అలాగే కొట్టుకుపోబోతుంద న్నారు.అంతకముందు రాష్ట్ర విమోచన కమిటీ మాజీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను హు స్నాబాద్ ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయి నాయ కునిగా పని చేశానంటే అది ఎవరి దయవల్ల కాద ని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న చరి త్ర ఉన్నందునే తనకు పదవి వచ్చిందన్నారు. ఈ ప్రాంత నాయకులకు చిత్తశుద్ధి ఉంటే సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల తరహాలో హుస్నాబాద్‌ను ఎందు కు అభివృద్ధి చేయలేకపోయారో సమాధా నం చెప్పే దమ్ముందా అని సవాలు విసిరారు. ధరణి లో వెంటనే మార్పులు చేయాల్సి న అవసరం ఉందన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి సర్వదా ప్రభుత్వ అండదండలు

### గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే
### గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్

**నర్సాపూర్, నవంబరు 5, ప్రభాతవార్త:** గిరిజనులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో కృషి ఉందని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజన తండాల అభివృద్ధికి విశేషంగా




నర్సాపూర్‌లో నిర్వహించిన బంజారా గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

కృషి చేస్తుందని అదే విధంగా గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని గిరిజన సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్య వతిరాథోడ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్‌లోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో నర్సాపూర్ నియోజకవర్గ గిరిజన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన బంజారా గిరిజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్ర మానికి గిరిజన సంక్షేమ శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేం దర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఏనాడు కూడ గిరిజనుల అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభు త్వం వచ్చినప్పటి నుండి గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి సర్పంచ్‌లను చేసిందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పటి నుండి 24 గంటల కరెంటు, గిరిజన గురుకుల కళాశాలల ఏర్పాటు, తం డాల్లో సిసి రోడ్లు, హైదరాబాద్‌లో బంజారా సేవా భవన్ ఏర్పాటు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలతోపాటు గిరిజనుల పోడు భూములకు పట్టాలు అందించిన ఘనత కెసిఆర్ దే నన్నారు. ఈ ఎన్నికల్లో మూడవ సారి ప్రభుత్వం ఏర్పాటైతే 5 వేలకు పించన్ల పెంపు, సౌభాగ్య లక్ష్మికింద 3 వేల రూపాయిలు మహిళా జీవన భృతి,400 రూపాయిలకే గ్యాస్ సిలిండర్, వంటి పథకాలు ప్రవేశ పెట్టనున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టాలంటే నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని గిరిజనులందరు కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించా లన్నారు. అనంతరం నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూబిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనతండాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందన్నారు.కాగా ప్రస్తుత ఎన్నికల్లో తాను నర్సాపూర్ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నానని గిరిజనులందరు తనకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర లేబర్‌వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాల యాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జడ్పిటీసీ బాబ్యానాయక్,బిఆర్ఎస్ రాష్ట్రతన యువనాయకులు లకావత్ రమేవ్‌నాయక్, ఎంపిటీసి సంధ్యారాణి చతునాయక్, రాజేందర్‌నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, ఫైడి శ్రీధర్‌గుప్త,పిఎసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్,ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, హబీబ్‌ఖాన్, షేక్ హుస్సెన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, సారా రామాగౌడ్, మాజీ ఎంపిపి లలిత నర్సింగ్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు ఉమ్లానాయక్, బిక్కునాయక్, సత్యం గౌడ్, కుమ్మరి నాగేశ్, పంబల్ల భిక్షపతి, కృపాచారి, తొంట వెంకటేష్, రాజేశ్, శశిధర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డితో పాటు ఆయా మండలాల సర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చర్చించే దమ్ము లేకే సెంటిమెంట్‌తో ఆడుకుంటున్న మంత్రి కెటిఆర్

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** అభివృద్ధిపై చర్చించే దమ్ము, ధైర్యం లేక, సెంటిమెంట్‌తో మంత్రి కెటిఆర్ ఆడుకుంటు న్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. మీ తండ్రికొడుకులను మించిన ద్రోహులు ఎవరూ ఉండదన్నారు. నమ్మి రెండు దఫాలు అదికారమిస్తే రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్న వెన్నుపోటు దారులు మీరు అన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి, కుటుంబాన్ని అభివృద్ధి చేసుకున్న బందిపోట్లు మీరు అన్నారు. రాష్ట్రాన్ని రూ.4లక్షల కోట్ల అప్పుల్లో నెట్టి దివాలా తీయించిన దొంగుల మీరు అన్నారు. కోటి ఎకరాల మాగానికి సాగునీరని పనికి రాని ప్రాజెక్టు కట్టి లక్ష కోట్లు కాజేసిన దోపిడిదారులు మీరు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి 10ఏళ్లలో లక్ష ఉద్యోగాలు ఇవ్వలేని మీరు నిరుద్యోగుల పాలిట వ్యతిరేకక శక్తులు అన్నారు. మూడు ఎకరాల భూమి, ఇంటికి 10లక్షలు అని చెప్పి దళితులను దగా చేసి దళిత ద్రోహులు మీరు అన్నారు. నిధులు, నీళ్లు, నియమకాల కోసం ప్రజలంతా ఏకమైన సాగించిన ఉద్యమం సాక్షిగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మీ ఖజానాకే, నీళ్లు మీ ఫాం హౌజ్‌కే అన్నారు. నియామకాలు మీ ఇంట్లోకే అన్నారు. ఇంకా సెంటిమెంట్ రాజకీయాలు చచేసి గద్దె నెక్కాలనుకోవడం మీ అవివేకానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, నియంత పాలన చేస్తున్న తాలిబన్లను తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రమణ, ఇబ్రహీం, డేవిడ్, సంజీవరావు తదితరులు

## పార్టీని నమ్ముకుంటే నట్టేట ముంచిన షర్మిల

### వైఎస్సార్‌టిపి అధినేత్రిపై జిల్లా కోఆర్డినేటర్ల ధ్వజం

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె అని నమ్మి వైఎస్ షర్మిల స్థాపించిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ కోసం అహర్నిషలు శ్రమించామని పార్టీ అభివృద్ధికి ఆస్తులు సైతం అమ్ముకున్న తమను నట్టేట ముంచిందని ఆపార్టీ వివిధ జిల్లాల కోఆర్డీనేటర్లు పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 30మందికిపైగా జిల్లా కోఆర్డీనేటర్లు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కోఆర్డినేటర్లు ఎర్రవరపు రమణ, ఇబ్రహీం, డేవిడ్, సంజీవ రావు, లింగారెడ్డి తదతరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఉమ్మడి రాష్ట్రంలో అద్భుత పాలన అందించిన వైఎస్ఆర్ కూతరు అన్న నమ్మకంతో ఆమె స్థాపించన పార్టీలో చేరి ఆమెవెంట నడిచామన్నారు. పార్టీనీ గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు అందరం ఎంతో కృషి చేశామని తెలిపారు. షర్మిళ పాదయాత్ర సమయంలో అప్పులు చేసిమరి జనసమీకరించి పాదయాత్ర విజయవంతం చేశామని .. ఈనేపథ్యంలో ఇటీవల ఏఒక్క నాయకుడికి కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా తెలం గాణ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడం లేదని అధినేత్రి ప్రకటిం చడం తీవ్ర విస్మయానికి గురిచేసిందన్నారు. దీనికితోడు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించడంపై పార్టీకార్యకర్తలు తీవ్ర అగ్రహంగా ఉన్నారని చెప్పారు. తాము పార్టీలోనే ఉంటూ తమకు జరిగిన అన్యాయంపై న్యాయ పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైద్యంపై సిఎం కెసిఆర్ ఉదాసీనత

### డాక్టర్ పోస్టుల నియామకాలు చేపట్టడంలో విఫలం: టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి
### గర్భిణులకు పోషకాహారం లభించడంలేదు
### ఎఐసిసి మీడియా పరిశీలకుడు అజయ్

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో పదేళ్లుగా ప్రభుత్వ వైద్యం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ చాలా ఉదాసీనంగా వ్యవహరిస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి ఆరోపించారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ వైద్యశాఖలో 12735 ఖాళీలు ఉన్నాయని నియామకాలు చేపట్టడంలో దారుణంగా కెసిఆర్ విఫలమైనారని ఆయన ఆరోపించారు. డాక్టర్ పోస్టులు 2659 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 1,183 ఖాళీలు ఉన్నాయని చెప్పారు. బోధన సిబ్బందిలేక వైద్యవిద్యలో నాణ్యతా ప్రమాణాలు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నర్సింగ్ ఆసుపత్రిలో 3823 డాక్టర్ పోస్టులు 1100 నర్సింగ్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి పదేళ్ళలో మాటల గారడి మినహా ఏమీ చేయలేదని అన్నారు.గతంతో పోల్చితే వైద్యం కోసం బడ్జెట్ కూడా రెండు శాతం తక్కువ కెటాయింపులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో లక్షమందికి పది పడకలు మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని గణాంకాలతో వివరించారు. 28శాతం మంది ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేదని ఆవేదన చెందారు. అధికారంలోకి రాగానే నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి జిల్లాలో సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి పెడుతామని గతంలో కెసిఆర్ చెప్పారు కానీ 2014లో, 2018 ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. తెలంగాణలో ప్రశ్నించలేని నిర్బంధం కొనసాగుతున్నదని ఆయన ఆరోపించారు.70శాతం పిల్లలకు వైద్యం దొరకడంలేదు. ప్రైవేటు వైద్యం తెలంగాణలో ఎక్కువ ఎఐసిసి మీడియా పరిశీలకులు అజయ్‌కుమార్, అంశు, టిపిసిసి కార్యదర్శిచరణ్ మాట్లాడుతూ హెల్త్ మౌళిక సదుపాయాల కల్పనలో తెలంగాణ 14 స్థానంలో వుంది. గర్భిణీ మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు దీనితో మాతృశిశు మరణాల రేటు అధికంగా తెలంగాణలో ఉంది.పోషక విలువలు కలిగిన ఆహారం గర్భిణిలకు ఇక్కడ దొరకడంలేదని ఆవేదన చెందారు. సారు కారు మళ్లీ రారు.. మేము కారు తెచ్చిపెడితే పోలీసులు కారును లేకుండా చేశారు. అనంతరం కెసిఆర్ అవినీతిపై, ఆయన అక్రమ ఆస్తుల సంపదపై విడియో ప్రదర్శించారు,

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

శృంగవరపుకోట, నవంబర్ 5, ప్రభాతవార్త




ఎస్.కోటకు చెందిన అమ్మ సహాయం సేవా చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాలకు మంచి స్పందన లబిస్తుంది. గత ఆరు నెలలుగా ఎస్.కోట నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో అనిల్ నీరుకొండ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ పి.శ్రీనువాసరావు నిర్వహిస్తున్నారు. నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో అనిల్ నీరుకొండ, ఎస్ఆర్ఐ ఆసుపత్రుల నుంచి ప్రత్యేక వైద్యులు పైడి సురేష్‌బాబు, కృష్ణమూర్తి, సన్యాసినాయుడు, సంతోష్‌కుమార్ హిరణ్మయిలు పాల్గొని రోగులకు చికిత్సలు అందిస్తునానరు. అలాగే ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. ఒకవేళ రోగులకు ఆపరేషన్ అవసరమైతే అనిల్ నీరుకొండ, ఎస్ఆర్ఐ ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. అదేవిధంగా ఎస్.కోట ఉన్న అమ్మ ఆసుపత్రిలో ప్రతి ఆదివారం పేదలకు ఉచిత చికిత్సలతో పాటు ఉచితంగా భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు. ఒకపక్క ఉచిత మెగా వైద్య శిబిరాలతో పాటు మరోపక్క అమ్మ సహాయం సేవా ఆసుపత్రిలో పేదలకు ఉచితంగా వైద్యం, భోజన సదుపాయాలు కల్పించడం విశేషం. మొత్తం మీద అమ్మ సహాయం సేవా చారిటబుల్‌ట్రస్టు నిర్వాహకులు శ్రీనివాసరావు అందిస్తున్న ఉచిత వైద్య కార్యక్రమాలు పేదలకు మంచి సేవా సహాయసహకారాలు అందుతున్నాయి.

## రైతులను ఆదుకోవాలిణ దినోత్సవ వేడుకలు

విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 5, ప్రభాతవార్త



వర్షాభావం వల్ల ఈ ఏడాది రైతులు ఆర్థికంగా నష్టపోయారని, తక్షణమే వారిని ప్రభుత్వం ఆదుకోవాలని విజయనగరం నియోజకవర్గ టీడీపీ, జనసేన నేతలు డిమాండ్ చేశారు. జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విజయనగరం నియోజకవర్గం కోరుకొండ గ్రామంలో రైతుగర్జన కార్యక్రమం నిర్వహించారు. ఎండిపోయిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ రైతులు తమ బాధను తెలియజేశారు. అప్పులు చేసి పెట్టుబడు పెట్టామని, పంట ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నాయని వాపోయారు. ఈ సందర్భంగా జనసేననేత గురాన అయ్యలు మాట్లాడుతూ తీవ్ర కరువు పరిస్థితుల్లో రైతాంగం ఉంటే వారి సమస్యలపై క్యాబినెట్ సమావేశంలో కనీసం చర్చించుకోవడం జగన్ ప్రభుత్వానికి అన్నదాతల సమస్యల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు రాజకీయ ప్రత్యర్థులను తప్పుడు కేసుల్లో ఇరికించడంపై ఉన్న శ్రద్ధ కరువుతో అల్లాడుతున్న రైతాంగాన్ని ఆదుకోవడంపై లేదన్నారు. కరువు మండలాలకు సంబంధించి కలెక్టర్లు ర్యాంలో 470 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని నివేదిక ఇస్తే ప్రభుత్వం కేవలం 103 మండలాలు మొక్కుబడిగా ప్రకటించడం రైతుల్ని వంచించడం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రం లో ప్రాంతాలవారీగా పడాల్సిన వర్షం పడిన వర్షాన్ని లెక్కల్లోకి తీసుకోకుండా ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించడం బాధాకరమన్నారు. జీ.వో నెం 4 ద్వారా కరువు మండలాలు ప్రకటించడం తప్ప రైతుల కోసం రూపాయ సాయం చేసింది లేదని విమర్శించారు. రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ టీడీపీ నేతలు సిరిపురపు బంగారునాయుడు, రొంగలి కృష్ణ, గొర్లె అప్పలకృష్ణ, పప్పలనాయుడు, కోరుకొండ జనసేన నేతలు సిరిపురపు దేముడు, సిరిపురపు శ్రీనివాసరావు, గాలి నాగరాజు, గంట్లాన సింహాద్రి, సిరా అప్పన్న, నియోజకవర్గ జనసేన నేతలు కాటం అశ్విని మాతా గాయత్రి సీతాలక్ష్మి, రవితేజ, చక్రవర్తి, ఎం.పవన్‌కుమార్, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో ఎస్ఈకో ఉద్యోగుల సంఘం అభినందన

విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 5, ప్రభాతవార్త



పైడితల్లి అమ్మవారి పండుగ, విజయనగరం ఉత్సవాల్లో విద్యుత్ సరఫరాకు ఎటు వంటి అంతరాయం రాకుండా విద్యుత్ సరఫరా జరిగేలా అధికారులను, ఉద్యోగులను సమన్వయం చేసుకుని విజయవంతం చేయడానికి కృషి చేసిన విజయనగరం విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మువ్వల లక్ష్మణరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 1104 జిల్లా కమిటీ అభినందనలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురగాల లక్ష్మణ్, అధ్యక్షుడు వంగపండు లక్ష్మణ, రీజనల్ కోశాధికారి బెహరా కూర్మారావు, వివిధ బ్రాంచ్‌ల అదృక్ష, కార్యదర్శులు ఆర్.వి.రమణ, దేవరకొండ శ్రీనివాస్, గుమ్మడి దేముడు, వై.మంగరాజు, గేదెల దేముడు, లంక శ్రీనివాస్, ఎస్.వెంకటేశ్వర్లు, సింహచలం, బోడ్డు శారద, మల్లేశ్వరరావు, వి.వి.రవికుమార్, కె.వి.కె.నాగరాజు, రెడ్డి శ్రీధర్, సారిక మురళి, పెంకి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హక్కుల సాధన కోసం వేదిక కానున్న రాష్ట్ర 15వ మహాసభలు

విజయనగరం అర్బన్, నవంబర్ 5, ప్రభాతవార్త




మహిళా హక్కుల సాధన కోసం వేదిక కానున్న రాష్ట్ర 15వ మహాసభలు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రదాన కార్యదర్శి బుగత పావని రాష్ట్రంలో మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలు కేవలం కాగితాల మీద సిరా చుక్కలుగా పరిమితం కాకుండా వాటి అమలు కోసం నంద్యాల జిల్లాలో నవంబర్ 17,18,19 తేదీల్లో మూడు రోజుల పాటు జరగబోయే ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రదాన కార్యదర్శి బుగత పావని తెలియజేశారు. బుధవారం ఉదయం విజయనగరం డిఎస్ఆర్ అమర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మహాసభల గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రదాన కార్యదర్శి బుగత పావని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలు సందర్భంగా నవంబర్ 17న నంద్యాలలో జరిగే మహిళా ప్రదర్శన బహిరంగ సభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశంలో మొట్టమొదటి సారిగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమెన్ (ఎఫ్ఎఫ్ఐడబ్ల్యు) డిమాండ్ చేసి పోరాటానికి నాంది పలికిందన్నారు. ఆ పోరాట ఫలితంగా ఇటీవల పార్లమెంటు ఆ బిల్లు ఆమోదం పొందిందన్నారు. బిల్లు తీసుకొచ్చే సమయంలో మోడీ ప్రభుత్వం ఎన్నిక స్టంట్ కోసమే అని అనుమానాలు కులుగుతున్నాయన్నారు. ఎందుకంటే మహిళా రక్షణ కోసం ఇంతవరకు చేస్తున్న నిర్భయ, దిశా లాంటి చట్టాలు పలుకుబడి కలిగిన వ్యక్తుల చుట్టాలగా మాత్రమే ఉన్నాయి తప్పా పూర్తిస్థాయిలో ఎక్కడా అమలు జరుగుతన్నట్లు దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు సమున్నత అభివృ ద్ధి, లిగ వివక్షతకు వ్యతిరేకంగా, మహిళా సాధికారత సాధనకు ఉధృత పోరాటాలకు పూనుకోవాల్సి అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు బాయి రమణమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ చాంద్‌బిబి, జిల్లా కార్యదర్శి ఉంగరాల జయలక్ష్మి, విజయనగరం పట్టణ అధ్యక్షుడు మద్దుల సూరీడమ్మ, పట్టణ కార్యదర్శి ఆర్.సూర్యదేవి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆదిమూలం పార్వతమ్మ, వాడపల్లి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి




తెర్లాం, నవంబర్ 5, ప్రభాతవార్త

పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బొబ్బిలి నియోజకవర్గం జనసన పార్టీ ఇన్‌చార్జి గిరడ అప్పలస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు కోరారు. వారివురు మండల సోమదివల గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో రైతు గర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరిపంటకు సకాలంలో సాగునీరు అందుకపోవడంతో దాదాపు వంద ఎకరాల్లో పంట నష్టం జరిగిందని బొబ్బిలి జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జి గిరాడ అప్పలస్వామి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి బాబు పాలూరు అన్నారు. ఈ సందర్భంగా పంటను జనసేన నాయకులతో తెలుగుదేశం పార్టీ తెర్లాం మండల అధ్యక్షుడు వెంకటనాయుడు, మాజీ ఎంపిపి నర్సుపల్లి వెంకటేష్ పాల్గొని పంట పొలాలకు పరిశీలించారు. బాబు పాలూరు మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గంలో నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరడ అప్పలస్వామి, బొబ్బిలి మండల అధ్యక్షుడు నందాన గంగాధర్, రామభద్రపురం మండల అధ్యక్షుడు భవిరెడ్డి మహేష్, జనసేన సీనియర్ నాయకులు లంకా రమేష్, ఆడబాలు నాగు, పళ్లెం రాజా, చీమల సతీష్, కనకల శ్యాం, మహంతి ధనుంజయ, రాజా జగన్ తెర్లాం మండల నాయకులు బూరి రామకృష్ణ, ఆర్పీ రాజు, ఆబోతుల రాజు, పాండ్రంగి అప్పారావు, ఎందువా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఎందుకు రావాలి : ఎమ్మెల్యే

బొబ్బిలి, నవంబర్ 5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కి జగన్‌ఎందుకు మళ్ళీరావాలిఅన్నదాన్ని ప్రజలకు అర్థమైన రీతిలో తెలియ జేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు వివరించారు. ఆదివారం పార్టీ కార్లాయంలో పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతూ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ఎందుకు రావాలి అని దిశ నిర్దేశం చేసారు. ఈనెల 9న నియోజకవర్గంలో ప్రతీ సచివాలయంలో నిర్వహించబోయే జగన్ ఎందుకు రావాలి అన్న సందేహాన్ని తెలియ జేయాలని ప్రజలకుతెలియ చెప్పే భాద్యత మీపై ఉందని అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర పూర్తి చేసుకొని ఆరేళ్ళు పూర్తి కావస్తుందన్న సందర్భంగా నియోజకవర్గంలో అన్ని పార్టీకార్యాలయంలో వైఎస్ రాజశేఖ రెడ్డి చ్రితపటానికి పూలమాలవేసి అంజలి గఘటించాలని అన్నారు. వైఎస్ జగన్ మోహనరెడ్డి పరిపాలన గూర్చి తెలియ జేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృరావు, శంబంగి వేణుగోలనాయుడు , తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ వికాస కేంద్రం వారికి ఘనజీవామృతం సరఫరా

గరుగుబిల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన జట్టు ట్రస్టు ద్వారా ఏర్పాటు చేయబడ్డ అన్నపూర్ణేశ్వరి గిరి శక్తి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా ప్రకృతి వ్యవసాయంలో అత్యంత కీలకమైన ఎరువును అందించేందుకు నేలలో పోషకాలు వృద్ధి చేయుటకు, పంటలు బెట్ట పరిస్థితులను తట్టుకునేందుకు, అధిక పోషకాలు కలిగిన పంటలను పొందేందుకు ఉపయోగపడే మన జీవామృతం, వర్మీకంపోస్టు ఎరువులను తయారు చేసి సరఫరా చేసున్నట్లు జట్టు ట్రస్టు వ్యవస్థాపక ట్రస్టీ, ముఖ్య సలహదారు రైతు సాధికార సంస్థ సిలబస్ డెవలప్‌మెంటు సీనియర్ కన్సల్టెంజ్ డాక్టర్ డి.పారినాయుడు తెలిపారు. తోటపల్లిలో రైతు సంఘాలతో తయారు చేసిన జీవామృతి వర్మీకంపస్టులను కడప, అడ్డగీతల, గంపచోడవరం మొదలైన ప్రాంతాలలో గ్రామీణ వికాస కేంద్రం అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో వినియోగించుకునేందుకు సరఫరా చేస్తున్నట్లు పారినాయుడు తెలిపారు. మొదటి విడతగా 17 మెట్రిక్ టన్నుల మన జీవామృత, మూడు మెట్రిక్ టన్నుల వర్మీకంపోస్టును ఈ రోజు పంపిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు కలుపు యాజమాన్యంలో ఉపయోగపడే పీడర్లు కూడా తయారు చేసి అందిస్తున్నామని తెలిపారు.

## జగన్‌కి రైతులంటే అలుసా : సంధ్యారాణి

సాలూరు, నవంబర్ 5, ప్రభాతవార్త



లక్షల ఎకరాల్లో పంటలు పోతున్నా, వేసిన పంటలు ఎండిపోతున్నా పట్టించుకోని ఈ జగన్ ప్రభుత్వ దౌర్భగ్య పరిస్థితిలో ఉందని, పనులు లేక ఊళ్లకు ఊళ్లే ఖాళీ చేస్తున్నా పరిస్థితి ఈ ప్రభుత్వ ఉందని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు గుమ్మడి సంధ్యారాణి ఆవేదన చెందారు. ఆదివారం ఉదయం నియోజకవర్గం లో రైతులు వేసిన పంటలు ఎండిపోవడంతో అక్కడకు సంధ్యారాణి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యవసాయమే ప్రదాన జీవనాధారంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం పట్టిచుకోకుండా కనీసం క్యాబినెట్‌లో చర్చించకుండా ఉన్నారని ఈ ప్రభుత్వానికి నిజంగా ఇంగిత జ్ఞానం ఉందా అని ప్రశ్నించారు. పంటలు ఎండిపోతున్నాఏ రైతులు కూలీలుగా మారి పరాయి రాష్ట్రాలకు వలస పోతున్నా రైతులు ఉరితాళ్లకు వేలాడుతున్నా పురుగులు ముందులకు బలైపోతున్నా పట్టించుకోని కఠిన కర్కశ జగన్ ప్రభుత్వానికి ఎప్పటికి బుద్ధి వస్తుందోనని విమర్శించారు. ఇప్పటికైనా అరుకు పార్లమెంటు జిల్లా కరువు జిల్లాలుగా ప్రకటించాలని టీడీపీ, జనసేన పార్టీ కలిసి డిమాండ్ చేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, లక్ష్మోజి, జనసేన నాయకులు శివ, జగదీష్ పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న తహశీల్దార్

రామభద్రపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



మండల పరిధిలో రొంపిల్లి, మిర్తివలస, తారాపురం (బూత్ నెంబర్ 107,109,116,118,119) తహశీల్దార్ సులోచనరాణి గత రెండు రోజులుగా నిర్ధేశించబడిన పోలింగ్ బూత్‌లను సందర్శించారు. సంబందిత గ్రామస్థాయి అధికారులకు సూచనలు చేశారు.

## వర్షాలు లేక జిల్లా రైతుల కష్టాలు



గుర్ల, నవంబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కరువు మండలాలను అరకొరగా గుర్తించి చేతులు దులుపుకుంటోందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆరోపించారు. టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో చేపట్టిన రైతుగర్జన పున్నపురెడ్డి గ్రామంలో ఆదివారం పర్యటించింది. గ్రామంలో వర్షాభావ పరిస్థితుల్లో ఎండిన వరి పొలాలను పరిశీలించారు. రైతులు నేతలు ముందు తమగోడును వెళ్ల బోసుకున్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా అంతా కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ అసమర్థ ప్రభుత్వం ఇక్కడ నాయకులు అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. జిల్లాలో సుమారు 2.40 లక్షల ఎకరాల్లో రైతులు నారుమళ్ళు వేస్తే నీరులేక దాదాపుగా అన్ని చోట్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని విచారం వ్యక్తం చేశారు. మరోవైపు తోటపల్లి కాలువ నీరు విడుదల చేయకపోవడంతో రైతాంగం మరింత ఇబ్బందులు పాలు చేసిందన్నారు. ప్రభుత్వ క్షేత్రస్థాయిలో దర్యాప్తు నిర్వహించి కరువు మండలాలను గుర్తించి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బిసిసెల్ అర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు, జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుమలరాజు కిరణ్‌కుమార్ రాజు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు చనమల్లు మహేశ్వరరావు, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు నాగుల పల్లి నారాయణరావు, గ్రామ మాజీ సర్పంచ్ పున్నపురెడ్డి శ్రీను, జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు, తుమ్మగుంటి సూరినాయుడు, రామచంద్రరాజు, రమేష్‌రాజు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

దత్తిరాజేరు, నవంబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఐదు కోట్ల మందికి మంచి జరగాలంటే మళ్ళీ టీడీపీ పార్టీ అధికారంలోకి రావాలని చంద్రబాబునాయుడు సీఎం అవ్వాలని గజపతినగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చినకాద గ్రామంలో మండల పార్టీ నాయకులు పెద్దింటి మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో అన్ని వీధుల్లో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్ళి అందరికీ తెలుగుదేశం పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా కె.ఎ.నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి బంగారు భవిష్యత్ కావాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. సైకో జగన్ చంద్రబాబులాంటి మంచి వ్యక్తిని అక్రమ కేసులు పెట్టి 53 రోజులు జైలు పాలు చేశారన్నారు. ఈ దుర్మార్గుల పాలనకు చరమగీతం త్వరలోనే ప్రజలు పాడుతారని ఆయన జోష్యం చెప్పారు. సామాన్య ప్రజలకు నిత్యవసర వస్తువులైన విద్యుత్ చార్జీలు, వంట గ్యాస్ నిత్యావసర సరుకులు ధరలు పెంచి పేద ప్రజల జీవితాల్లో అడ్డుకుంటున్న సైకో ఇంటికి పోయే రోజు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో బొండపల్లి మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, మజ్జి మోహ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## రైతులకు నష్టపరిహారం అందించాలి



వేపాడు, నవంబర్ 5, ప్రభాతవార్త

తీవ్ర వర్షాభావంతో పంటలు ఎండి పోయి ఆర్థికంగా నష్టపోయిన రైతు లకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తెలు గుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం వేపాడ మండలం కరకవలస గ్రామం లో నియోజకవర్గ జనసేన నాయ కులు పిలుపు మేరకు రెండు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఎండిపోతున్న వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సాగునీరు అందించకపోవడం, రైతులకు కరువు పరిహారం ప్రకటించకపోవడం వల్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఎస్.కోట నియోజకవర్గంలో సాగునీరు లేకపోవడంతో పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పాలకులు గాని అధికారులుగాని పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ జనసేన నాయకులు వబ్బిన సత్యనారాయణ, గొరపల్లి రాము, గొప వెంకటరావు, గొంపల్లి రవి, సుంకర అప్పారావు, కొట్యాడ రామకోటి,పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో విలేకరి మృతి

సీతంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని జామితోట గ్రామ సమీపంలోని మలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి ఓ పత్రిక విలేఖరి మృతిచెందాడు.శనివారం రాత్రి సమయంలో జి గడ్డయ్య(42)అనే విలేఖరి విధులు ముగించుకొని తన స్వగ్రామమైన పులిపుట్టికి ద్విచక్రవాహనంపై బయలుదేరి వెళ్లాడు. జామితోట గ్రామ సమీపంలోకి వెళ్లే సరికి తాను ప్రయాణిసున్న ద్విచక్రవాహనం అదుపుతప్పి తుప్పల్లోకి దూసుకుపోయింది. ఆ రాత్రి సమయంలో అటుగా ఎవరూ ఆ సమయంలో రాకపోవడం, నిర్మానుష్య ప్రాంతం కావడంతో ప్రమాదాన్ని ఎవరూ గమనించలేదు. దీంతో తీవ్రంగా గాయాలవ్వడంతో గడ్డయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. దీనిపై స్థానిక ఎస్సై నీలకంఠరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గడచిన ఎన్నో ఏళ్లుగా అమ్మబాలల అనాథ శరణాలయాన్ని నడుపుతు పదుల సంఖ్యలో అనాథలను అక్కున చేర్చుకొని ఆదరించే మంచివ్యక్తి మృతిచెందడంతో పలువురు తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. తమకు ఆ దేవుడు తీవ్ర అన్యాయం చేసాడని మృతుని భార్య, పిల్లలు విలపిస్తుంటే వారిని ఓదార్చడం ఎవరితరము కాలేదు.

## చేపపిల్లలు పంపిణీ



సీతంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని సోమగండి,పెద్దూరు, పాతపను కువలస సచివాలయాల పరిధిలో చేపపిల్లలను పంపిణి చేసారు. ఆదివారం ఐటిడిఎ ఏపీవో రోస్‌రెడ్డి చేపపిల్లలను చెరువులో విడిచిపెట్టారు. మొత్తంగా ఈ సచివాలయాల పరిధిలో 27,800 చేపపిల్లలను పంపిణి చేసినట్లు ఏపీవో రోస్‌రెడ్డి తెలిపారు.ఈ సీడ్ స్టాకింగ్ ప్రోగ్రాంలో సర్పంచ్‌లు ఆదిలక్ష్మి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త ఓటర్లును నమోదు చేయాలి : ఐటిడిఎ పీఓ కల్పనాకుమారి



సీతంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

కొత్త ఓటర్లును వెంటనే నమోదు చేయించాలని ఐటిడిఎ పీవో కల్పన కుమారి ఆదేశించారు. ఆదివారం హడ్డుబంగి, పులిపుట్టి, ముకుం దాపురం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు ఈనెల 4,5వ తేదిల్లో ప్రత్యేక క్యాంపెయిన్ సందర్భంగా ప్రతీ పోలింగ్ స్టేషన్‌లో ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రదర్శిం చాలన్నారు. అదేవిధంగా కొత్తగా ఓటర్లు ఉంటే వెంటనే నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లకు దీనిపై అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఓటర్ల జాబితాలో ఇంకా ఏమైన తప్పులు ఉంటే సరిదిద్దాలని అన్నారు. ఈ పరిశీలనలో పీవోతో పాటు రెవెన్యూ,బిఎల్ఓలు ఉన్నారు.

## ఫర్ ద పీపుల్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

కొత్తవలస, నవంబర్ 5, ప్రభాతవార్త




మండలలోని తుమ్మికాపల్లి గ్రామంలో వినాయక్ నగర్ వద్ద ఫర్ ద పీపుల్ చారట బుల్ ట్రస్టు చైర్మన్ వి.హరి కుమార్ ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యుల ఆర్థిక సహాయంతో 40 మంది ఒంటరి వద్దులకు 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుమ్మికా పల్లి సర్పంచ్ వి.కొండలరావు, రైల్వే కాంట్రాక్టర్ సన్యాసిరావు, త్రినేత్ర డిఫెన్స్ కాన్సెప్ట్ స్కూల్ అధినేత గణేష్, వార్డు మెంబర్ వెంకట్, ఈశ్వర అప్పారావు పాల్గొన్నారు. ముందుగా తుమ్మికాపల్లి సర్పంచ్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ట్రస్టు సభ్యులు చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో ట్రస్టు సహయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హరి చేస్తున్న అబినందనీయమని, చిన్న వయస్సులో ఇంత మందికి సేవ చేయడం చాలా గొప్ప విషయమన్నారు. అనంతరం త్రినేత్ర అధినేత గణేష్ వద్దులకు 40 దుప్పట్లు పంపణీ చేశారు. ప్రవీణ్‌కుమార్, ట్రెజరర్ శ్రావన్‌కుమార్, సభ్యులు నగేష్, గోవిందరావు పాల్గొన్నారు.

## బాలలకు అనువైన విధంగా ప్రకృతి వ్యవసాయ పాఠ్యాంశాలు

గరుగుబిల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయం, పర్యావరణం పార్యంశాలు మీద ఈ రోజు ఒకరోజు వర్క్‌షాప్ తోటపల్లి జట్టు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్‌వైఎస్ఎస్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షత వహించారు. ప్రముఖ బాలసాహిత్య రచయితలు, విశ్లేషకులు, ఎక్స్ప్రెల్లీప్ టీచర్స్ ఇందులో పాల్గొన్నారు. గతంలో ప్రీస్కూల్ సిలబస్ కోసం తయారు చేసిన అంశాల మీద రచయితలు రాసిన అంశాలపై సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ డి.పారినాయుడు, కన్సల్టెంట్ టి.శివాజి రచయితల కథనాలపై పాఠ్య నియామాలనుననుసరించి వివిధ సాహితీ ప్ర్కరియలను సూచన చేవారు. ఈ సందర్భంగా డాక్టర్ డి.పారినాయుడు మాట్లాడుతూ బాలలకు అనువైన విధంగా ప్రకృతి వ్యవసాయం పాఠ్యాంశాలు ఉండాలని వారు ఉచ్చరణలో పలువురు పకిలే విధంగా సరళమైన పదాలతో రచనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొన్నారు.



# కేన్సర్‌ను ఎదిరించి పరిశోధనలు..

డాక్టర్ కావాలన్న ఆమె లక్ష్యాన్ని పేదరికం వెక్కిరించింది. జీవితంలో స్థిరపడే దశలో క్యాన్సర్ బాధపెట్టింది. అయినా అవేవీ ఆమె ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయలేదు. కోల్పోయిన వాటిని వదిలి కొత్త లక్ష్యాలు ఏర్పరుచుకునే స్థైర్యాన్ని కూడగట్టాయి. చేపలపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకునేలా చేశాయి. ఆమే అనకాపల్లి జిల్లా రాజయ్యపేటకు చెందిన మైలపల్లి గుర్రమ్మ కథ....

**నిరాశ...** జీవితాన్ని మరింత పాతాళానికి నెట్టేస్తుంది. ఆశ.. అందమైన భవిష్యత్తుకి బాటలు వేస్తుంది. ఆ నమ్మకంతోనే తరాల మా తలరాత మారాలంటే బాగా చదువుకోవాలని చిన్నప్పుడే నిర్ణయించుకున్నా. మాది నిరుపేద మత్స్యకార కుటుంబం. నాన్న సత్తిరాజు, అమ్మ బంగారమ్మ. నాకు ఐదుగురు అక్కలు, ఒక అన్నయ్య. నాన్న వేటకెళ్లి తెచ్చిన చేపలూ, రొయ్యలు వంటి సముద్ర జీవుల్ని అమ్మితేనే ఇల్లు గడిచేది. వారికి నన్ను డాక్టర్‌ని చేయాలనేది కోరిక.

అయితే, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక వైద్య విద్య చదవలేకపోయా. అలాగని అక్కడే ప్రయాణం ఆపేయలేదు. నా ఆసక్తి మరో వైపు మళ్లించుకున్నా. చిన్నప్పటి నుంచీ నాకు వేటపై ఉన్న ఇష్టంతో ప్రాన్, క్రాబ్ కల్చర్‌లో పిజి డిప్లొమో చేశా. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎమ్మెస్సీ జువాలజీ పట్టా అందుకున్నా. రోలుగుంట ప్రభుత్వ కళాశాలల్లో ఒప్పంద అధ్యాపకురాలిగా చేరి ప్రస్తుతం పాయకరావుపేటలో పనిచేస్తున్నా. ఉద్యోగంలో చేరాక కుటుంబానికి అండగా నిలబడటం ప్రారంభించా. అయితే, జీవితం ఎప్పుడూ మనం అనుకున్నట్లుగా ఉండదు. ఎప్పటికప్పుడు కొత్త సవాళ్లను విసురుతూనే ఉంటుంది.

**ప్రతికూల ఆలోచనలు వద్దని..** ఓసారి తీవ్ర అనారోగ్యానికి గురయ్యా. వైద్యులకు చూపిస్తే కిడ్నీకి క్యాన్సర్ సోకిందన్నారు. ఆ మాట విని కాళ్ల కింద భూమి కంపించినట్ల య్యింది. క్యాన్సర్ మొదటి దశలోనే ఉండటంతో కిడ్నీని తొలగించారు. ఈ పరిస్థితిని జీర్ణించుకుని కుటుంబ సభ్యుల అండతో జీవితాన్ని మళ్లీ కొత్తగా మొదలుపెట్టడానికి కొంత సమయం పట్టింది. ప్రతికూల ఆలోచనలు నన్ను చేరకుండా మళ్లీ చదవాలనుకున్నా. అయితే, ఇందుకోసం మత్స్య సంపదపై పరిశోధన చేయాలనుకున్నా. పక్క ఉద్యోగం చేస్తూనే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో కానకర్త చేపపై (ఇండియన్ మాక్రెల్) పరిశోధన మొదలుపెట్టా. ఇందులో భాగంగా చేప ఆహారపు అలవాట్లు, గుడ్లు పెట్టడం తదితర అంశాలపై పరిశోధన చేసి పిహెచ్‌డిని అందుకున్నా. ఈ క్రమంలో ఎన్నో అనారోగ్య సమస్యలు. మరెన్నో ఆర్థిక ఇబ్బందులనూ తట్టుకున్నా. అయినా వాటిని చూసి నేను భయపడలేదు. 2011లో కేరళకు చెందిన ప్రకాష్‌కుమార్‌ను పెళ్లి చేసుకున్నా. ఆయన నాకు అందించిన సహకారం మాటల్లో చెప్పలేనిది డాక్టర్‌ను కలేకపోయినా, డాక్టరేట్‌ను పొందకలిగినందుకు నేనేకాదు మా ఇంట్లోవాళ్లూ ఎంతో సంతోషంగా ఉన్నారు. భవిష్యత్తులో నాలాంటి పేద కుటుంబాలకు చెందిన ప్రతిభగల విద్యార్థినులకు సాయపడాలన్న లక్ష్యంతో నడుస్తున్నా. ❑



# తెల్లజుట్టు నల్లగా..



చిన్న వయసులోనే కొందరికి జుట్టు తెల్లబడుతుంటుంది. అయితే ఈ సమస్య దూరం కావాలంటే ఇదిగో ఇలా చేయండి. వెల్లుల్లి పొట్టును తీసుకుని ఒక పాత్రలో వేసి అవి బాగా నల్లగా అయ్యే వరకూ మధ్య మధ్యలో గరిటెతో కలుపుతూ ఫ్లేమ్ మీద వేగించాలి.

▸ అవి నల్లగా వేగిన తర్వాత స్టవ్ మీద నుంచి దించి చల్లారనివ్వాలి. ▸ చల్లారిన తర్వాత దానిని మిక్సీలో వేసి మెత్తగా పొడిలా చేసి సీసాలో పెట్టుకోవాలి. ▸ జుట్టుకు రాసుకోవాలనుకున్నప్పుడు ఆ పొడిని మీ జుట్టు పొడవు. ఒత్తును బట్టి తగిన పరిమాణంలో తీసుకుని ఒక గిన్నెలో పోసి అందులో తగినంత కొబ్బరినూనె వేసి పేస్టులా చేసుకోవాలి.

▸ టైముంటే రెండు గంటలపాటు ఆ మిశ్రమాన్ని నాననిస్తే మంచిది. సమయం లేకపోతే వెంటనే కూడా ఈ పేస్టును తలకు రాసుకోవచ్చు. రాత్రి పేస్టు తయారుచేసుకుని పొద్దున తలకు బ్రష్‌తో రాసుకుని ఒక గంటపాటు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత షాంపుతో స్నానం చేయాలి. ▸ తెల్ల వెంట్రుకలు ఉన్నవాళ్లు పదిహేను లేదా ఇరవై రోజులకు ఒకసారి ఈ వెల్లుల్లి పొట్టు పేస్టును ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. ❑

# వెన్నునొప్పి నుంచి ఉపశమనం కోసం..

ప్లాంక్స్.. సులువుగా చేయగలిగే వ్యాయామం. దీంతో శరీరం దృఢంగా మారుతుంది. ప్లాంక్స్ చేయడం మొదట్లో కష్టంగా అనిపించినప్పటికీ రోజూ సాధన చేయడం వల్ల లాభాలు చాలానే.. అవేమిటంటే...



- భుజాలు, చేతులు బలంగా తయారవుతాయి. చక్కని ఆకృతిని పొందుతాయి.
- ఎముకలు, కీళ్ల, కండరాల స్థానంలో మార్పు రాదు.
- ప్లాంక్ చేస్తే వెన్ను కండరాలు బలోపేతం అవుతాయి. వెన్ను నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.
- రోజూ ప్లాంక్స్ చేస్తే అదనపు క్యాలరీలు ఖర్చవుతాయి. జీవక్రియరేటు పెరుగుతుంది.
- కండరాల అలసట, ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ❑

# సాస్‌తో శుభ్రం చేసేద్దాం..

పండగ వస్తే చాలు అటకపై చేర్చిన ఇత్తడి సామాన్లు, గదుల్లోని గృహాలంకరణ వస్తువులన్నీ.. తళతళలాడేలా చేయాలను కుంటాం. మరి పాతవాటినికొత్తవిగా మార్చడానికి టొమాటో సాస్ ఉపయాఎగపడుతుందని తెలుసా! అదెలాగంటారా...



▸ ఇత్తడి వస్తువుల్ని పండగప్పుడు తప్ప అసలు పట్టించుకోము. దీంతో అవి నల్లగా మారతాయి. మూడు చెంచాల టొమాటో సాస్‌కి కాస్త బేకింగ్ సోడా కలిపి రుద్దేయండి. తర్వాత చల్లటి నీటితో కడిగి పొడి వస్త్రంతో తుడిస్తే.. తళతళలాడతాయి. మరకలు పడకుండా ఉంటాయి. ▸ వంటగదిలో తరచూ స్టీలు, ఇనుప పాత్రలను వాడుతుంటాం. అవి కొన్ని సార్లు నల్లగా మాడపతుంటాయి. వీటిని వదిలించడానికి మొదట పాన్‌ను కొద్దిగ ఆవేడిచేయాలి. దానికి టొమాటో సాస్ రాసి కాసేపు వదిలేయాలి. ఆపై నిమ్మ చెక్కను ఉప్పులో అద్ది పాత్రను రుద్దుతూ కడిగేయాలి. ▸ రంగు మారిన వెండి ఆభరణాలను కొత్తగా మార్చడానికి టొమాటో సాస్ చక్కగా ఉపయోగపడుతుంది. వీటికి టమాటో సాస్ పట్టించి అరగంట తర్వాత బ్రష్‌తో శుభ్రం చేస్తే సరి. ❑

# శివతత్త్వం





నుదుటిపై విభూతి ధరించి ఓమ్ నమః శివాయ అనే నామస్మరణ చేయడం శివ తత్త్వంలోని ప్రధాన అంశం.

పరమశివుడు కైలాసనాధుడు ఈశ్వరుడు ఒక్కడే లోకానికి రక్షణ విశతత్వమే ఈశ్వరానుగ్రహం కాగలదు. ఎందుకంటే పరమ ధర్మం ఆచరించిన వారికి శివశక్తి స్వరూపం అనుగ్రహం సిద్ధిస్తుంది. ఓమ్ నమః శివాయ అన్న నామస్మరణలో ఓమ్‌కారంతో కూడిన శివ శక్తి స్వరూపానికి నమస్కరించు విధానమే శివ తత్వ పరమార్థంగా మారింది. అందరికీ వరాలు ఇచ్చిన లోకేశ్వరుడు శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు. అవును ఇది నిజం. సృష్టిలో సకల చరాచర జీవరాశులు అన్నింటికీ ఆ పరమ శివుడే పెద్ద దిక్కు. పరమాత్మ తత్త్వంతో కూడినది ఈశ్వరతత్త్వం అని అందరూ గ్రహించాలి. సత్య, ధర్మ, సద్గాంతాలు కల శివ తత్త్వం పరమార్థం గురించి తెలుసుకోవాలన్న తపన ఉండాలిగానీ శివతత్త్వం ఒక ఆదర్శం కలమార్గం, అనుసరణీయం. శివభక్తి గొప్పది. శక్తి వంతం కలది. మార్కండేయుడు తన చిన్నతనంలోనే గొప్ప శివభక్తుడై యమధర్మరాజు నుండి జయింపబడ్డాడు తన చిన్నతనంలోనే గొప్ప శివభక్తుడై యమ ధర్మరాజు నుండి జయింపబడ్డాడు. ఇలా ఎందరోశివభక్తులు, అందరికీ వందనాలు, శివం, పరమార్థం, ఇహం పరమార్థం రెండూ ఒక్కటే శైవ భక్తులు అనగా శివ భక్తులు శివనామస్మరణ అంత గొప్పది. శివపంచాక్షరి, శివలింగార్చన లింగాష్టకం పఠనం, అభిషేకం ప్రధానమైనవి, శివలింఙగం పూజ మోక్షదాయకం, శివతత్వంతో ఈశ్వరానుగ్రహం సిద్ధించగలదు. అదే శివ భక్తులకు అందరికీ శివ శక్తిని ప్రసాదిస్తుంది.

# తీపి ప్రత్యామ్నాయంగా..



తీపి కోసం చక్కెరకు ప్రత్యామ్నాయంగా బెల్లం వాడుతాం. ఆరోగ్య గుణాలు మెండుగా ఉండే బెల్లం సత్వరమే శక్తి నివ్వడమే కాదు శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. బెల్లం తినడంవల్ల కలిగేప్రయోజనాలివి.. ▸ బెల్లం జీర్ణాశయంలోని ఎంజైమ్‌లను ఉత్తేజం చేసి జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చూస్తుంది. ▸ కాలేయంలోని విషపదార్థాలను తొలగిస్తుంది. ఒంట్లోని మలినాలను బయటకు పంపుతుంది. సత్వర శక్తినిస్తుంది. ▸ దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు. జింక్, సెలీనియం వంటి లవణాలు ప్రీరాడికల్స్‌ను బయటకు పంపుతాయి. ▸ మహిళలు రోజూ కొద్దిగా బెల్లం తింటే నెలసరి సమయంలో వచ్చే పొత్తికడుపులో నొప్పి, పోస్ట్ మోనోపాజ్ లక్షణాలు తగ్గిపోతాయి. ▸ బెల్లంలో అధిక మోతాదులో ఉండే ఐరన్, ఫోలిక్ ఆమ్లం రక్తహీనత సమస్యను తగ్గిస్తాయి. ముఖ్యంగా గర్భిణులకు బెల్లం అన్ని విధాలా మేలు చేస్తుంది. ▸ వేడినీళ్లలో బెల్లం వేసుకొని తాగితే ఈ సీజన్ తరచుగా వేధించే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. చలికాలంలో బెల్లం తింటే ఒళ్లు వెచ్చగా ఉంటుంది. ❑

# ఆభరణాల్లో 'గవ్వ'లు







ఈ కాలపు అమ్మాయిలూ ఆభరణాల్లోనూ కొత్త దనం కోరుకుంటున్నారు. ఫ్యాషనబుల్‌గా, ఆధునికంగా కనిపించాలనే ఆరాటపడుతున్నారు. అందుకు అనుగుణంగానే డిజైనర్లూ ట్రెండీ జ్యుయలరీతో మగువల మనసు దోచుకుంటున్నారు. అలాంటి జ్యుయలరీలో గవ్వల నగలు గత కొంత కాలంగా ట్రెండ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. సముద్రపు గవ్వల్ని. త్రెడ్, సిల్వర్, రంగురంగుల పూసలు, ఆర్టిఫిషియల్ ఫ్లవర్స్. మిర్రర్ జ్యుయలరీని జతచేస్తున్నారు. గవ్వలతో పర్సనలైజ్‌డ్ నగల్నీ తయారు చేయించుకుంటున్నారు. అలాంటి కొన్ని మోడ్రన్, స్టైలిష్ గవ్వల నగల డిజైన్లపై మీరూ ఓ లుక్కేయండి.




















# మేకప్ లేకుండానే అందంగా..



ప్రతిసారీ బయటకు వెళ్లేటప్పుడు మేకప్ వేసుకోవడం కుదరకపోవచ్చు. లిప్‌స్టిక్ పెట్టుకోవడం, మచ్చలు కనబడకుండా కన్సీలర్ రాసుకోవడానికి సమయం లేకపోవచ్చు. ఫలితంగా అందంగా కనబడమని భావిస్తున్నారా? మరేం ఫర్వాలేదు. మేకప్ లేకుండా కూడా అందంగా కనబడటానికి కొన్ని చిట్కాలు ఇస్తున్నాం. తెలుసుకోండి.

**సన్‌స్క్రీన్ రాయండి..**
మేకప్ డీటాక్స్‌లో ప్రాథమిక చర్మ సౌందర్య జాగ్రత్తలు మరవకండి. మీరు బయటకు వెళ్తారనగా 15 నమిషాల ముందు సన్‌స్క్రీన్ లోషన్‌ను రాసు కోండి. మాయిశ్చరైజర్ వాడండి..
మీ ముఖం చూడడానికి డల్‌గా ఉందని మీరు భావిస్తే సాధారణ సమ యాల్లో లేత రంగు మాయిశ్చరైజనర్‌ను వాడొచ్చు. ప్రత్యేక సందర్భాల్లో మాత్రం హై కవరేజ్ ఫౌండేషన్స్‌ను వాడితే సరిపోతుంది.

**నిమ్మరసం తాగండి..** ఉదయమే గోరు వెచ్చని నీటిలో నిమ్మ రసం కలుపుకొని తాగండి. దీనివల్ల శరీరంలోని విషపదార్థాలు తొలగిపోతాయి. ఫలితంగా మీ చర్మానికి నిగారింపు వస్తుంది.

**ఎక్స్‌ఫోలియేషన్ చేస్తున్నారా ?** చర్మంపై మృత కణాలు, పొలుసులుగా ఉండటం వల్ల మీ ముఖం డల్‌గా కనబడుతుంది. దీనికి ఎక్స్‌ఫోలియేషన్ మంచి పరిష్కారం. మీ చర్మం స్వభావాన్ని బట్టి వారానికి రెండు మూడు సార్లు స్క్రబ్‌తో ఎక్స్‌ఫోలియేషన్ చేసుకోండి.

**టోనర్ వాడాల్సిందే..** మనం సాధారణంగా టోనర్ వంటివి నిర్లక్ష్యం చేస్తాం. ముఖం కడుక్కున్న తర్వా టోనర్‌ను వాడాలి. ఇలా చేస్తే ముఖంపై పిహెచ్ స్థాయులు బ్యాలన్స్ అయి చర్మం తాజాగా ఉంటుంది.

**8 గంట నిద్ర తప్పనిసరి....** చర్మం నిగారింపుకి నిద్ర ఎంతగానో తోడ్పడుతుంది. కనీసం ఎనిమిది గంటలు నిద్ర పోవాలి. ఆ సమయంలో మెలటోనిన్ అనే బ్యూటీ హార్మోన్ విడుదల అవుతుంది. వెల్లకిలా పడుకోవడం వల్ల చర్మంపై ముడతలను నివారించొచ్చు.

**నీళ్లు తాగుతున్నారా?** ఓ చర్మం ఆరోగ్యంతో పాటు కోమలంగా, మృదువుగా ఉండాలంటే శరీరంలో కావలసినంత తేమ ఉండాలి. కాబట్టి రోజూ తగినంత మొత్తంలో నీరు తాగండి. ఇలా చేయడం వల్ల చర్మం



మృదువుగా ఉండటమే గాక వయసు పైబడిన ఛాయలు దరిచేరవు.

**దంతాలు శుభ్రంగా ఉండాల్సిందే..** ముఖ్యంపై చెరగని చిరునవ్వు మీ అందాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి మీ దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం మరవద్దు.

**లిప్‌బామ్ వాడుతున్నారా? ..** పెదవులకు కూడా మాయిశ్చరైజింగ్, ఎక్స్‌ఫోలియేషన్ అవసరమే. లిప్బామ్ వాడుతూ ఉండండి. ఆలివ్ ఆయిల్ వంటి సహజ నూనెలను కూడా పెదాలపై వాడొచ్చు. వారానికి ఒకసారైనా మీ పెదాలను చేతి వేళ్లతో మసాజ్ చేయండి. మసాజ్‌కు ముందు మీ పెదాలను తడి చేయడం మరవద్దు. ❑



# అరటికాయ పెరుగు పచ్చడి

**కావలసిన పదార్థాలు :**
అరటికాయలు – మూడు,
పెరుగు– ఒకటిన్నర కప్పు,
చింతపండు– కొద్దిగ,
పచ్చి మిర్చి– పది,
కరివేపాకు– రెండు రెబ్బలు,
ఉప్పు, నూనె– తగినంత,
పోపు గింజలు – ఓ స్పూను

**తయారు చేసే విధానం :** ఒక్కో అరటికాయని మూడు ముక్కలుగా కోసం ఉడికించాలి. ఓ పాన్‌లో నూనెవేసి పచ్చిమిర్చ, పోపుగింజలు, చింతపండు వేయించి గ్రైండ్ చేసి పెరుగులో కలపాలి. ఆ తర్వా ఉప్పు జతచేయాలి. అరటికాయ ముక్కల తొక్కతీసి పెరుగులో వేసి గరిటతో బాగా కలపాలి. దీనికి జీలకర్ర, కరివేపాకు పోపు పెడితే అరటికాయ పెరుగుపచ్చడి సిద్ధం. ❑



## 24 వేల లీటర్ల బెలపు ఊట, 220 లీటర్ల నాటుసారా ధ్వంసం

పాతపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా ఎస్పి జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు సెబ్ అడిషనల్ ఎస్పి విజయ్ మణికంఠ ఆధ్వర్యంలో ఒడిషా పోలీసులతో కలిసి ఒడిశా రాష్ట్ర సరిహద్దు గ్రామాలన చిన్నబుర్జోల, పెద్దబుర్జోల, దుర్గం ఏక్మర, మారంగి గ్రామాల్లో అనధికారికంగా తయారు అవుతున్న నాటుసారా స్థావరాలపై సంయుక్త దాడులు చేయడం జరిగింది. దాడుల్లో 24వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అలాగే స్థావరాల్లో తయారైన 220 లీటర్ల నాటుసారాను కూడా ధ్వంసం చేయడమైంది. పై దాడుల్లో ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్‌లు డి.అనిల్‌కుమార్, బి.మురళీధర్, బి.నరసింహమూర్తి, కె.లక్ష్మినాయుడు, ఎస్సైలు వి.వేణుగోపాల్, జె.సంధ్యారాణి, కె.కృష్ణారావు, ఎస్ఈబి సిబ్బంది, ఒడిశా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మండలస్థాయి గణిత ప్రతిభా పరీక్ష

నరసన్నపేట, నవంబర్ 5, ప్రభాతవార్త



స్థానిక బోర్డు ఉన్నత పాఠశాలలో మండలస్థాయిలో శ్రీనివాస రామానుజన్ ప్రతిభా పరీక్ష ఉదయం 9 గంటలకు ఉర్లాం ప్రధానోపాధ్యాయులు శ్రీహర్ష ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిల్లల్లో గణిత ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి పరీక్షలు విద్యార్థులకు ఎంతో దోహదపడతాయి. ఈ పరీక్షలలో ప్రతిభ కనబర్చిన ప్రతి మండలం నుంచి ఐదుగురు పిల్లలను ఎంపిక చేస్తారు. వీళ్లందరూ జిల్లాస్థాయిలో డిసెంబర్ 9న జరిగే పరీక్షల్లో పాల్గొంటారు. ఆదివారం నరసన్నపేట మండలంలో 9వ తరగతి విద్యార్థులు 75 మంది, 10వ తరగతి విద్యార్థులు 84 మంది హాజరు కాగా ఈ కార్యక్రమంలో మండల ప్రతినిధులైన బి.చిన్నికృష్ణంనాయుడు, బి.కేశవరావు, శైలజ, కనకలత, నూకరాజు, మురళి, ఈశ్వరరావు, నర్సింగరావు, గురునాథం, వాసుదేవరావు, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి రూ.లక్ష సహాయం

ఆముదాలవలస, నవంబర్ 5, ప్రభాతవార్త



ఆమదాలవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993-94లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తమ తోటి స్నేహితుడు స్వర్గీయ చేట్ల రామకృష్ణ కుటుంబానికి లక్ష రూపాయలు సహాయంను ఆదివారం అందించారు. వివరాల్లోకి వెళితే స్వర్గీయ చేట్ల రామకృష్ణ విశాఖ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ 14 అక్టోబర్ 2023న తుదిశ్వాస విడిచారు. చిన్న వయస్సులోనే స్వర్గస్తుడైన తమ స్నేహితుడు కుటుంబానికి అండగా ఉందామని అనుకుని తమ వంతుగా సహాయపడటానికి సిద్ధపడ్డారు. అంతే స్నేహితులంతా కలిసి ఒక లక్ష రూపాయలు సమకూర్చుకుని తమ సహాయాన్ని అందించారని విద్యార్థి సంఘం నాయకుడు పూర్ణచంద్రరావు కటకం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముట్నూరు బాలసుబ్రహ్మణ్యం, దుప్పలపూడి శ్రీనివాస్, మాడుగుల శ్రీనివాస్, కాట్రు సుధాకర్, బేద్రి హరిప్రసాద్, ఊటపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మండలంలో పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన కలెక్టర్

కొత్తూరు, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని పలు పోలింగ్ స్టేషనను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్ ఆదివారం పరిశీలించారు. ప్రధానంగా పోలింగ్ స్టేషన్‌లలో అవసరమైన సౌకర్యాలు ఉన్నాయో లేదో ఆయన స్వయంగా పరిశీలించడం విశేషం. ఈ మేరకు కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్ కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల 247, 249, 250, 251, 252,, 253 పోలింగ్ స్టేషన్లతో పాటు పారాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 256, 257, 258లతో పాటు మహసింగి గ్రామంలో ఉన్న పోలింగ్ స్టేషన్లను కూడా ఆయన పరిశీలించినట్లు తెలిసింది. పోలింగ్ స్టేషన్ల పరిశీలనలో భాగంగా రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ ముఖ్యంగా ఓటర్ల జాబితాలో ఏమైనా తప్పులున్నా చనిపోయిన వారున్నా శాశ్వతంగా వలసపోయిన వారున్నా సంబంధిత ఫారాలు బిఎల్ఓల సమక్షంలో దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకోవల్సిందిగా బిఎల్ఓలకు ఖచ్చితమైన సూచనలు జారీ చేశారు. ఓటర్ల జాబితాలపై ఫిర్యాదులు అందితే చర్యలు కఠినంగా ఉంటాయని అధికారులను హెచ్చరించినట్లుత తెలిసింది. కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్ వెంట కొత్తూరు తహశీల్దార్ ఎం.చక్రవర్తి, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ లాత్కర్

ఆముదాలవలస, నవంబర్ 5, ప్రభాతవార్త



ఆమదాలవలస పరిధిలో వివిధ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు నమోదు ప్రక్రియ, ఓటరు లిస్ట్ వెరిఫికేషన్ కార్యక్రమాలను ఆదివారం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాత్కర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంత వరకు కొత్తగా ఓటు నమోదు కోసం అందించిన ధరఖాస్తులు, ఇతర మార్పులు, చేర్పులు తదితర వాటిని నేరుగా బూత్ లెవల్ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు.

## దళితులపై దాడులు వైసీపీకి కనిపించవా? : దళిత నాయకులు బోనెల

ఆముదాలవలస, నవంబర్ 5, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్నా కనీసం వైసీపీ ప్రభుత్వానికి కనిపించడం లేదని అంతే కాకుండా తిరిగి వారిపైనే కేసులు నమోదు చేయడం అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర దళిత నాయకుడు బోనెల అప్పారావు అన్నారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 6వేలు కేసులు దళితులపై నమోదు చేశారని ఇదేనా దళితులకు ముఖ్యమంత్రి అందించిన నజరానాలు అని ప్రశ్నించారు. ప్రతి సమావేశంలో నా ఎస్సీ, నా ఎస్టీ అని మాట్లాడుతావు వారిపై జరుగుతున్న దాడులు కనిపించడం లేదా అని నిలదీశారు. దళితులపై ఇన్ని దాడులు జరుగుతున్నా ఎందుకు మౌనంగా ఉన్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా వైసీపీ ప్రభుత్వంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలపై నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్‌కు వినతిపత్రాన్ని అందించారు. దళిత వర్గాలకు ఏ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మళ్లీ మోసం చేసేందుకు ఎస్సీ, ఎస్టీ సామాజిక బస్సు యాత్రల పేరుతో వంచించేందుకు వస్తున్నావా అని నిలదీశారు. దళితులపై దాడులను అరికట్టలేని ప్రభుత్వం ఆయా వర్గాలకు మేలు చేశానని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. క్రిస్టియన్‌గా ప్రార్థనలు చేస్తున్న నీవు సహాయం చేయాలన్న ఆలోచన ఎందుకు కలగడం లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను కూడా దళితులకు అందించలేని దరిద్రపు స్థితిలో పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఆయనతో పాటు రాడ విజయ్‌కుమార్, అప్పలనాయుడు, అప్పలసూరి, పాల్గొన్నారు.

## నలుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

రేగిడి, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలం మునకలవలస గ్రామ సమీపంలో గల తోటలో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాసరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే మునకలవలస గ్రామ సమీపంలో గల తోటలో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు చేరుకుని ఈ నలుగురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అలాగే వారి వద్ద 24,650 రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం రాజాం కోర్టుకు తరలించినట్లు ఎస్సై ఈ.శ్రీనివాసరావు తెలిపారు. ఎస్సైతో పాటు కానిస్టేబుల్ శివ, సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర తెదేపా కార్యదర్శి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

కొత్తూరు, నవంబర్ 5, ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం ఆకులతంపర గ్రామ పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం రాష్ట్ర తెదేపా కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని పురవీధుల్లో ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యురిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని కలమట ప్రజలకు వివరించారు. అలాగే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను తెలుగుదేశం పార్టీ రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు యువతకు, మహిళలకు ఇచ్చిన హామీలను ప్రతి వీధికి వెళ్లి హామీలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. తదుపరి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ముఖ్యనేతలు కొత్తూరు మండల క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, గ్రామస్తులు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పలు మండలాల్లో పరామర్శలలో పాల్గొన్న ఎంజీఆర్

పాతపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త



ఎల్.ఎన్.పేట మండలం మాజీ టీడీపీ మండల అధ్యక్షులు వెలమల గోవిందరావుకు ఇటీవల బస్సు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు ఆదివారం ఆయనను పరామర్శించారు. ఇదే మండలం పెద్దకొల్లివలస గ్రామానికి చెందిన ముకాళ్ల అప్పలస్వామికి అనారోగ్యం కారణంగా ఆయనను ఎంజీఆర్ పరామర్శించారు. హిరమండలం మండల కేశుద్రానికి చెందిన బొత్స శారద ఇటీవల అనారోగ్యం కారణంగా ఆమెను మామిడి గోవిందరావు పరామర్శించారు. ఈ పరామర్శల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంజీఆర్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గణిత ప్రతిభా పరీక్షలు

కొత్తూరు, నవంబర్ 5, ప్రభాతవార్త



సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కొత్తూరు మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షలు ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగాయి. ప్రతిభా పరీక్షకు కొత్తూరు, మెట్టూరు, కుంటిభద్ర, నివగాం, మాతల, కడుము తదితర ఉన్నత పాఠశాలలకు చెందిన 129 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షల అనంతరం సంఘ ప్రతినిధులు ఫలితాలను ప్రకటించారు. 10వ తరగతి విద్యార్థుల విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో మెట్టూరు, కొత్తూరు విద్యార్థులు బర్రి జశ్వంత్, ఎం.షర్మిలలు నిలిచారు. తృతీయ స్థానాలకు కడుము పాఠశాలకు చెందిన విద్యార్థులు వి.రిషి తరుణ్, ఎస్.చైతన్యలు ఎంపికయ్యారు. కన్సోలేషన్ స్థానాల్లో మెట్టూరు, కొత్తూరు, మాతల నివగాం విద్యార్థులు సాయికిరణ్, షర్మిళ, దుర్గారావు, మాస, రంజిత, జశ్మితలు నిలిచారు. 9వ తరగతి విద్యార్థుల విభాగంలో ప్రథమ, ద్వితీయ, త/తీయ స్థానాలలో మెట్టూరు, కడుము, కొత్తూరు విద్యార్థులు సుంకరి లోకేష్, వలురౌతు లక్ష్మి, ఈపు సాయిప్రశాంత్‌లు నిలిచారు. కన్సోలేషన్ స్థానాల్లో మాతల, కొత్తూరు, మెట్టూరు, కుంటిభద్రలకు చెందిన యామిని, లక్ష్మీభవాని, సాయి సాత్విక్, అఖిల్ సోమనాథ్, చాందిని, ఉదయకుమార్, వినయ్‌లు నిలిచారు. విజేతలు త్వరలో నియోజకవర్గస్థాయి పోటీలోను, తదుపరి జిల్లాస్థాయి పోటీల్లోను పాల్గొనవల్సి ఉందని నిర్వాహకులు తెలిపారు. ఇదిలా ఉండగా అంతిమ విజేతలకు ఈ ఏడాది డిసెంబర్ 22న గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న జాతీయ గణిత దినోత్సవ వేదికపై బహుమతులను అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం మండల ప్రతినిధి దండు ప్రకాశరావు, చోడవరపు కాంతారావు, బాలరాజు మహంతి, కె.వెంకటరావు, జె.తిరుపతిరావు, ఎల్.గోవర్ధనరావు, మాధవరావు, సంపత్, స్వాతి, పడాల సునీల్, గేదెల వెంకట భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు ఆపాలి

ఇచ్ఛాపురం, నవంబర్ 5, ప్రభాతవార్త




దళితులపై దాడులను ఆపాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీరావు యాదవ్ అన్నారు. బస్టాండ్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మర్రిపాటి పూర్ణచంద్రుడు, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి దడ్డ గిరీష్, 23వ ఇన్‌చార్జ్ సంతోష్ రథో, ఆశి లీలారాణి, కాళ్ల జయదేవ్ యాదవ్, నందికి జాని, కొండ శంకర్‌రెడ్డి, నందిగాం కోటి, కృష్ణ, జన్నెల సంతోష్, దక్కత విశ్వనాథం, సదానంద పండా, తదితరులు పాల్గొన్నారు. అలాగే 21వ వార్డు 37వ బూత్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని కాళ్ల జయదేవ్‌యాదవ్, జన్నెల సంతోష్‌యాదవ్, సాలిన జగదీష్ యాదవ్, పైల నారాయణలు నిర్వహించారు.

## స్పెషల్ డ్రైవ్‌లో ఓటర్ల నమోదుకు 560 దరఖాస్తులు

ఇచ్ఛాపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



గత రెండు రోజులుగా నిర్వహించిన ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగా ఓట్లు చేర్పు కోసం 560 ధరఖాస్తులు వచ్చినట్లు ఎలక్షన్ డిటీ గురుప్రసాద్ చెప్పారు. 2వ రోజు 295 ధరఖాస్తులు రాగా చేర్పుల కోసం 30, బదిలీలు, తొలగింపుల కోసం 54 ధరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. బెల్లుపడ మున్సిపల్ పాఠశాల 53, 54 మరియు 55 పోలింగ్ బూత్‌ల వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి బిఎల్ఓలకు ధరఖాస్తులను అందజేశారు.

## సామాజిక సాధికార బస్సుయాత్రకు బైక్ ర్యాలీ

సంతబొమ్మాళి, నవంబర్ 5, ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి నుంచి జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి ఆధ్వర్యంలో టెక్కలిలో జరగనున్న సామాజిక సాధికార బస్సుయాత్రకు ఆదివారం వైఎస్సార్ సీపీ శ్రేణులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వసంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే అని అన్నారు. ర్యాలీలో పిఎసిఎస్ అధ్యక్షులు గోవింద్, ఎంపీపీ ప్రతినిధి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.






## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

కోటబొమ్మాళి, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని పొడుగుపాడు గ్రామం సమీపంలో జాతీయ రహదారిపైన ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళంకు చెందిన ఆటో డ్రైవర్ చెక్క గణేష్, వాంబే కాలనీకి చెందిన బి.శ్యామసుందర్‌లు గాయపడ్డారు. వీరు పలాసలో ఈవెంట్ చేసుకుని తిరిగి ఆటోలో వెళ్తుండగా జర్జంగి గ్రామం దాటిన తర్వాత ఆటోను అతివేగంగా నడపడం వల్ల అదుపు తప్పి ఒక చెట్టును ఢీకొని ప్రమాదానికి గురయ్యింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌తో పాటు పక్కన వున్న శ్యామసుందర్ బయటకు తుల్లి గాయాలపాలయ్యారు. శ్యామసుందర్‌కు ఎడమకాలు విరిగిపోగా ఆయనకు గతంలో కూడా అదే కాలుకు ప్రమాదం జరిగింది. 108 వాహనం సహాయంతో స్థానిక సామాజిక ముప్పది పడకల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆటోలో మరో ముగ్గురు వెనుక కూర్చున్నప్పటికి వారంతా సురక్షితంగా బయటపడ్డారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాధికార బస్సుయాత్రకు బైక్ ర్యాలీ

కోటబొమ్మాళి, నవంబర్ 5, ప్రభాతవార్త

సామాజిక సాధికార బస్సుయాత్రకు మండలంలోని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు బైక్‌ర్యాలీగా తరలి వెళ్లారు. టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి పిలుపు మేరకు వీరంతా బెండి గేటు వరకు వెళ్లారు. వీరిలో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, బోయిన కృష్ణారావు, ఉపసర్పంచ్ అనపాన బాలకృష్ణ, దుర్గారావు, తోట సింహాచలం, తదితరులు ఉన్నారు.

## టీడీపీదే విజయం



కోటబొమ్మాళి, నవంబర్ 5, ప్రభాతవార్త

రానున్న శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే విజయమని మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ మాజీ సర్పంచ్ గుండ లక్ష్మణరావు అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం చీపుర్లపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫెస్టోలోని పథకాలు గురించి వివరించారు. అంతరం ప్రమాణపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు వెలమల చిన్నారావు, బొడ్డు రమణయ్య తదితరులు ఉన్నారు.

**పలు గ్రామాల్లో....**

కోటబొమ్మాళి మేజర్ పంచాయతీలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అలాగే చిన్నపొందరవీధిలో బొమ్మాళి ప్రసాద్, అచ్చయ్యరెడ్డి, తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సరియాపల్లిలో సీనియర్ టీడీపీ నాయకులు వెలమల కామేశ్వరరావు ఆధ్వర్యంలో దంతలో చల్ల సింహాచలం ఆధ్వర్యంలో, చౌదరి కొత్తూరులో నాళ్ల ఆదినారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో, చిన్నసాన పంచాయతీ రామ్మూర్తిపేటలో వానలక్ష్మి ఆధ్వర్యంలో కిష్టిపురం పాగోటు ముత్తురాజు ఆధ్వర్యంలో, పట్టుపురంలో రాంబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

## 34, 35 పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎమ్మార్వో

జలుమూరు, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని పోలింగ్ స్టేషన్ 34 (జోనంకి), పోలింగ్ స్టేషన్ 35 (కె.ఎల్.ఎన్.పేట)లలో ఓటర్లు నమోదు కార్యక్రమంను ఎమ్మార్వో బి.సత్యం పరిశీలించారు. ఎటువంటి తప్పిదాలు లేకుండా నిష్పక్షపాతంగా ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని బిఎల్ఓలకు శనివారం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఆదివారం మండలంలో పలు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు నమోదు కార్యక్రమం సక్రమంగా జరిగినట్లు ఎమ్మార్వో బి.సత్యం తెలిపారు. జనవరి నాటికి 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కును పొందేందుకు ధరఖాస్తు చేసుకోవాలని ఎమ్మార్వో బి.సత్యం సూచించారు. అదే విధంగం ఓటు నమోదులో బిఎల్ఓలు పూర్తి బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూముల రీసర్వే డిటి తిరుపతిరావు, ఆర్ఐ సతీష్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్

రాజాం, నవంబర్ 5, ప్రభాతవార్త



రాజాం మండల పరిధిలో గల పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం స్థానిక తహశీల్దార్ రాజు తనిఖీ చేశారు. మండల పరిధిలో ఉన్న కొండంపేట, గవర చీపురుపల్లి, రాజాంలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలు పరిశీలించి ఓటర్లు యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి విశాఖలో వై.వి.సుబ్బారెడ్డిని ఆదివారం కలిసి నియోజకవర్గ పరిస్థితులపై చర్చిస్తున్న దృశ్యం. (ప్రభాతవార్త-పాతపట్నం)

6-11Pg10:Layout 1 1/1/02 5:46 AM Page 1



ఆట

# వన్డేలో భారత్ ఘనవిజయం



## 83 పరుగులకే చేతులెత్తేసిన సౌతాఫ్రికా
## 243 పరుగుల తేడాతో సఫారీలను మట్టి కరిపించిన భారత్
## మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బర్త్‌డే బాయ్ కోహ్లీ



**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ అభిమానులతో పాటు, యావత్ ప్రపంచ క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న వన్డ్ మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికాపై భరత్ ఘన విజయం సాధించింది. వరుసగా ఎనిమిదో విజయాన్ని నమోదు చేస్తూ భారత్ రికార్డులను బ్రేక్ చేసింది. ఈ టోర్నీలో 400 పరుగులను అవలీలగా కొడుతున్న సౌతాఫ్రికా 327 పరుగుల ఛేదనలో కనీసం మూడంకెల స్కోరు కూడా చేయకుండా 83 పరుగులకే చేతులెత్తేసింది. ఫలితంగా భారత్ 243 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి సఫారీలను మట్టి కరిపించింది. భారత్ స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా 5 వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించగా, షమీ, కుల్దీప్ యాదవ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు. క్వింటాన్ డికాక్, బవుమా, వాండెర్ డసెన్, ఎయిడెన్ మార్క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌తో పాటు, చివర్లో మార్కో జాన్సెన్ వంటి పటిష్ట బ్యాటింగ్ లైనప్ కలిగిన సౌతాఫ్రికా భారత్‌కు ఏ దశలోనూ కూడా పోటీనివ్వలేకపోయింది. 327 పరుగుల ఛేదనలో రెండో ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయిన దక్షిణాఫ్రికా తర్వాత కోలుకోలేదు. డికాక్‌ను సిరాజ్ బౌల్డ్ చేయగా, తర్వాత బాధ్యతను రవీంద్ర జడేజా తీసుకున్నాడు. వికెట్ స్లోగా స్పందించడాన్ని గమనించిన కెప్టెన్ రోహిత్ జడ్డూను 9వ ఓవర్లోనే బరిలోకి దింపాడు. తాను వేసిన మూడో బంతికే జడ్డూ బవుమాను బౌల్డ్ చేసి సఫారీలకు గట్టి హెచ్చరికలు పంపాడు. ఆ తర్వాత షమీ మార్క్రమ్ (9)ను ఔట్ చేయగా, అత్యత ప్రమాదకర క్లాసెన్‌ను జడ్డూ వికెట్ల ముందు దొరకబుచ్చు కున్నాడు.

ఈడెన్ గార్డెన్స్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు మెరుపు ఆరంభం దక్కింది. ఈ మ్యాచ్‌లో భారత్ బౌలర్లు సఫారీలను వణికించారు. దీంతో 67 దక్షిణాఫ్రికా 7వికెట్లను కోల్పోయింది. భారత్-సౌతాఫ్రికా మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత్ నిర్దేశించిన 327పరుగుల ఛేదనలో సఫారీలు ఆదిలోనే కాడి ఎత్తేశారు. భారీ చేదనలో సౌతాఫ్రికా 20 ఓవర్లలోపే 7 వికెట్లు కోల్పోయింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బర్త్‌డే బాయ్ విరాట్ కోహ్లీ ఎంపికయ్యారు. పరుగులకే పరుగుల యంత్రం, రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ తన35వ పుట్టిన రోజునే సెంచరీల రికార్డును సమం చేశాడు. కోహ్లీకి వన్డేలలో ఇది 49వ సెంచరీ కాగా మొత్తంగా 79వది. కోహ్లీ సెంచరీ అయిన 121 బంతుల్లో 101 నాటౌట్, 10 ఫోర్లుకు తోడు శ్రేయస్ అయ్యర్ 87 బంతుల్లో 77, 7 ఫోర్లు, 2 సిక్సర్లు, రోహిత్ శర్మ 24 బంతుల్లో 40, 6 ఫోర్లు, 2 సిక్సర్ల మెరుపులతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. రోహిత్-శుభ్‌మన్ గిల్ (23)లు తొలి వికెట్‌కు 5.5 ఓవర్లలనే 62 పరుగులు జత చేశారు. బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడిన రోహిత్‌ను రబాడా తాను వేసిన తొలి ఓవర్లోనే ఔట్ చేసి భారత్‌కు తొలి షాకిచ్చాడు. కోహ్లీతో కలిసి కొద్దిసేపు ఆడిన గిల్‌ను కేశవ్ మహారాజ్ బౌల్డ్ చేశాడు. కాగా 10.3 ఓవర్లలో 93 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను కోహ్లీ-అయ్యర్‌లు ఆదుకున్నారు. ఈ ఇద్దరూ కుదురుకునేదాకా కాస్త నెమ్మదిగా ఆడినా క్రీజులో సెట్ అయ్యాక సఫారీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. కోహ్లీ అర్థ సెంచరీ 67 బంతుల్లో పూర్తి కాగా, శ్రేయస్ 64 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అర్థ సెంచరీ తర్వాత జోరు పెంచిన అయ్యర్ భారీ షాట్లు కొట్టాడు. దీంతో భారత్ స్కోరు పరుగులెత్తింది. మూడో వికెట్‌కు 158 బంతులోలన 134 పరుగులు జోడించాడు. అయ్యర్ నిష్క్రమించాక వచ్చిన కెఎల్ రాహుల్ (7) మరోసారి విఫలమయ్యాడు. ఆరో స్థానంలో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ 14 బంతుల్లో ఐదు బౌండరీల సాయంతో 22 పరుగులు చేశాడు. కానీ షంసీ వేసిన 46వ ఓవర్లో ఆఖరి బంతికి రివర్స్ స్వీప్ ఆడబోయి వికెట్ కీపర్ డికాక్ అద్భుత క్యాచ్ పట్టడంతో పెవిలియన్ చేరాడు. మరోపక్క చార్మినార్ ఎక్స్‌ప్రెస్ మహ్మద్ సిరాజ్ దక్షిణాఫ్రికా వికెట్ల పతనాన్ని మొదలు పెట్టగా జడేజా, షమీలు సౌతాఫ్రికాకు వరుస షాకులిచ్చి సఫారీలను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టారు. ఆ జట్టులో డికాక్, బవుమా, మార్క్రమ్, క్లాసెన్, డసెన్, మిల్లర్‌లు పెవిలియన్‌కు చేరారు. వరల్డ్ కప్‌లో ఇదివరకే నాలుగు సెంచరీలు బాది భీకరమైన ఫామ్‌లో ఉన్న సఫారీ ఓపెనర్ క్వింటన్ డికాక్ (5)ను తాను వేసిన తొలి ఓవర్లో మూడో బంతికే బౌల్డ్ చేసిన సిరాజ్ సౌతాఫ్రికాకు తొలి షాకిచ్చాడు. 19 బంతుల్లో 11 పరుగులు చేసిన సౌతాఫ్రికా సారథి టెంబా బవుమా (11)ను రవీంద్ర జడేజా బౌల్డ్ చేశాడు. ఇక ఈ టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్‌లలోనే 14 వికెట్లు తీసి అత్యంత ప్రమాదకరంగా బౌలింగ్ వేస్తున్న షమీ సౌతాఫ్రికా కష్టాలను మరింత రెట్టింపు చేశాడు. అతడు వేసిన 10వ ఓవర్లో 5వ బంతికి మార్క్రమ్ (9) వికెట్ కీపర్ కెఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 11 బంతులాడి స్వల్ప పరుగులు మాత్రమే చేసిన హెన్రిచ్ క్లాసెన్‌ను రవీంద్ర జడేజా 13వ ఓవర్లో 5వ బంతికి వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. దీంతో సఫారీలు నాలుగో వికెట్ కోల్పోయారు. ఇక షమీ వేసిన 14వ ఓవర్లో తొలి బంతికే వాండెర్ డసెన్ (13) కూడా ఎల్బీగా వెనుదిరిగాడు. దక్షిణాఫ్రికా బోలెడన్ని ఆశలు పెట్టుకున్న డేవిడ్ మిల్లర్ (11) కూడా తన సహచరుల బాటే పట్టాడు. మిల్లర్‌ను 17వ ఓవర్లో జడ్డూ క్లీన్ బౌల్డ్ చేశాడు. సఫారీ పతనాన్ని మరింత వేగం చేస్తూ జడ్డూ 19వ ఓవర్లో నాలుగో బంతికి కేశవ్ మహారాజ్‌ను బౌల్డ్ చేశాడు. 19 ఓవర్లు ముగిసేటప్పటికీ సఫారీలు ఏడు వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేశారు.

### చరిత్ర సృష్టించిన కోహ్లీ

**హైదరాబాద్, నవం బరు 5, ప్రభాతవార్త:** అంతర్జాతీయ వన్డే ల్లో టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. వన్డే ప్రపంచకప్-2023లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ తన 49వ సెంచరీని అందుకున్నాడు. తద్వారా వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును కింగ్ కోహ్లీ సమం చేశాడు. కోహ్లీ తన బర్త్‌డే రోజు ఈ అరుదైన ఘనత సాధించడం విశేషం. 119 బంతుల్లో 10 ఫోర్లతో కోహ్లీ తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. కాగా ఇది విరాట్‌కు 78 అంతర్జాతీయ సెంచరీ కావడం గమనార్హం. ఇక ఈ మ్యాచ్‌లో ఓవరాల్‌గా 121 బంతులు ఎదుర్కొన్న కోహ్లీ 10 ఫోర్లతో 101 పరుగులతో అజేయంగా నిలిచాడు.

# కృత్రిమ మేధ నైపుణ్యాల పెంపు అత్యావశ్యకం

**న్యూఢిల్లీ, నవంబరు 5:** కృత్రిమ మేధ, ఆటోమేషన్‌పై దేశంలో 1.62 కోట్ల మందికి నైపుణ్యాల పెంపు, పునఃశిక్షణ అవసరం ఉందని ఓ అధ్యయనంలో తేలింది. ఈ రెండు విభాగాల్లో 47 లక్షల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు రానున్నట్లు ఒక నివేదిక తెలిపింది. ఉపాధి ముఖచిత్రాన్ని ఏఐ మార్చేయనుందని, డిజిటల్



నైపుణ్యాల పెంపుతో పాటు టెక్నాలజీలో లక్షలాది ఉపాధి అవకాశాలను తీసుకురానుందని ఈ అధ్యయన నివేదిక వెల్లడించింది. అప్లికేషన్ డెవలపర్లు అదనంగా 75వేల మంది అవసరమని పేర్కొంది. డేటా అనలిస్టులు 70వేల మంది, ప్లాట్‌ఫామ్ ఓనర్లు 65వేల మంది, ప్రొడక్ట్ ఓనర్లు 65వేల మంది. ఇంప్లిమెంటేషన్ ఇంజినీర్లు 55వేల మంది 2027 నాటికి అవసరం ఉంటుందని వెల్లడించింది. టెక్నాలజీ కారణంగా తయారీలో ఎక్కువ మార్పులు చోటు చేసుకుంటాయని, 23శాతం మంది ఉద్యోగులకు నైపుణ్యాలు పెంచుకోవాల్సి వస్తుందని పేర్కొంది. ఆ తర్వాత వ్యవసాయం, ఫారెస్ట్రీ, ఫిషింగ్‌లో 22శాతం, హోల్‌సేల్, రిటైల్ వాణిజ్యంలో 11.6 శాతం, రవాణా, స్టోరేజ్‌లో 8శాతం, నిర్మాణ రంగంలో 7.8శాతం మంది కార్మికులు నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉంటుందని వివరించింది. కీలకమైన వ్యాపార అవసరాలు, భవిష్యత్ అవసరాలకు ఉద్యోగులను సిద్ధం చేసేందుకు వీలుగా నాస్కామ్‌కు చెందిన ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్‌తో ఆగస్టులో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. 'దేశవ్యాప్తంగా ప్రతి పరిశ్రమతో పనిచేస్తున్నాం. ఏఐని అర్థవంతమైన వ్యాపార మార్పుల కోసం ఎలా ఉపయోగించుకోవచ్చన్నది తెలియచేస్తున్నాం. ఈ మార్పుల వల్ల ఉత్పాదకత పెంపుతో పాటు నాణ్యమైన, సురక్షితమైన ఉపాధి అవకాశాలను అందించేలా చూస్తున్నాం' అని అన్నారు. పండుగలకు ముందు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ఆగస్టు, సెప్టెంబర్‌లో కొత్త 1.2 లక్షల ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రకటనలు వెలు వడ్డాయి. ఈ వివరాలను కూడా నివేదిక వెల్లడించింది. ఇ-కామర్స్, రిటైల్, ఆతిథ్య రంగాలు ఎక్కువ మందికి ఉపాధి కల్పించినట్లు వెల్లడించింది. పండుగల సీజన్ నేపథ్యంలో బజాజ్, యాక్సిస్ బ్యాంకు, పేటిఎం, ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ కంపెనీలు ఎక్కువ నియామకాలకు ముందుకు వచ్చినట్లు తెలిపింది. మంచి ప్రతిభ కలిగిన వారికి ఆకర్షణీయమైన ప్రోత్సాహకరాలను ఆఫర్ చేయడంతోపాటు, సేల్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్‌ఆర్, బిజినెస్ డెవలప్‌మెంట్‌లో ఉద్యోగుల భర్తీకి ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్ వరకు తన ప్లాట్ ఫామ్‌లో యాజమాన్యాల సంప్రదింపులు పెరిగాయని, 78 వేల కొత్తసంస్థలు చేరినట్లు వెల్లడించింది. 2022 ఇదే కాలంలో 42వేల కొత్త సంస్థల చేరికతో పోలిస్తే గణనీయమైన వృద్ధి కనిపించింది. క్రితం యేడాది ఇదే కాలంలో 1,70,000 ఉద్యోగాలకు ప్రకటనలు విడుదల అయితే, అవి ఈ యేడాది 2,13,000కు పెరిగినట్లు తెలిపింది.

# ఉద్యోగుల భద్రత దేశాల్లో భారత్‌కు రెండో ర్యాంకు

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఉద్యోగులను బాగా చూసుకోవడంలో జపాన్ చివరి స్థానంలో నిలిచింది. ఇండియా రెండో స్థానం దక్కించుకుంది. భౌతిక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సర్వే చేశారు. మెకిన్సే హెల్త్ ఇనిస్టిట్యూట్ ఈ సర్వే నిర్వహించింది. ఒక అధ్యయనం ప్రకారం 30 దేశాల్లో 30వేల కంటే ఎక్కువ మందిని సర్వే చేసింది. సర్వేలో జపాన్ 25 శాతంతో చివరి స్థానంలో ఉంది. టర్కీ అత్యధికంగా 78శాతంతో టాప్ నిలిచింది. భారత్ 76 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. చైనా 75 శాతంతో మూడో స్థానం దక్కించుకుంది. జపనీస్ వ్యాపారాలు జీవితకాల ఉపాధి, ఉద్యోగ భద్రతను అందించడంలో ఖ్యాతిని పొందినప్పటికీ, ఉద్యోగులను సంతోషంగా ఉంచడంలో విఫలమైనట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సర్వేలలో జపాన్ నిలకడగా తక్కువ రేటింగ్‌లను కలిగిఉంది. ఎంఎస్‌అండ్ఎడిఇన్సూరెన్స్ గ్రూప్ హోల్డింగ్స్ ఇంక్ యొక్క బోర్డ్ మెంబర్‌గా కూడా ఉన్న కోప్ మాట్లాడుతూ 'మీరే తక్కువ రేట్ చేయడానికి ఈ డాక్యు



మెంట్ ధోరణిఉంది' అని అన్నారు. జపాన్‌లో పని ప్రదేశంలో సంతృప్తి లేకపోవడం గణనీయమైన ఒత్తిడి తో కూడిన సమస్యలు ఉన్నాయి అని చెప్పారు. అదే సమయంలో పెరుగుతున్న జపాన్ కార్మికులు స్వల్పకాలిక ఒప్పందాలపై ఉన్నారు. ఇది అనిశ్చితికి ఆజ్యం పోస్తోంది. మెకిన్సే సర్వే ప్రకారం, సానుకూల పని అనుభవాలను కలిగి ఉన్న ఉద్యోగులు మెరుగైన సంపూర్ణ ఆరో గ్యాన్ని నివేదించారు. పనిలో మరింత వినూ త్నంగా ఉంటారు. అధిక ఉద్యోగ పనితీరును ప్రదర్శిస్తారు. 'చాలా మంది పెద్దలకు, మేల్కొనే రోజువారీ జీవితంలో ఎక్కువ భాగం పనిలో గడుపుతారు అని నివేదిక పేర్కొంది. 'ఇది యజమానులకు వారి ఉద్యోగుల శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అవకాశాన్ని అందిస్తుంది' భారత్ రెండో స్థానంలో ఉండడం ఇక్కడ మనం చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. భారత్ ఇప్పుడిప్పుడే ప్రపంచ దేశాలలో అగ్ర దేశాలకు పోటీగా నిలుస్తోంది. రానున్న రోజుల్లో ఇండియా ఆర్థికంగా భారీగా ఎదిగే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.

# ప్రైవేట్ బ్యాంకుల్లో ఉద్యోగ వలసలు ఎక్కువే!

**ముంబై, నవంబరు 5:** దేశంలోని కొన్ని ప్రైవేట్ రంగ బ్యాంకుల వద్ద అట్రిషన్ ఎక్కువగా కనిపిస్తోందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. సెంట్రల్ బ్యాంకు ఈ సమస్యను 'నిశితంగా' గమనిస్తోందని తెలిపారు. బిజినెస్ స్టాండర్డ్ ఇక్కడ నిర్వహించిన వార్షిక బిఎఫ్ఎస్ఐ ఇన్‌సైట్ సదస్సులో శక్తికాంతదాస్ మాట్లాడుతూ, నియంత్రణ పర్యవేక్షణ విధానాల్లో భాగంగా ఆర్‌బిఐ ఈ సమస్యను పరిశీలిస్తోందని చెప్పారు. కొన్ని దిగ్గజ బ్యాంకుల్లో 30 శాతం కంటే ఎక్కువ అట్రిషన్ రేటు ఉందన్న వార్తల నేపథ్యంలో శక్తికాంతదాస్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ తరహా సమస్యల పరిష్కారానికి ప్రతి బ్యాంకు కోర్ టీమ్‌ను రూపొందించాలని అన్నారు. 'ఉద్యోగ మార్పిడిపై యువత దృక్పథం మారింది. ఈ అంశంపై భిన్నంగా ఆలోచిస్తున్నారు' అని ఈ సందర్భంగా అన్నారు. అంతర్జాతీయ అనిశ్చితిలోనూ భారత్ ఎకానమీ పటిష్ఠ బాటన పయనిస్తున్నట్లు వెల్లడించారు.





## వాణిజ్యం

# బంగారం కొంటే వడ్డీ లాభం

**ముంబై, నవంబరు 5:** భారతదేశంలో బంగారం అంటే ప్రజలకు అమితమైన ఇష్టం. అందుకే చిన్న మొత్తాల్ల అయినా జీవితకాలం వారు గోల్డ్ కొంటూనే ఉంటారు. ఎక్కువ బంగారం కలిగి ఉండటాన్ని గౌరవప్రథంగా కూడా భావిస్తుంటారు. ఈ క్రమంలో వచ్చే వారం ధన్‌తేరస్ పండుగ వస్తోంది. పసిడి ప్రియులు ఈ సమయంలో కనీసం ఒక్క గ్రామైనా బంగారం కొనాలని భావిస్తుంటారు. అందుకే ఎక్కువ మంది ప్రజలు ఈ రోజున భౌతిక బంగారాన్ని కొనుగోలు చేస్తారు. గత కొన్నాళ్లుగా డిజిటల్ బంగారం డిమాండ్ కూడా పెరుగుతోంది. మీరు బంగారంపైడిజిటల్‌పై పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రభుత్వం నుంచి వడ్డీని కూడా పొందవచ్చు. దీని కోసం బంగారాన్ని ఎక్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్ లేదా సావరిన్ గోల్డ్ బాండ్ మొదలైన వాటి రూపంలో కొనుగోలు చేయవచ్చు. ప్రస్తుతం మనం సావరిన్ గోల్డ్‌బాండ్ గురించి తెలుసుకుందాం. వీటిలో పెట్టుబడి భద్రతతో పాటు వడ్డీ ఆదాయం కూడా పొందుతారు. దీనిని కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రారంభించింది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సామాన్యులకు అవకాశం కల్పిస్తోంది. స్కీమ్ కింద మీరు ఒకగ్రాము నుంచి 4 కిలోల వరకు బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. దీని కోసం రేటును రిజర్వ్ బ్యాంకు నిర్ణయిస్తుంది. అలాగే మార్కెట్ రేటు కంటే కొంతడిస్కౌంట్ కూడా అందించబడుతుంది. ఈ బంగారాన్ని బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఎన్ఎస్ఇ, బిఎస్ఇ వంటి గుర్తింపు పొందిన స్టాక్‌ఎక్ఛేంజీల నుంచి కొనుగోలు చేయవచ్చు. ఈబాండ్లు ఎనిమిదేళ్లకాలానికి జారీచేయబడతాయి. అయితే పెట్టుబడిదారులు 5వ, 6వ,



7వ సంవత్సరాల్లో నిష్క్రమణ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. పెట్టుబడిపై ప్రభుత్వం 2.50శాతం వార్షిక వడ్డీని నిర్ణయించింది. వడ్డీ అర్థవార్షిక వ్యవధిలో చెల్లించబడుతుంది.

# రూపే క్రెడిట్ కార్డుతో ప్రయోజనాలెన్నో..

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఒకప్పుడు క్రెడిట్ కార్డు నెట్‌వర్కుల్లో మాస్టర్, వీసాలదే హవా. దేశీయంగా అభివృద్ధి చేసిన రూపే చాలాకాలం క్రితమే వచ్చినప్పటికీ, ఆదరణ అంతంత మాత్రమే. కొన్ని నెలలుగా మాత్రం రూపే క్రెడిట్ కార్డులకు అమాంతం డిమాండ్‌పెరిగింది. యుపిఐ చెల్లింపులకు రూపే క్రెడిట్ కార్డులను వినియోగించుకునేందుకు ఆర్‌బిఐ అనుమతివ్వడమే ఇందుకు కారణం. ఇప్పుడు దాదాపు అన్ని బ్యాంకులూ ఈ కార్డులను జారీచేస్తున్నాయి. సాధారణంగా బ్యాంకు అకౌంట్ల నుంచి మాత్రమే యుపిఐ పేమెంట్స్ చేయడానికి వీలుంటుంది. క్రెడిట్‌కార్డులను అనుసంధానం చేయడానికి వీల్లేదు. అదే మీ దగ్గర రూపే క్రెడిట్ కార్డులు ఉంటే యుపిఐ పేమెంట్స్ కోసం వినియోగించుకోవచ్చు. గూగుల్ పే, ఫోన్ పే, పేటిఎం వంటి యుపిఐ యాప్‌లోనైనా మీ క్రెడిట్ కార్డును అనుసంధానం చేసుకోవచ్చు. ఆపై ఎక్కడైనా స్కాన్ చేసి నేరుగా చెల్లింపులు చేయొచ్చు. వ్యక్తులకు పంపించడానికి, వ్యాలెట్ లోడింగ్‌కు మాత్రం అవకాశం లేదు. ఇంతకీ క్రెడిట్‌కార్డును యుపిఐకి లింక్ చేయడం ద్వారా ఎలాంటి ప్రయోజనాలున్నాయో చూద్దాం. యుపిఐతో రూపే క్రెడిట్ కార్డులను లింక్‌చేయడం వల్ల పేమెంట్స్ సులభతరం అవుతాయి. ఒక చోట క్రెడిట్ కార్డు మరోచోట యుపిఐ యాప్ వినియోగించాల్సిన అవసరం ఉండదు. మీ చేతిలో ఫోన్ ఉంటే చాలు చెల్లింపులు చేయొచ్చు. ప్రతిసారీ కార్డును వెంట పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదు. సాధారణంగా క్రెడిట్ కార్డు చెల్లింపులపై రివార్డు పాయింట్లు వస్తాయి. ఖాతా ద్వారా జరిపే యుపిఐ చెల్లింపులపై ఎలాంటి రివార్డులు ఉండవు. అదే రూపే క్రెడిట్ కార్డు ద్వారా జరిపే యుపిఐ చెల్లింపులపై రివార్డు పాయింట్లనూ పొందవచ్చు. పాయింట్ ఆఫ్ సేల్ కార్డు స్వైప్ మెషిన్లు లేని చిన్న దుకాణాల్లోనూ యుపిఐ ద్వారా రూపే క్రెడిట్ కార్డులను వినియోగించుకోవచ్చు. కొన్ని చోట్ల క్రెడిట్ కార్డులపై ఎండిఆర్ ఛార్జీలు విధిస్తుంటారు. ఇది 2శాతం వరకు ఉంటుంది. రూపే క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపుల్లో ఇలాంటి సమస్య ఉత్పన్నం కాదు. మీ ఖర్చులను





ట్రాక్ చేయడానికీ రూపే క్రెడిట్ కార్డు ఉపయోగపడుతుంది. మీ నెలవారీ ఖర్చుల కోసం ఒక పరిమితి పెట్టుబడి అంతవరకే చెల్లింపులకు వినియోగించుకోవచ్చు. అదే అటుబ్యాంకు ఖాతాలు, ఇటు క్రెడిట్ కార్డును వినియోగించడం వల్ల ట్రాక్ చేయడం సాధ్యపడదు. అత్యవసర పరిస్థితుల్లో బ్యాంకు ఖాతాలో సొమ్ములు లేకప్పుడు రూపే క్రెడిట్ కార్డులు ఉపయోగపడతాయి. బిల్లు చెల్లింపులకు కాస్త గడువు ఉంటుంది కాబట్టి ఆ మేర వినియోగదారుడికి వెసులుబాటు లభిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.